
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY

విశాఖపట్నం

16

గురువారం 4 జనవరి 2018

# మహిళా ఉపాధ్యాయినులకు పురస్కారాలు



సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని బుధవారం ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని కాన్వొకేషన్ హాలులో నిర్వహించిన మహిళా ఉపాధ్యాయ దినోత్సవంలో మంత్రి గంటా శ్రీనివాసరావు నుంచి అవార్డు అందుకుంటున్న సబ్బవరం కస్తూర్బా పాఠశాల తెలుగు ఉపాధ్యాయిని లెక్కల లలితా ఉదయ భాను ఉమ

... వార్త 6వ పేజీలో

# ఖాకీచకుడు



సీఐ వెండి వెంకటరావు

- దారితప్పిన పోలీస్ అధికారి
- కేసులో బాధితురాలిగా ఉన్న యువతి పట్ల అసభ్యకర ప్రవర్తన
- హోటల్ గదికి తన కోర్కె తీర్చాలంటూ బలవంతం
- యువతి ప్రతిఘటించడంతో గది నుంచి పరారీ
- మొత్తం దృశ్యాన్ని సెల్‌ఫోన్‌లో చిత్రీకరించిన బాధితురాలు

... మెయిన్‌లో

# బధిర బాలికపై అత్యాచారం కేసులో నిందితుడి అరెస్టు

- సాక్ష్యాలు మాయం చేసినందుకు సెక్యూరిటీ అధికారి, బస్సు యజమాని కూడా అరెస్టు



నిందితుడు విశ్వనాథం, సెక్యూరిటీ అధికారి సూర్యప్రకాష్, బస్సు యజమాని అప్పలరాజు

... మెయిన్‌లో

# పెద్దేరుపై చిన్నచూపు

**హామీలకే పరిమితమైన కుడికాలువ ఆధునికీకరణ**

- మూడింట రెండు వంతుల ఆయకట్టుకు అందని నీరు

సాగునీటి కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న రైతాంగం ఆశలు నెరవేరడంలేదు. పెద్దేరు జలాశయం కుడి కాలువ ద్వారా నీరు ఎప్పుడు వస్తుందా... తమ పొలాలు ఎప్పుడు సస్యశ్యామలం అవుతాయా అని కళ్లల్లో ఒత్తులు వేసుకుని ఎదురు చూసున్న రైతాంగం కళ్లు కాయలు కాస్తున్నాయే తప్ప, పాలకుల్లో దయ కలగడంలేదు. అరచేతిలో వైకుంఠం చూపి నవిధంగా.... కాలువ ఆధునికీకరణ పనులకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్టు ప్రకటించిన ప్రభుత్వం, నిధులు మాత్రం విడుదల చేయడంలేదు.

... సెంటర్‌స్ప్రెడ్‌లో



పూడుకుపోయిన పెద్దేరు కాలువ

# జన్మభూమిలో.. నిరసన గళాలు

- రహదారి మరమ్మతుకు వనుగు పల్లివాసులు ఆందోళన
- నీటి సమస్యపై నిలదీసిన దిగువపాకలు
- అధికారుల తీరుపై తునివలసలో ఆగ్రహం
- రహదారి సౌకర్యానికి దేగలరాయి సమీపంలో అడ్డుకున్న గిరిజనం

7



పాడేరు మండలం కందమామిడి జంక్షన్‌లో ఆందోళన చేస్తున్న వారిని ఉద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

[redacted] సమ్ థింగ్ స్పెషల్

## ఆన్‌లైన్‌లో గీతం ప్రవేశ పరీక్ష దరఖాస్తులు

**సాగర్‌నగర్, జనవరి 3:** గీతం విశ్వవిద్యాలయం విశాఖపట్నం, హైదరాబాద్‌లతోపాటు బెంగళూరు క్యాంపస్‌లో నిర్వహిస్తున్న ఇంజనీరింగ్‌లో 10 బీటెక్ కోర్సులకు, 17 ఎంటెక్ కోర్సులకు, బి.ఫార్మశి, ఎం ఫార్మశి కోర్సులకు, ఐదేళ్ల బి.ఆర్క్ కోర్సుకు, రెండేళ్ల ఎంఆర్క్ కోర్సులకు గ్యాట్-2018 ప్రవేశ పరీక్షను అఖిల భారతస్థాయిలో దేశంలోని 48 పట్టణాలలో ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తున్నట్టు అడ్మిషన్ల డైరెక్టర్ ప్రొఫెసర్ కె.నరేంద్ర తెలిపారు. గ్యాట్-2018 ప్రవేశ పరీక్షకు సంబంధించిన దరఖాస్తులు దేశ వ్యాప్తంగా అన్ని యూనియన్ బ్యాంక్, ఇండియన్‌బ్యాంక్, కరూర్‌వైశ్యా బ్యాంక్ శాఖలలో లభిస్తాయని పేర్కొన్నారు. గీతం ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.గీతం.ఇడియు ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. పూర్తిచేసిన దరఖాస్తులను 2018వ సంవత్సరం మార్చి 26వ తేదిలోగా అందజేయవలసి ఉంటుందన్నారు. ఏప్రిల్ 5 నుంచి గీతం వెబ్‌సైట్‌లో హాల్ టిక్కెట్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు.

## 5న డయల్ యువర్ యూనివర్సిటీ

**ఎంవీపీకాలనీ, జనవరి 3:** ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రతినెల మొదటి శుక్రవారం నిర్వహించే డయల్ యువర్ వర్సిటీ కార్యక్రమంలో ఈ నెల 5వ తేదీన జరుగుతుందని డిప్యూటీ రిజిస్ట్రార్ జె.ఆదిలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు 0891 2844455 నంబరుకు శుక్రవారం ఉదయం 10.30 నుంచి 11.30 మధ్య ఫోన్ చేసి అధికారులతో నేరుగా మాట్లాడి సందేహాలు నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



వేడుకల్లో పాల్గొన్న ఏయూ అధికారులు, ఉద్యోగులు

**ఎంవీపీకాలనీ, జనవరి 3:** సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని బుధవారం ఆంధ్రవిశ్వవిద్యాలయం ముఖ్య పరిపాలనా భవనంలో మహాత్మాజ్యోతిరావుపూలే, సావిత్రిబాయి పూలేల చిత్రపటానికి ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమామహేశ్వరరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళాభ్యున్నతికి సావిత్రిబాయిపూలే చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉద్యోగులు, అధికారులు, ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


టెక్ ఫర్ యూ

- పోటీ పరీక్షలకు ఉపయోగం
- విద్యార్థుల కోసమూ యాప్స్

# జీకే యాప్స్




**ఎండాడ, జనవరి 3:**
స్మార్ట్ ఫోన్స్ వాడకంలో యాప్స్ కీలకంగా మారాయి. అనేక రకాలైన యాప్స్ ప్రస్తు తం అందుబాటులో ఉన్నాయి. ఇన్‌స్టాల్ చేసుకునే ముందు ఆయా యాప్‌ల గురించి పూర్తిగా తెలుసుకుంటే మంచిది. ఇంటర్నెట్ ద్వారా చదువులు, శిక్షణ తరగతులే అద్భుతం అనుకుంటే ప్రస్తుతం విజ్ఞానార్జనకు అనేక యాప్‌లు అందుబాటులోకి వచ్చాయి. వాటిని వినియోగించుకోవడం ద్వారా విజ్ఞానాన్ని పెంపొందించుకునే అవకాశం లభిస్తుంది. పుస్తకాలతోనే కాదు స్మార్ట్‌ఫోన్‌తోనూ అన్ని తెలుసుకోవచ్చు. నేర్చుకోవాలనుకునే ప్రతి అంశానికి సంబంధించిన యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. ఏయే యాప్స్ డౌన్‌లోడ్ చేసుకుంటే నాలెడ్జిని పెంచుకోవచ్చుననేది టెక్నాలజీ ఫీచర్‌లో తెలుసుకుందాం..




### జీకే ఇండియా..

జీకే ఇండియా అనే యాప్ జనరల్ నాలెడ్జికి సంబంధించిన యాప్. 250కి పైగా పాత పరీక్షా పత్రాలు, జాతీయ స్థాయి పరీక్షలకు అవసరమైన 50 వేలకు పైగా ప్రశ్నలు ప్రతిరోజు అప్‌డేట్ అవుతుంటాయి. యాప్ పూర్తి సమాచారం కోసం డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఇండియాజీకు.నెట్‌లో చూడవచ్చు.

### జనరల్ నాలెడ్జ్..

ఇది జీకేకు సంబంధించిన యాప్. ఇందులో 32 వేల ప్రశ్నలు వుంటాయి. ఇది నెట్ కనెక్షన్ ఉంటేనే పనిచేస్తుంది. ఈ యాప్ జనరల్ నాలెడ్జ్‌ను మరింతగా పెంచుకోవడానికి దోహదపడుతుంది. కరెంట్ అఫైర్స్‌కు సంబంధించిన వార్తలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవుతుంటాయి.




### జనరల్ నాలెడ్జ్ అండ్ న్యూ కరెంట్ అఫైర్స్

ఈ యాప్ ద్వారా ప్రతిరోజు 52 వేలకు పైగా ప్రశ్నలు, జవాబులు అప్‌డేట్ అవుతుంటాయి. జాతీయ స్థాయిలో నిర్వహించే ఎస్ఎస్‌సీ, ఆర్ఆర్‌బీ, పీవో వంటి అనేక పోటీ పరీక్షలతో పాటు డిఫెన్స్, బ్యాంకింగ్ రంగాలకు అవసరమైన అన్ని రకాల పరీక్షలకు ఈ యాప్ ద్వారా శిక్షణ పొందవచ్చును. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే జీఆర్ఈ, ఎస్ఏటీ, టోఫెల్, జీమ్యాట్ వంటి పరీక్షలకు అవసరమైన పదజాలాన్ని వర్డ్ లెర్నర్ ద్వారా నేర్చుకునే అవకాశం వుంది. ఆంగ్ల భాషా నైపుణ్యం మెరుగుపర్చుకోవడానికి అవసరమైన క్విజ్ వంటివి ఉన్నాయి.




### కరెంట్ అఫైర్స్ క్విజ్, ఆప్టిట్యూడ్ టెస్ట్ ప్రిపరేషన్

ఈ యాప్స్ మెదడుకు పనిచెబుతాయి. జీకే, ఆప్టిట్యూడ్ టెస్ట్‌కు సంబంధించిన యాప్‌లు. పలు అంశాలపైన ప్రశ్నలు డిఫెరెంట్ కేటగిరీల్లో సెలక్ట్ చేసుకునే అవకాశం ఉంది.







### ఎడ్యుకేషనల్ యాప్స్...బెస్ట్ యాప్ బైజు

స్మార్ట్ ఫోన్లలో యాప్స్ అందుబాటులోకి వచ్చిన తర్వాత లైఫ్ స్టయిల్‌లో అనేక మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రతి అవసరానికి ఒక్కో యాప్ సృష్టించబడుతుంది. ఇవి మనిషి జీవనశైలిని మరింత సుఖవంతం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థుల కోసం రకరకాల ఎడ్యుకేషనల్ యాప్స్ అందుబాటులో ఉన్నాయి. వాటిలో ఉత్తమ ఎడ్యుకేషన్ యాప్ బైజు.. ముందుగా ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని రిజిస్టర్ చేసుకుంటే ఉచిత ట్రయల్ వెర్షన్ లభిస్తుంది. యాప్ నచ్చినట్లయితే సబ్‌స్క్రిప్షన్ తీసుకోవచ్చు. దేశీయంగా అనేక ప్రాంతాల్లోని స్థానిక భాషల్లోనే కంటెంట్ కనిపించడం విశేషం. దీంతో పాటు ఇటీవల పేరెంట్ యాప్‌ను అందుబాటులోకి వచ్చింది. దీని ద్వారా తల్లిదండ్రులు తమ పిల్లల పనితనాన్ని చెక్ చేసుకునే అవకాశం వుంటుంది. ఈ యాప్‌లో విద్యార్థులు తమకు కావల్సిన కోర్సును సెలక్ట్ చేసుకుని పరీక్షలకు సన్నద్ధం కావచ్చు. సబ్జక్టును బట్టి పూర్తి సిలబస్‌ను కవర్ చేస్తుంది. కేవలం పరీక్షల ప్రాతిపదికన కాకుండా సబ్జక్టును అవగాహన చేసుకునేందుకు అవసరమయ్యే విధంగా పాఠాలను కవర్ చేస్తుంది. నీట్, జేఈఈ వంటి పరీక్షలకు హాజరయ్యేవారి కోసం సబ్జక్టును ఎనలైజ్ చేస్తూ అత్యుత్తమమైన ప్రిపరేషన్‌కు అవకాశం కలిస్తుంది. సాధారణ పరిజ్ఞానం వున్న విద్యార్థులు సైతం అర్థం చేసుకునే విధంగా వీడియో పాఠాలను రూపొందించారు. 7 నుంచి 10వ తరగతి విద్యార్థులకు క్యాట్, యూపీఎస్సీ పరీక్షల్లో వచ్చే మాదిరి ప్రశ్నలను ఇస్తారు. ఈ యాప్ ప్రతి చాప్టర్‌కు మాక్ టెస్ట్ నిర్వహిస్తుంది. జేఈఈ, నీట్ పరీక్షల ఆధారంగా ప్రశ్నలుంటాయి. ఈజీ, డిఫికల్ట్ వంటి రకారకాల స్టేజ్‌లలో పరీక్షలు వుంటాయి. విద్యార్థులు తమకు నచ్చిన స్టేజ్‌ను ఎంపిక చేసుకుని పరీక్ష రాయవచ్చు. 10+2 విద్యార్థులకు ఈ పరీక్షలు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. విద్యార్థులు తమ సామర్థ్యాన్ని అంచనా వేసుకోవడానికి ఈ యాప్ చాలా ఉపయోగకరంగా వుంటుంది. ప్రిపరేషన్ తమ టార్గెట్‌ను రీచ్ అయ్యేలా ఉందో లేదో సరిచూసుకునే అవకాశాన్ని కల్పిస్తుంది. విద్యార్థుల సామర్థ్యాన్ని బట్టి వారి అవగాహన శక్తిని బట్టి వారికి అనువైన లెర్నింగ్ మెథడ్స్‌ను నిర్ణయించుకునే సదుపాయాన్ని బైజు యాప్ కల్పిస్తుంది. 'ఏ ప్రూఫ్ బడ్డీ' ఇది కోర్సు లాంటి యాప్ ఇందులో సుమారు 35 వేల కోర్సులున్నాయి. అన్నిరకాల సబ్జక్టులకు సంబంధించిన సమాచారం లభిస్తుంది.

# ఎన్‌టీఆర్ వైద్యసేవను నిర్లక్ష్యం చేస్తే చర్యలు

**రాష్ట్ర సీఈఓ రవిశంకర్ అయ్యనార్**

**ఎస్.రాయవరం, జనవరి 3 :**
పేదలకు కార్పొరేట్ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్య సేవలందించడానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తూ ఎన్‌టీఆర్ వైద్యసేవను అమలు చేస్తోందని, ఇందులో ఏ ఆస్పత్రి యాజమాన్యమైనా పేదలను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామని ఎన్‌టీఆర్ వైద్యసేవ రాష్ట్ర సీఈఓ రవి శంకర్ అయ్యనార్ అన్నారు. బుధవారం ఎస్.రాయవరం మండలంలో పర్యటించిన ఆయన స్థానిక విలేఖర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో ఈ ఏడాది సుమారు లక్ష కుటుంబాలకు రూ.568 కోట్ల వ్యయం గల వైద్యసేవలను ప్రభుత్వం అందజేసిందని చెప్పారు.

రాష్ట్రంలో గుంటూరు, కృష్ణా, నెల్లూరు, కర్నూలు, విశాఖపట్నంలో సుమారు 30 ఆస్పత్రులు నిర్లక్ష్యంగా వ్యవహరించినట్టు గుర్తించగా, అందులో నాలుగు ఆస్పత్రులపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నామని చెప్పారు. తాము గుర్తించిన ఆస్పత్రులపై మెడికల్ కౌన్సిల్‌కు కూడా ఫిర్యాదు చేశామన్నారు. సంబంధిత యాజమాన్యాలు, వైద్యులను కూడా క్రమశిక్షణ సంఘం ముందు హాజరుకావల్సివుంటుందన్నారు. ఎన్‌టీఆర్ వైద్యసేవల నెట్‌వర్క్ ఆస్పత్రుల జాబితాల నుంచి వీటిని తొలగిస్తున్నామన్నారు. తెల్ల రేషన్‌కార్డులున్న వారందరికీ సకాలంలో వైద్యసేవలందివ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. నిర్దేశించిన ఆస్పత్రుల్లో రోగులకు సేవలందించేందుకు వైద్యమిత్రలు కూడా అందుబాటులో వున్నారని, ఈ సేవలపై ప్రజల్లో కొంత అవగాహన పెరగాల్సిన వుందని అన్నారు. ఏడాదికి ఒక కుటుంబానికి రూ.2.5లక్షల విలువైన వైద్యసేవలను కార్పొరేట్ ఆస్పత్రుల్లో ప్రభుత్వం అందజేస్తుందని ఆయన చెప్పారు.



ఎన్‌టీఆర్ వైద్యసేవ రాష్ట్ర సీఈవో రవిశంకర్ అయ్యనార్

## కస్తూర్బాల్లో వ్యక్తిత్వ వికాస తరగతులు



రోలుగుంట కేజీబీవీలో మాట్లాడుతున్న వ్యక్తిత్వ వికాస నిపుణులు మహర్షి సాగర్

రోలుగుంట, జనవరి 3: రాష్ట్రంలోని అన్ని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో(కేజీబీవీ) వంద రోజులపాటు వ్యక్తిత్వ వికాస తరగతులను నిర్వహిస్తున్నట్టు ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు మహర్షి సాగర్ తెలిపారు. బుధవారం ఆయన రోలుగుంట కేజీబీవీలో వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ, పరీక్షలపట్ల భయాన్ని పోగొట్టడానికి, పరీక్షల్లో మంచి పాయింట్లు సాధించడానికి అవసరమైన మెలకువలను నేర్పించడం కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు కేజీబీవీల్లో వ్యక్తిత్వ వికాస తరగతులను నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఇంతవరకు రాయలసీమ, ఉత్తరాంధ్రలో 175 కేజీబీవీల్లో శిక్షణ తరగతులను నిర్వహించామన్నారు. రోజూ నాలుగు పాఠశాలల్లో రెండేసి గంటలపాటు శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. బాలికల్లో మానసిక వికాసానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో నెగ్గుకురావాలంటే మానసికంగా ఎంతో పరిపక్వత చెందాల్సిన అవసరం వుందని సాగర్ అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి ఎస్.త్రివేణి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



## ఆంధ్రజ్యోతి ABN ముత్యాల ముగ్గుల పోటీ

- ఈ నెల 7న జిల్లాలో రెండుచోట్ల నిర్వహణ
- ప్రతి కేంద్రంలోనూ ముగ్గురికి బహుమతులు

విశాఖపట్నం, జనవరి 3 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా 'ఆంధ్రజ్యోతి' దినపత్రిక, 'ఏబీఎన్' ఛానల్ ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నాయి. టాటా జెమిని, సీఎంఆర్ షాపింగ్‌మాల్, గోల్డ్‌డ్రాప్ ఆయిల్, డిజిసెల్, అమృతబిందు సహకారంతో ఈనెల ఏడవ తేదీన నగరంలోని సీతమ్మధార టీపీటీ కాలనీలో గల శ్రీప్రకాష్ విద్యానికేతన్ ఆవరణతోపాటు, అనకాపల్లిలోని ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో ఈ పోటీలు జరగనున్నాయి. ఆదివారం ఉదయం 9.30 గంటలకు పోటీలు ప్రారంభం కానున్నాయి.

**ముగ్గురు విజేతలకు బహుమతులు**

ప్రతి కేంద్రంలో జరిగే పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు అందించనున్నారు. మొదటి బహుమతిగా రూ.5 వేలు, రెండో బహుమతిగా రూ.3 వేలు, మూడో బహుమతిగా రూ.2 వేలు అందించనున్నారు. జిల్లా స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచిన మహిళకు రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొనే అవకాశం లభిస్తుంది.

**ఇవీ నిబంధనలు**

- పోటీల్లో మహిళలు మాత్రమే పాల్గొనాలి.
- చుక్కల ముగ్గులు మాత్రమే వేయాలి.
- ముగ్గు, రంగులు వగైరా సామగ్రిని పోటీదారులే తెచ్చుకోవాలి.
- ముగ్గు వేయడానికి గరిష్ఠ సమయం రెండు గంటలు మాత్రమే.

**మరింత సమాచారానికి..**

నగరంలోని శ్రీప్రకాష్ స్కూల్ ఆవరణలో నిర్వహించే పోటీలో పాల్గొనదలచినవారు 9985411639, 0891-2549123 నంబర్లకు, అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించే పోటీల్లో పాల్గొనాలనుకునే మహిళలు 9985411656 నంబర్‌కు సంప్రదించవచ్చు.

# పింఛన్.. నో టెన్షన్!

- అర్హులందరికీ పెన్షన్లు మంజూరయ్యే అవకాశం
- జన్మభూమి సభల్లో అర్హులకు ఐడీ నంబర్లు
- ఆధార్ కార్డుల్లో వయసు మార్పు ఆరోపణలపై మరోసారి విచారణ
- అనంతరం తుది జాబితా విడుదల
- ఉగాది నుంచి పింఛన్ల సొమ్ము పంపిణీ



(ఆంధ్రజ్యోతి-విశాఖపట్నం)

జిల్లాలో అర్హులందరికీ పింఛన్‌లు అందనున్నాయి. ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు వేల చొప్పున మొత్తం 30 వేల పింఛన్‌లు మంజూరు చేసిన విషయం తెలిసిందే. ప్రతి నియోజకవర్గానికి మరో 500 పింఛన్లను ప్రభుత్వం మంజూరు చేసిందని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మంగళవారం చోడవరం మండలం అడ్డూరులో నిర్వహించిన జన్మభూమి-మావూరు సభలో ప్రకటించారు. దీంతో మొత్తం 37,500 పింఛన్లు మంజూరు అవుతాయి. ప్రజాసాధికర సర్వే ప్రకారం జిల్లాలో 38,750 మంది పింఛన్లు పొందడానికి అర్హులుగా అధికారులు గుర్తించారు. ఈ లెక్కన కేవలం 1,250 మంది మాత్రమే పింఛన్లకు దూరమవుతారు. ఈ జాబితాలపై మరోసారి విచారణ జరపాలని ప్రభుత్వం నిర్ణయించడంతో ఈ మధ్యకాలంలో చనిపోయినవారితోపాటు, కొంతమంది అనర్హులుగా తేలే అవకాశం వుందని, అందువల్ల అర్హులైన వారందరూ ఉగాది నుంచి పింఛన్ల సొమ్ము అందుకుంటారని అధికారులు చెబుతున్నారు.

జిల్లాలో వివిధ వర్గాలకు చెందిన 3,36,262 మందికి ప్రభుత్వం ప్రతి నెలా పింఛన్‌లు అందిస్తున్నది. నెలకు రూ.32 కోట్ల మేర కేటాయిస్తున్నది. అయినప్పటికీ ఇంకా ఎంతో మంది... తాము పింఛన్‌కు అర్హులమంటూ ఏడాది నుంచి అధికారులకు దరఖాస్తులు అందజేస్తున్నారు. డిసెంబర్ 26వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా 47,253 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఒక కుటుంబంలో ఒక్కరికే పింఛన్ నిబంధన అమలులో వుండగా, ఒకే ఇంటిలో ఇద్దరు ముగ్గురు పింఛన్ కోసం అర్జీలు పెట్టుకున్నారు. 65 ఏళ్లు నిండని వారు, ఆధార్ కార్డుల్లో మార్పులు చేయించుకుని పింఛన్ కోసం అర్జీలు పెట్టుకున్నారు. దివ్యాంగులుగా సదరం ధ్రువీకరణ పత్రం లేనివారు కూడా దరఖాస్తులు అందజేశారు. ఇటువంటి దరఖాస్తులను మండల స్థాయిలోనే పక్కన పెట్టేశారు. మిగిలిన దరఖాస్తులను పరిశీలించి ప్రజాసాధికార సర్వే వివరాల ఆధారంగా 38,750 మంది పింఛన్‌లు పొందేందుకు అర్హులుగా లెక్క తేల్చారు. ఆ దరఖాస్తులను వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేశారు. ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు వేల పింఛన్‌లు మంజూరు చేసింది. దీంతో జిల్లాలో 30 వేలమందికి కొత్తగా పింఛన్‌లు అందనున్నాయి. అయితే అర్హత పొందిన వారిలో 8,750 మందికి పింఛన్‌లు అందే అవకాశం లేకపోయింది. ఈ నేపథ్యంలో మంగళవారం కలెక్టర్ ప్రకటించిన ప్రకారం ప్రతి నియోజకవర్గానికి 500 చొప్పున పింఛన్‌లు వస్తే మరో 7,500 మందికి లబ్ధి కలుగుతుంది. ఇంకా 1250 మంది మిగిలిపోతాయరు.

**సర్దుబాటుకు చర్యలు**

పింఛన్ల కోసం గ్రామీణ ప్రాంతంలో కంటే విశాఖ నగర పరిధిలో అర్జీలు తక్కువగా వచ్చాయి. నగరంలో కొత్తగా పది వేల మందికి పింఛన్‌లు మంజూరు కాగా, అర్హులు మాత్రం ఆరు వేలకన్నా తక్కువ వున్నారు. మిగిలిన 4 వేల వరకు పింఛన్‌లను గ్రామీణ నియోజకవర్గాలకు సర్దుబాటు చేయాలని మంత్రులు, ఎమ్మెల్యేలు నిర్ణయించారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనుమతి కోసం జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ లేఖ రాయనున్నట్టు తెలిసింది.

కాగా ఇప్పటికే పింఛన్ల మంజూరుకు ఎంపికైన లబ్ధిదారులకు ప్రస్తుతం జరుగుతున్న జన్మభూమి-మావూరు సభల్లో ఐడీలు నంబర్లు జారీ చేస్తున్నారు. అయినప్పటికీ ఈ కార్యక్రమం తరువాత జాబితాలను మరోసారి వడపోస్తారని, దీంతో మరికొంత మంది అర్హులుగా తేలే అవకాశం వుందని, దీంతో దాదాపు అర్హులందరికీ పింఛన్లు మంజూరు అవుతాయని, ఉగాది నుంచి పింఛన్ సొమ్ము అందుకుంటారని అధికారులు చెబుతున్నారు.

## త్రివిక్రమావతారంలో అప్పన్న దర్శనం

సింహాచలం, జనవరి 3: పవిత్రమైన ధనుర్మాసోత్సవాల్లో అంతర్భాగమైన రాపత్తు ఉత్సవాలలో భాగంగా బుధవారం సింహాచల వరాహలక్ష్మీనృసింహస్వామి భక్తులకు త్రివిక్రమావతారంలో దర్శనమిచ్చాడు. ఉత్సవంలో భాగంగా వేకువజామున స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి సేవాకాలం, ధూపసేవ, బాలభోగం, రాజభోగ నివేదనలు, మధ్యాహ్న పవళింపు సేవలు నిర్వహించారు. అనంతరం సాయంత్రం 5 గంటలకు స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఒకచేతిలో గద, ఒకచేతిలో కమలం, మిగిలిన రెండుచేతుల్లో సుదర్శన, పాంచజన్యాలు ధరించిన తీరులో నయనానందకరంగా అలంకరించారు.

## అవీ.... ఇవీ



జెన్‌కో ఈఈ రమేష్

## గోదావరి డెల్టాకు సీలేరు నీరు

- రోజూ 7 వేల క్యూసెక్కులు విడుదల
- ఇప్పటికే 15.66 టీఎంసీలు సరఫరా
- మార్చి చివరి వరకు ఢోకా లేదు
- జెన్‌కో ఈఈ రమేష్

సీలేరు, జనవరి 3: గోదావరి డెల్టా అవసరాల కోసం సీలేరు నుంచి నీటి విడుదలను కొనసాగిస్తున్నామని జెన్‌కో ఈఈ వీఎల్ రమేష్ తెలిపారు. బుధవారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ, నీటి నిల్వలను రోజువారీ సమీక్షిస్తూ సీలేరు, డొంకరాయి, పొల్లూరుల్లో విద్యుదుత్పత్తి అనంతరం 4,500 క్యూసెక్కులు; డొంకరాయి జలాశయం నుంచి 2,500 క్యూసెక్కుల నీటిని గోదావరి డెల్టా కోసం దిగువకు విడుదల చేస్తున్నట్టు చెప్పారు. గత ఏడాది డిసెంబర్ ఒకటి నుంచి ఇప్పటి వరకు విద్యుదుత్పత్తి అనంతరం 12.2397 టీఎంసీలు, డొంకరాయి జలాశయం నుంచి నేరుగా 3.4272 టీఎంసీలు కలిపి మొత్తం 15.6669 టీఎంసీలను రబీ అవసరాలకు విడుదల చేశామని ఈఈ తెలిపారు. ప్రస్తుతం బలిమెలలో ఏపీ వాటాతోపాటు డొంకరాయిని కలుపుకుంటే 31.5 టీఎంసీల నీరు ఉందని, పొదుపుగా వాడుకుంటే మార్చి 31 వరకు గోదావరి డెల్టాకు ఇబ్బంది వుండదని చెప్పారు.

## బెంగళూరు-కామాఖ్య రైలు అగర్తాల వరకు పొడిగింపు

విశాఖపట్నం, జనవరి 3: విశాఖ మీదుగా నడుస్తున్న బెంగళూరు-కామాఖ్య హంసఫర్ రైలును అగర్తాల వరకు పొడిగించినట్టు వాల్తేరు డివిజన్ డీసీఎం కోఆర్డినేషన్ జె.సునీల్‌కుమార్ తెలిపారు. శుక్రవారం అగర్తాల నుంచి తొలి సర్వీసు ప్రారంభం అవుతుందని, తొమ్మిది నుంచి పూర్తి స్థాయిలో నడుస్తుందని పేర్కొన్నారు. 12504 నంబరుతో ప్రతి మంగళవారం ఉదయం 5:00 గంటలకు అగర్తాలలో బయలుదేరి గురువారం తెల్లవారుజామున 2:10 గంటలకు విశాఖకు, అదే రోజు రాత్రి 9:15 గంటలకు బెంగళూరు చేరుతుంది. తిరుగు ప్రయాణంలో 12503 నంబరుతో ప్రతి శుక్రవారం ఉదయం 10:15 గంటలకు బెంగళూరులో బయలుదేరి మర్నాడు ఉదయం 5:10 గంటలకు విశాఖకు, సోమవారం తెల్లవారుజాము 3:45 గంటలకు అగర్తాల చేరుతుంది.

# అరకులోయ

నియోజకవర్గం

అరకులోయ - ముంచంగిపుట్టు - అనంతగిరి - హుకుంపేట - డుంబ్రిగుడ - పెదబయలు

## ఏపీటీఎఫ్ క్యాలండర్, డైరీలు ఆవిష్కరణ

**పెదబయలు/హుకుంపేట, జనవరి 3:** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏపీటీఎఫ్ క్యాలండర్, డైరీలను ఎంఈవో కొరవంగి సింహాచలం, ఇన్‌చార్జి ఎంపీడీవో వెంకన్నబాబు,ఉపాధ్యాయులు బుధవారం ఆవిష్కరించారు. అలాగే హుకుంపేటలో ఏపీటీఎఫ్ క్యాలండర్, డైరీలను తహసీల్దార్ శ్యాంబాబు, ఎంపీడీవో రామచంద్రమూర్తి, ఎంఈవో రామచంద్రరావు, బుధవారం ఆవిష్కరించారు.

## సంక్షిప్తం




చంద్రన్న సరుకులను పంపిణీ

### చంద్రన్న కానుకల పంపిణీ

**పెదబయలు, జనవరి 3:** మండలంలోని సీకరిలో జీసీసీ మేనేజర్ వెంకటేష్ ఆధ్వర్యంలో చంద్రన్న కానుకలను పంపిణీని బుధవారం నిర్వహించారు. ఎంపీటీసీ సభ్యురాలు సీకరి సుకుమారి ఆధ్వర్యంలో వీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న చంద్రన్నకానుకలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వండ్లాబు సన్యాసి, టీడీపీ నాయకులు సీకరి సన్యాసిదొర, పంచాయతీ కార్యదర్శి రాజు పాల్గొన్నారు.

### 'సమస్యల పరిష్కారానికి కృషి'

**పెదబయలు, జనవరి 3:** మండలంలోని గోమంగి, గుల్లేలు, గంపరాయి, గలగండ పంచాయతీ కేంద్రాల్లో జన్మభూమి- మా ఊరు కార్యక్రమాన్ని అధికారులు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. గోమంగి పంచాయతీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వేణుగోపాల్, ఎంపీపీ ఎస్.ఉమామహేశ్వరావులు పాల్గొన్నారు. రేషన్, పింఛను, ఎన్టీఆర్ గృహాలకు సంబంధించి దరఖాస్తులు అందజేయడంతో పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాంగి రాజారావు, మాజీ ఎంపీపీ కొండయ్య, తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీవో వెంకన్నబాబు, మండల ప్రత్యేకాధికారి త్రినాథ్‌రావు, జీసీసీ మేనేజర్ వెంకటేష్ పాల్గొన్నారు.



ముంచంగిపుట్టులో తెల్లవారు జామున మంచు తెరలు

### సరిహద్దులో పెరిగిన చలి

**ముంచంగిపుట్టు:** ఆంధ్ర- ఒడిశా సరిహద్దు ప్రాంతంలో చలి తీవ్రత పెరిగింది. దీంతో ప్రజలు గజగజలాడిపోతున్నారు. బుధవారం ఉదయం తొమ్మిది వరకు మంచుతెరలు వీడలేదు. రాత్రీ పగలు తేడాలేకుండా చలిగాలులు వీయడంతో చలికి ప్రజలు విలవిలలాడిపోతున్నారు. దట్టమైన మంచులో వివిధ పనులకు ప్రజలు ప్రయాణమవుతున్నారు. చలిపులి పంజాకు చిన్నారు, వయసుపై బడినవారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మబ్బులు కమ్ముకోవడంతో రెండు రోజులుగా చలితీవ్రత తగ్గింది అనుకుంటున్న తరుణంలో చలి యథావిధిగా వుంటోంది.

## కార్పొరేట్‌కు దీటుగా మన్యంలో విద్యాలయాల అభివృద్ధి

### అరకులోయ ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు

**అరకులోయ, జనవరి 3:** విశాఖ మన్యంలో విద్యాభివృద్ధిలో భాగంగా ప్రభుత్వం ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ పాఠశాలను అందుబాటులోకి తెచ్చిందని ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక వైటీసీలో ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ పాఠశాలను ప్రారంభించారు. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రస్తుతం గురుకులాలు, ఏకలవ్య రెసిడెన్సియల్ పాఠశాలలు వున్నాయన్నారు. గత ఏడాది ఈ పాఠశాలల నుంచి ఐఐటీకి 38 మంది విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. ఈ ఏడాది ఆరో తరగతి ఒక్కటే ప్రారంభించామన్నారు. మొత్తం 120 సీట్లకు గాను 60 సీట్లు బాలికలకు, మరో 60 సీట్లు బాలురకు మంజూరు చేశామన్నారు. ఇటీవల నిర్వహించిన ఎంట్రన్స్ పరీక్షల ద్వారా సీట్లు కేయించారన్నారు. తొలుత విద్యార్థులతో కాసేపు ఎమ్మెల్యే కిడారి ముచ్చటించారు.






పాఠశాలను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు, విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిడారి

సౌకర్యాలు, మెనూ,విద్యాబోధన కోసం విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నూతన ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ నారాయణరావు, క్రీడాపాఠశాల ప్రిన్సిపాల్ మూర్తి, ఏటీడబ్ల్యూవో బొంజిబాబు,ఎంపీపీ అరుణకుమారి, వైస్ ఎంపీపీ అమ్మన్న, పెదలబుడు సర్పంచ్ గులాభి,అప్పాలు, రఘునాథ్, అప్పలరాజు, కుమార్ పాల్గొన్నారు.

## జన్మభూమి సభల్లో వినతుల జోరు

**డుంబ్రిగుడ, జనవరి 3:** మండలంలోని అరమ, కండ్రూం పంచాయతీల్లో బుధవారం జన్మభూమి- మా ఊరు గ్రామ సభలను అధికారులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయా సభల్లో తమకు మౌలిక సౌకర్యాలతో పాటు రేషన్‌కార్డులు, పింఛన్లు అందించాలని కోరుతూ వినతి పత్రాలను అధిక సంఖ్యలో మండల ప్రత్యేకాధికారి లచ్చన్నకు అందజేశారు. ఇన్‌చార్జి ఎంపీడీవో మీనాకుమారి మాట్లాడుతూ గ్రామాల పరిశుభ్రతకు పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు దృష్టి సారించాలన్నారు.. కండ్రూంలో తహసీల్దార్ బాబుసుందర్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కారానికి తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆయా పంచాయతీ సర్పంచ్ సుబ్బారావు,ఎంపీటీసీ సభ్యుడు మొద్దు, ఏఈ అనసూయ, కార్యదర్శులు, అధికారులు, గిరిజనులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఏపీడీ లచ్చన్న,

### పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

**ముంచంగిపుట్టు:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ వి.పద్మ అన్నారు. మండలంలో బంగారుమెట్ట, దారెల పంచాయతీ కేంద్రాల్లో బుధవారం జన్మభూమి నిర్వహించారు. బంగారుమెట్టలో నిర్వహించిన జన్మభూమిలో ఎంపీపీ పద్మ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పేదలకు అందేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నాగేశ్వరరావు, ఎంపీడీవో ప్రభాకర్, టీడీపీ జిల్లా ఉపాధ్యాక్షురాలు కె. పద్మ, టీడీపీ మండల అధ్యక్షులు కె. బలరామ్, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

### బోయలను వాల్మీకులను ఎస్టీల్లో చేర్చవద్దు

**అరకులోయ, జనవరి 3:** మండలంలో బుధవారం బొండాం గ్రామ పంచాయతీ కేంద్రంలో జన్మభూమి గ్రామ సభ తహసీల్దార్ ఉప్పాడ అరుణ ఆధ్వర్యంలో సర్పంచ్ గొల్లోరి గోపాలరావు అధ్యక్షతన జరిగింది. ప్రధానంగా పంచాయతీ ప్రజలు సర్పంచ్, పెసా కార్యదర్శి సుంకరి ఆనందరావు ఆధ్వర్యంలో వార్డుమెంబర్లు అంతా బోయవాల్మీకులను ఎస్టీజాబితాలో చేర్చే రాష్ట్ర శాసన సభ తీర్మానం రద్దు చేయాలని తీర్మానించి తహసీల్దార్ అరుణకు తీర్మాన కాపీని అందజేశారు. అలాగే జన్మభూముల్లో పలువురు దరఖాస్తు చేసుకున్న వారందరికీ రేషన్‌కార్డులు మంజూరు చేయాలని, బొండాంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో నిర్మించిన వ్యక్తిగత మరుగుదొడ్లకు బిల్లులు చెల్లించాలని, రంపుడువలసకు తాగునీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ సర్పంచ్ గోపాలరావు, పెసా కార్యదర్శి ఆనందరావు, వార్డు మెంబర్లు తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లి వినతిపత్రాలు అందజేశారు..

### 35 మంది మహిళలకు శిక్షణ

**అరకులోయ, జనవరి 3:** పెదలబుడు పరిధిలో వున్న 22 గ్రామాల నుంచి ఉత్సాహవంతులైన మహిళలకు కుట్టుశిక్షణ అందిస్తున్నామని వైటీసీ కేర్ టేకర్ శ్యాంసుందర్, ఐటీడీఏ నుంచి వైటీసీ కోఆర్డినేటర్ గంగాజీ వివరాలను తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ 140 మంది దరఖాస్తు చేసుకోగా వీరిలో 35 మందిని మొదటి బ్యాచ్‌గా ఎంపిక చేసి 60 రోజుల పాటు శిక్షణను ఇచ్చేందుకు నిర్ణయించామన్నారు. బుధవారం నుంచి ఈ శిక్షణను ప్రారంభించామని వారు ఈ సందర్భంగా తెలిపారు.

### సావిత్రిభాయిపూలే జయంతి

**అరకులోయ, జనవరి 3:** సావిత్రిభాయి పూలే 185వ జయంతి వేడుకలను అరకులోయ మండలం కొత్తభల్లుగుడ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో ఘనంగా జరిపారు. బుధవారం ఏపీ యూటీఎఫ్ ఆధ్వర్యంలో హెచ్‌ఎం బి.మంగ ఆధ్యక్షతన జరిగింది. సావిత్రిభాయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. చిట్టిబాబు,ఈశ్వరరావు, బాలన్న, నారాయణ, ఎం.సుబ్బారావు, దొర పాల్గొన్నారు.

### డుంబ్రిగుడలో...

**డుంబ్రిగుడ, జనవరి 3:** యూటీఎఫ్ మండల అధ్యక్షుడు ఎస్.కన్నయ్య బుధవారం స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాలలో సావిత్రిభాయి పూలే జయంతిని నిర్వహించారు. యూటీఎఫ్ జిల్లా కౌన్సెలర్ మహేశ్వరావు, సత్యనారాయణ, కుమారి పాల్గొన్నారు.

### ముంచంగిపుట్టులో...

**ముంచంగిపుట్టు:** సావిత్రిభాయి పూలే ఆశయసాధనకు ప్రతీ ఒక్కరు కృషిచేయాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పి.నీలకంఠం అన్నారు. మండలంలో గల కిలగాడ కేజీబీజీ పాఠశాలలో సావిత్రిభాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కిలగాడ పంచాయతీ సర్పంచ్ సీహెచ్ రాజేశ్వరి, ఉపాధ్యాయులు బి. సత్యవతి, కె. పరశురాం, పాల్గొన్నారు.

### చంద్రన్న కానుకల పంపిణీ

**అరకులోయ:** కొత్తభల్లుగుడ గ్రామ పంచాయతీ పరిధి జనంగుడ గ్రామ డీఆర్‌డిపోలో బుధవారం చంద్రన్న కానుకలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## బొర్రా గుహలో సిబ్బందిని పెంచాలని వినతి

**అరకులోయ, జనవరి 3:** బొర్రా గుహల్లో పెరుగుతున్న పర్యాటకులకు తగ్గట్టు గుహల్లో పనిచేసే సిబ్బందిని రెట్టింపు చేయాలని, స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని బొర్రా గ్రామ పంచాయతీ సర్పంచ్ దోనేరి సుందరమ్మ, పెసా కార్యదర్శి దానియేలు, మండల టీడీపీ కార్యదర్శి టి.ఆనందరావు, పలువురు మహిళలు ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావుకు వినతి పత్రం సమర్పించారు.



ఎమ్మెల్యే కిడారికి వినతి ఇస్తున్న దృశ్యం

ఇందుకు ఎమ్మెల్యే సంబంధిత టూరిజం ఈడీ శ్రీరాములు నాయుడు, డీవీఎంతో ఫోన్‌లోనే మాట్లాడి తగు చర్యలు చేపట్టాలని సూచించారు.

ఇందుకు అవసరమైన అను మతులకు టూరిజం మంత్రి దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని, అవసరమైతే నేరుగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## డుంబ్రిగుడలో మంచుతో ఇక్కట్లు

**డుంబ్రిగుడ, జనవరి 3:** మండలంలో చలితీవ్రత పెరుగుతోంది. ఉదయం నుంచి దట్టమైన మంచు కురిసింది. దీంతో వాహనాలు లైట్లు వేసుకుని రాకపోకలు సాగించాల్సి వస్తోంది.బుధవారం ఉదయం ఎనిమిది గంటల సమయంలో కురిడి రైల్వే క్రాసింగ్ వద్ద బస్సు, ట్రైన్ సైతం లైట్లు వేసుకుని రాకపోకలు సాగించారు. 10 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో చిన్నారులను బయట పంపించేందుకు తల్లిండ్రులు ఆందోళన చెందుతున్నారు. వృద్ధులు చలికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## ఏకరూప దుస్తుల పంపిణీ

**అనంతగిరిరూరల్:** మండలంలోని మండల పరిషత్ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు ఏకరూప దుస్తులను బుధవారం ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పంపిణీ చేశారు. మండలంలోని పెదకోట పంచాయతీ కుడియ,రొంపల్లి పంచాయతీ పెదరాబ పాఠశాలల్లో యూనిఫారాలను విద్యార్థులకు అందజేశారు.కుడియ ఉపాధ్యాయులు రామచంద్రరాజు పాల్గొన్నారు.





## సంక్షిప్తం



ఉపాధ్యాయులకు సన్మానం చేస్తున్న యూటీఎఫ్ ప్రతినిధులు

### ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**అనంతగిరి:** సావిత్రిభాయ్ పూలే జయంతి వేడుకలను మండలంలోని పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో అనంతగిరి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాల-1లో, ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో చిలకలగెడ్డ బాలుర ఆశ్రమ పాఠశాలలో ఈ ఉత్సవాలను నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాలలోని సీనియర్ ఉపాధ్యాయులు సన్యాసమ్మ, ముత్యాలమ్మలకు దుశ్శాలువలతో సన్మానించారు. సావిత్రిభాయ్ పూలే ప్రతీ మహిళకు ఆదర్శమని బాలికల పాఠశాల-1 ప్రధానోపాధ్యాయురాలు మల్లీశ్వరి అన్నారు. ఈకార్యక్రమంలో యూటీఎఫ్ ప్రతినిధులు రాంబాబు, మల్లేష్,రఘు, ఏపీటీఎఫ్ ప్రతినిధులు సన్యాసిరావు, దేముడమ్మ తదితరులు పాల్గొన్నారు.



జన్మభూమి సభలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం

### జన్మభూమి సభల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు

**హుకుంపేట, జనవరి 3:** మండలంలోని ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి కార్యక్రమాల్లో స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి లీలాప్రసాద్ ఆధ్వర్యంలో వైద్యశిబిరాలను ఏర్పాటు చేశారు. బుధవారం గడికించుమండ, కొంతెలి, రాప, ఓల్డా పంచాయతీల్లో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి ఆయా పంచాయతీల్లోని ప్రజలకు వైద్యసేవలు అందించారు. వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### గ్రంథాలయంలో అందుబాటులోకి డీఎడ్, బీఎడ్ పుస్తకాలు

**అరకురూరల్, జనవరి 3:** స్థానిక గ్రంథాలయ కార్యాలయంలో డీఎడ్, బీఎడ్‌కు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో వున్నట్టు స్థానిక గ్రంథాలయశాఖాధికారి జి.మురళీకృష్ణ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తమ కార్యాలయంలో డీఎడ్, బీఎడ్ విద్యకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో వుంచామన్నారు. మండలంలోని డీఎడ్, బీఎడ్ చదువుకున్న వారిని దృష్టిలో పెట్టుకుని వాటిని అందుబాటులోకి తెచ్చామన్నారు.

# జన్మభూమితోనే ప్రజా సమస్యల పరిష్కారం



కార్యక్రమంలో మాట్లాడుతున్న పీవో రవి పట్టన్‌శెట్టి

### ఐటీడీఏ పీవో రవి పట్టన్ శెట్టి

**హుకుంపేట, జనవరి 3:** ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తోందని ఐటీడీఏ పీవో రవి పట్టన్ శెట్టి అన్నారు. బుధవారం మండలంలోని గడికించుమండ, కొంతెలి, ఓల్డా, రాప పంచాయతీల్లో జన్మభూమి -మా ఊరు కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. కొంతెలిలో ఎంపీపీ సత్యమాధవి ఆధ్వర్యంలో జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గడికించు మండలో పీవో హాజరు కాగా ఓల్డా, రాప పంచాయతీల్లో నిర్వహించిన గ్రామసభల్లో ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు హాజరయ్యారు. ఆయా సభల్లో ఇప్పటివరకు చేపట్టిన పనులను అధికారులు వివరించారు. ఈసందర్భంగా పీవో మాట్లాడుతూ, ప్రభుత్వం చేపడుతున్న జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. ఓల్డా, రాప పంచాయతీ సభల్లో ఎమ్మెల్యే కిడారి సర్వేశ్వరరావు మాట్లాడుతూ ఎటువంటి సమస్యలున్నా అధికారులు దృష్టికి తీసుకెళ్లాలన్నారు.ఎంపీపీ సత్యమాధవి, ఎంపీడీవో రామచంద్రమూర్తి, తహసీల్దార్ శ్యాంబాబు, ఎంఈవో రామచంద్రమూర్తి, సీడీపీవో నాగమణి, ఏపీఎం కృష్ణారావు, ఈవోపీఆర్డీ ఉషారాణి, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ రమేష్, వైద్యాధికారి లీలాప్రసాద్, అనూష, పశువైద్యాధికారి సునీల్‌కుమార్, ఉమామహేశ్వరి, కాఫీ, విద్యుత్, ఎస్‌ఎంఐ జేఈ, ఇంజనీరింగ్ ఉపాధి హామీ పథకం, ఏపీవో సూరిబాబు పాల్గొన్నారు.

### ప్రతి సమస్యను పరిష్కరిస్తాం
**ఎంపీపీ గుజ్జలి పైడితల్లి**

**అనంతగిరిరూరల్:** జన్మభూమి-మాఊరు గ్రామసభల్లో వచ్చిన ప్రతీ సమస్య పరిష్కారానికి కృషిచేస్తామని మండలాధ్యక్షురాలు గుజ్జలి పైడితల్లి అన్నారు. గరుగుబిల్లి పంచాయతీలో బుధవారం జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. గిరిజనుల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారన్నారు.పంచాయతీ పరిధిలో రేషన్ కార్డులు మంజూరు కాకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండో విడతలో కార్డులు మంజూరవుతాయని అధికారులు నచ్చజెప్పారు. పందిరివలస నుంచి గరుగుబిల్లి వరకు రహదారి ఏర్పాటుచేయాలని, మంచినీటి వసతిలేని గ్రామాలకు నిధులు మంజూరు చేయాలని స్థానికులు కోరారు. ఎంపీడీవో రమేష్‌రామన్, ఏటీడబ్ల్యూవో సూర్యనారాయణ, వ్యవసాయాధికారి పావని పాల్గొనగా తహసీల్దార్ జయప్రకాశ్ ఆధ్వర్యంలోని అధికారుల బృందం టోకూరు పంచాయతీలో జన్మభూమి -మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. బోయవాల్మీకులను ఎస్టీలో చేర్చవద్దని గిరిజన సంఘం ఈ కార్యక్రమంలో వినతి పత్రం అందజేసింది.



టోకూరులో వినతిపత్రం ఇస్తున్న గిరిజన సంఘం ప్రతినిధులు

### మహిళ సాధికారితపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ లక్ష్మీ

**చొంపి(అరకు అర్బన్), జనవరి 3:** మహిళ సాధికారితపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చొంపి పంచాయతీ సర్పంచ్ పాడి లక్ష్మీ అన్నారు. జన్మభూమి- మా ఊరు కార్యక్రమం బుధవారం చొంపిలో అధికారులు నిర్వహించారు. ఈకార్యక్రమానికి సర్పంచ్ అధ్యక్షత వహించి మాట్లాడారు. ప్రభుత్వం ప్రజల కోసం పలు కార్యక్రమాలు చేడుతోందన్నారు. అరకు ఎంపీడీవో మల్లికార్జునరావు మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలను జన్మభూమి-మాఊరు కార్యక్రమం ద్వారా పరిష్కరించు కోవచ్చునన్నారు. పశుసంవర్ధక శాఖ వైద్యులు సాగరి గణేశ్వరావు ఆధ్వర్యంలో మూగజీవాలకు టీకాలు,వైద్య సేవలను అందించారు. మాడగడ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి వైద్యసేవలు అందించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డీటీ శ్యాంప్రసాద్, సీడీపీవో ఉమా, ఎంఈవో భారతిరత్నం, వ్యవసాయ అధికారి ఎం. సింహాచలం, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బంగారు రాజేష్, వెలుగు ఏపీడీ సుబ్బారావు, మండల ఇంజనీరింగ్ అధికారి కె.త్రినాథరావు, జడ్పీటీసీ మాజీ సభ్యుడు సురేంద్ర, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# గిరిజనుల సమగ్రాభివృద్ధే ఐటీడీఏల లక్ష్యం

**ఐటీడీఏ పీవో రవిపట్టన్‌శెట్టి**

**పాడేరు, జనవరి 3:** రాజ్యాంగం అయిదో షెడ్యూల్ ప్రాంతంలో నివసించే గిరిజనుల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ఐటీడీఏలు పనిచేస్తాయని ఐటీడీఏ పీవో రవిపట్టన్‌శెట్టి అన్నారు. చెన్నైకి చెందిన ఆసియన్ స్కూల్ ఆఫ్ జర్నలిజం విద్యార్థులతో బుధవారం ఐటీడీఏ సమావేశమందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గిరిజన ప్రాంతంపై అవగాహన ఏర్పరచుకునేందుకు స్టడీ టూర్‌గా వచ్చిన విద్యార్థులకు ఐటీడీఏల ఏర్పాటు లక్ష్యాలను వివరించారు. గిరిజనుల కోసం ప్రత్యేక చట్టాలుంటాయన్నారు. అలాగే వారి ఆచార వ్యవహారాలు విభిన్నంగా వుంటాయని పీవో పేర్కొన్నారు. గిరిజనులను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ఐటీడీఏ ద్వారా పలు కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా జన్మభూమి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. అందులో భాగంగానే గిరిజన ప్రాంతంలోని జన్మభూమి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవ చేసేందుకు జన్మభూమి కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఎటువంటి పరిశ్రమలు వుంటాయని విద్యార్థులు ప్రశ్నించారు. ఏజెన్సీలో చట్టాలకు అనుగుణంగా మాత్రమే పరిశ్రమలను ఏర్పాటు చేయాలని, గిరిజనుల స్వయం ఉపాధికి పలు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం అమల్లోనూ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నామన్నారు. కాఫీ, వ్యవసాయ, ఉద్యాన పంటలను ప్రోత్సహిస్తూ గిరిజన రైతులకు పలు పథకాలను అమలు చేస్తున్నామన్నారు. గిరిజన విద్యార్థుల కోసం 122 ఆశ్రమ పాఠశాలలను నిర్వహిస్తున్నామన్నారు. వారికి కార్పోరేట్ తరహాలో సదుపాయాలతో విద్యను అందిస్తున్నామన్నారు. కాఫీ, మిరియాల సాగును ప్రోత్సహించడం వల్ల ఎకరం కాఫీ తోట వున్న గిరి రైతుకు ఏడాదికి రూ.లక్ష వరకు ఆదాయం వస్తుందని పీవో రవిపట్టన్ శెట్టి పేర్కొనారు. ఈ కార్యక్రమంలో ఆసియన్ స్కూల్ ఆఫ్ జర్నలిజం ప్రొఫెసర్లు దేవదాస్ రాజరామ్, నిశ్రాత్ అహ్మద్, ఐటీడీఏ పరిపాలనాధికారి వేగి అప్పారావు, మేనేజర్ సునీల్‌కుమార్, జర్నలిజం విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీవో రవిపట్టన్‌శెట్టి



భేటీలో పాల్గొన్న జర్నలిజం విద్యార్థులు

## సంక్షిప్త సమాచారం



### దూర ప్రాంతాల నుంచి నగరానికి ప్రత్యేక సర్వీసులు

విశాఖపట్నం, జనవరి 3: సంక్రాంతి సందర్భంగా వివిధ దూర ప్రాంతాల నుంచి విశాఖ వచ్చే ప్రయాణికులను దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ విశాఖ రీజియన్ యాజమాన్యం గురువారం నుంచి ప్రత్యేక సర్వీసులు ఆపరేట్ చేయనుంది. హైదరాబాద్, విజయవాడ, తిరుపతి, చెన్నై, బెంగళూరు వంటి ప్రాంతాల నుంచి విశాఖకు ప్రయాణికులను తెచ్చేందుకు ఈ ప్రత్యేక సర్వీసులు నడిపేందుకు ఏర్పాట్లు చేసింది. దూర ప్రాంతాల నుంచి విశాఖ వచ్చే షెడ్యూల్ సర్వీసులు ఉన్నప్పటికీ అంతకుమించి డిమాండ్ ఉండటంతో ప్రత్యేక సర్వీసులు నడిపేందుకు ఏర్పాట్లు చేసింది. గురువారం హైదరాబాద్ నుంచి విశాఖకు మూడు ప్రత్యేక సర్వీసులు నడిపేందుకు నిర్ణయించింది

### నేడు మంత్రి పితాని సత్యనారాయణ రాక

విశాఖపట్నం, జనవరి 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర కార్మిక శాఖ, శ్రీకాకుళం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పితాని సత్యనారాయణ గురువారం విశాఖ రానున్నారు. హోటల్ ఫెయిర్‌ఫీల్డ్ మారియట్‌లో ఓవర్సీస్ డెవలప్ మెంట్ సంస్థ విదేశీ ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌ను మంత్రి ప్రారంభిస్తారు. అనంతరం మధ్యాహ్నం శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం జన్మభూమి సభకు ముఖ్యమంత్రితో కలిసి హాజరవుతారు.

### సీపీఎం జిల్లా 22వ మహాసభలు విజయవంతం చేయాలి

విశాఖపట్నం, జనవరి 3: ఈ నెల 7, 8వ తేదీల్లో అచ్యుతాపుంలో నిర్వహించనున్న సీపీఎం జిల్లా 22వ మహాసభలు విజయవంతం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.కోటేశ్వరరావు కోరారు. జగదాంబ సెంటర్ దరి ఎల్లమ్మ తోటలో ఉన్న సీపీఎం కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 6వ తేదిన 3 గంటలకు భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ సభల్లో పార్టీ విజయాలు, భవిష్యత్ కార్యాచరణ వివరిస్తామన్నారు.

### అత్యాచార బాధితురాలికి పలువురి పరామర్శ

విశాఖపట్నం, జనవరి 3: అత్యాచారానికి గురై కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న బధిర గిరిజన బాలికను.. ఏపీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుడు సివేరి సోమ, చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు గోండు సీతారామ్, సీఆర్‌పీఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బి శంకుతల , ఫోరమ్ జిల్లా అధ్యక్షురాలు సత్యకుమారి, తదితరులు పరామర్శించారు. బాధితురాలికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుం టామని, భరోసా ఇచ్చారు.



మంత్రి గంటా శ్రీనివాసరావు నుంచి అవార్డులు అందుకుంటున్న పి.సరోజని, కుమారి గంగ, వై.రమాదేవి, ఎం.అనసూయ, బి.ఉమాదేవి

# ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదే

**సావిత్రిబాయి పూలే ఉపాధ్యాయిని వేడుకల్లో మంత్రి గంటా శ్రీనివాసరావు**

విశాఖపట్నం, జనవరి 3, (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయులదేనని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం కాన్వొకేషన్ హాల్‌లో రాష్ట్రస్థాయి సావిత్రిబాయి పూలే ఉపాధ్యాయిని దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... రాష్ట్రాన్ని విజ్ఞాన, విద్యా కేంద్రంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో సీఎం పని చేస్తున్నారన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ లాలం భవానీ మాట్లాడుతూ సమాజాన్ని చైతన్య పరిచేది విద్యారంగమన్న విషయాన్ని నాడే గ్రహించిన సావిత్రిబాయి పూలే మహిళల విద్యావికాసానికి ఎంతగానో కృషి చేశారన్నారు. ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులునాయుడు మాట్లాడుతూ సామాజిక రుగ్మతలపై ఎంతగానో పోరాటం చేసిన ఇటువంటి స్ఫూర్తిదాతలను మర్చిపోకుండా రాష్ట్ర ప్రభుత్వం గొప్ప కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. ఎమ్మెల్సీ మాధవ్ మాట్లాడుతూ మహిళల విద్యాభివృద్ధికి సావిత్రిబాయి పూలే ఎంతగానో కృషి చేశారన్నారు. విజయనగరం ఎమ్మెల్యే మీసాల గీత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేస్తుందని చెప్పడానికి ఈ కార్యక్రమమే నిదర్శనమన్నారు. కార్యక్రమంలో సర్వశిక్షాభియాన్ పథక సంచాలకుడు జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..

ఉపాధ్యాయినుల అవార్డుల ప్రదానోత్సవం సందర్భంగా విద్యార్థుల ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సావిత్రిబాయి పూలే పేరుమీదుగా ప్రదర్శించిన లఘు నాటిక ఆకట్టుకుంది. అందరూ చదవాలి.. అందరూ ఎదుగాలి.. సర్వశిక్షాభియాన్ అంటూ విద్యార్థుల నృత్యరూపం అదరహో అనిపించింది. శ్రీకాకుళం జిల్లా పోలాకి స్కూల్‌కు చెందిన కస్తూరిబాగాంధీ బాలికల విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్ ప్రదర్శన, దేశభక్తి గేయ నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. అరకు విద్యార్థిని చేసిన భరతనాట్యం, సబ్బవరం బాలికల ప్రదర్శన జయతు.. జయతు.. అమరావతి.. జయతు అంటూ నృత్యరూపకం ఆద్యంతం ఆకట్టుకుంది. సదస్సు బయట ఏర్పాటు చేసిన స్టాల్స్‌లో విద్యార్థుల బోధనా సామాగ్రిని ప్రదర్శనలో ఉంచారు.

### అవార్డు గ్రహీతలు వీరే..

ఉత్తమ మహిళా ఉపాధ్యాయులుగా జిల్లాకు చెందిన పలువురు ఉపాధ్యాయినులు పురస్కారాలు అందుకున్నారు. సబ్బవరం కస్తూరిబాగాంధీ బాలిక విద్యాలయ(కేజీబీవీ)కు చెందిన తెలుగు ఉపాధ్యాయిని లెక్కల లలితా భాను ఉమ, రాంబిల్లి కేజీబీవీకి చెందిన సైన్స్ ఉపాధ్యాయిని పి.సరోజని, పద్మనాభం కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కుమారి గంగ, రాయవరం మండలంలోని పెట్టుగొల్లపల్లి మండలపరిషత్ స్కూల్‌కు చెందిన వై. రమాదేవి, పెందుర్తి మండలం ఎస్.ఆర్.పురం మండల పరిషత్ పాఠశాలకు చెందిన ఎం. అనసూయ, గాజువాక భవిత సెంటర్‌కు చెందిన బి.ఉమాదేవి పురస్కారాలు అందుకున్నారు.

### మహిళలకు సత్కారం..

పురస్కారాల ప్రదానోత్సవం అనంతరం మంత్రి గంటా పలువురు మహిళలను సత్కరించారు. జిల్లా పరిషత్ చైర్మన్ లాలం భవానీ, ఎమ్మెల్యే మీసాల గీత, జేసీ సృజన, జేసీ-2 డాక్టర్ ఎ.సిరి, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డీఐజీ సరోజ తదితరులను గంటా సత్కరించారు.

### గౌరవంగా భావిస్తున్నాను..



విద్యార్థులను అభివృద్ధి దిశగా పయనింపజేసే క్రమంతో తాము చేస్తున్న కృషిని ప్రభుత్వం గుర్తించడం సంతోషంగా ఉంది. ఇటువంటి పురస్కారాలు మరింతగా మాలో స్ఫూర్తిని నింపుతాయి. కేజీబీవీలో ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అనేక సంస్కరణలను చేపట్టింది. కార్పొరేట్ స్కూల్స్‌కు తక్కువ కాకుండా ప్రభుత్వం పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నారు.ప్రభుత్వం అందించిన ఈ సత్కారం గౌరవంగా భావిస్తున్నాను.

**- బి హెప్సిబా, ప్రకాశం**

### చాలా ఆనందంగా ఉంది..




గాజువాకలోని వడ్లపూడిలో భవిత సెంటర్‌లో పని చేస్తున్నాను. ప్రభుత్వం ఈ పురస్కారానికి ఎంపిక చేయడం ఆనందంగా ఉంది. ఇటువంటి పురస్కారాలను ప్రభుత్వం అందించడం వల్ల మరింత ఉత్సాహంతో పని చేసేందుకు మాకు అవకాశం కలుగుతుంది. గొప్ప ఆలోచనతో ప్రభుత్వం ఉపాధ్యాయినులను సత్కరించే కార్యక్రమాన్ని చేపట్టింది. దీనివల్ల మాలో పోటీ వాతావరణం పెరిగి మరింత ఉన్నతంగా పని చేసేందుకు అవకాశం ఉంటుంది. తద్వారా ఉత్తమ ఫలితాలకు సాధనకు ఈ పురస్కారాలు ఎంతగానో దోహదపడతాయి.

**-బి.ఉమాదేవి, విశాఖపట్నం**

# 2 రోజులు.. 3... సభలు!

- నేటి నుంచి మూడు జిల్లాల్లో సీఎం చంద్రబాబు పర్యటన
- ఇచ్ఛాపురం, ధర్మసాగరం, బొబ్బిలిలో జన్మభూమి-మావూరు సభలకు హాజరు



విశాఖపట్నం, జనవరి 3 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురువారం విశాఖపట్నం రానున్నారు. రెండు రోజుల పాటు శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం జిల్లాల్లో జరిగే జన్మభూమి - మావూరు కార్యక్రమాలకు హాజరు కానున్నారు. సీఎం గురువారం మధ్యాహ్నానికి విశాఖ చేరుకొంటారు. ప్రత్యేక హెలీకాప్టర్‌లో శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో జరిగే జన్మభూమి-మావూరు కార్యక్రమానికి హాజరవుతారు. సాయంత్రానికి విశాఖ చేరుకొని పోర్టు గెస్ట్‌హౌస్‌లో బస చేస్తారు. శుక్రవారం ఉదయం విశాఖ జిల్లా నర్సీపట్నం నియోజకవర్గం ధర్మసాగరంలో జరిగే జన్మభూమి సభకు హాజరై ప్రసంగిస్తారు. అదే రోజు అక్కడ నుంచి హెలీకాప్టర్‌లో విజయనగరం జిల్లా బొబ్బిలి చేరుకొని రాజా కళాశాల మైదానంలో జరిగే జన్మభూమి-మావూరు కార్యక్రమంలో పాల్గొంటారని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

### సీఎం పర్యటన షెడ్యూల్ ...

ముఖ్యమంత్రి గురువారం 11.45 గంటలకు గన్నవరంలో ప్రత్యేక విమానంలో బయలుదేరి 12.30 గంటలకు విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకుంటారు. 12.40 గంటలకు హెలీకాప్టర్‌లో బయలుదేరి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలోని జ్ఞానభారతి ఇంగ్లీష్ మీడియం స్కూలు మైదానానికి చేరుకుంటారు. 1.55 గంటలకు రోడ్డు మార్గంలో బయలుదేరి ఇచ్ఛాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానానికి చేరుకుంటారు. 4.30 గంటల వరకు జన్మభూమి-మావూరు కార్యక్రమంలో పాల్గొంటారు. 4.35 గంటలకు రోడ్డు మార్గంలో ఇచ్ఛాపురం హెలీప్యాడ్‌కు చేరుకొని అక్కడ నుంచి 4.40 గంటలకు హెలీకాప్టర్‌లో 5.40 గంటలకు విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకుంటారు. 6 గంటలకు రోడ్డు మార్గంలో బయలుదేరి 6.20 గంటలకు పోర్టు గెస్ట్ హౌస్‌కు చేరుకొని రాత్రి బస చేస్తారు.

### రేపటి పర్యటన...

విశాఖ పోర్టు గెస్ట్ హౌస్ నుంచి నేవల్ కోస్టల్ బెల్ట్‌కు రోడ్డుమార్గంలో వెళ్లి శుక్రవారం ఉదయం 9.25 గంటలకు ప్రత్యేక హెలీకాప్టర్‌లో బయలుదేరి జిల్లాలో నర్సీపట్నం నియోజకవర్గం ధర్మసాగరం గ్రామానికి 9.55 గంటలకు చేరుకుంటారు. 12.30 గంటల వరకు అక్కడ జరిగే జన్మభూమి-మావూరు కార్యక్రమంలో పాల్గొంటారు. ఒంటి గంట వరకు అక్కడే విశ్రాంతి తీసుకుంటారు. 1.10 గంటలకు హెలీకాప్టర్‌లో బయలుదేరి 1.50 గంటలకు విజయనగరం జిల్లా బొబ్బిలి గ్రోత్ సెంటర్‌కు చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డుమార్గంలో బయలుదేరి 2 గంటలకు రాజా కళాశాలలో జరిగే జన్మభూమి సభకు హాజరై 4.30 గంటల వరకు అక్కడే వుంటారు. 4.30 గంటలకు రోడ్డు మార్గంలో బయలుదేరి బొబ్బిలి గ్రోత్‌సెంటర్‌లో హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. 4.40 గంటలకు హెలీకాప్టర్‌లో బయలుదేరి 5.15 గంటలకు విశాఖ విమానాశ్రయానికి చేరుకుంటారు. 5.20 గంటలకు ప్రత్యేక విమానంలో బయలుదేరి అమరావతి వెళతారు.

# 'జన్మభూమి'లో నిరసన గళాలు

» రహదారి కోసం వనుగుపల్లివాసులు ఆందోళన » నీటి సమస్యపై నినదించిన దిగువుపాకలు

» అధికారుల తీరుపై తునివలసలో ఆగ్రహం » రహదారి సౌకర్యానికి డేగలరాయి సమీపంలో అడ్డుకున్న గిరిజనం

**పాడేరు రూరల్, జనవరి 3 :** కందమామిడి, జీడిపగడ రహదారి మరమ్మతులు చేపట్టేంత వరకు వనుగుపల్లి పంచాయతీలో జన్మభూమి- మాఊరు కార్యక్రమం చేపట్టవద్దంటూ వనుగుపల్లి పంచాయతీ సర్పంచ్ పి.నాగరాజు ఆధ్వర్యంలో పంచాయతీ ప్రజలు బుధవారం ఆందోళనకు దిగారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కందమామిడి జంక్షన్‌లో నిరసన తెలిపారు. జన్మభూమి అధికారులను గ్రామానికి వెళ్లకుండా మధ్యాహ్నం 12.30 గంటల వరకు అడ్డుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు బొర్రా నాగరాజు, ఎం.మణికుమారి సంఘటనా స్థలానికి వెళ్లి ఆందోళన కారులతో చర్చించి సమస్యను తెలుసుకున్నారు. రహదారి సమస్యపై ఎమ్మెల్యే దృష్టి సారించారని, త్వరలోనే సమస్య పరిష్కారమవుతుందని బొర్రా నాగరాజు స్పష్టం చేసినా ఆందోళనకారులు వినలేదు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. వారికి నచ్చజెప్పి అక్కడి నుంచి పంపించాలని సీఐ అప్పలనాయుడు చేసిన ప్రయత్నం ఫలించలేదు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అక్కడికి చేరుకుని ఆందోళన కారులతో మాట్లాడారు.



వనుగుపల్లి రహదారి కందమామిడి జంక్షన్‌లో ఆందోళన చేస్తున్న సర్పంచ్ తదితరులు

రహదారి సమస్య నెలరోజుల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చినప్పటికీ వారు వినకపోవడంతో కందమామిడి వరకు కాలినడకన వెళ్లి అక్కడి నుంచి ఆటోలో ఆమె జన్మభూమి కార్యక్రమానికి హాజరయ్యారు.

## నీటి సమస్య తీర్చుతామంటేనే గ్రామ సభ జరపండి



అధికారులను ప్రశ్నిస్తున్న గిరిజనులు

**పెదబరడ (చింతపల్లి), డిసెంబర్ 3 :** మండలంలోని పెదబరడ పంచాయతీ పరిధి దిగువుపాకలు గ్రామానికి చెందిన గిరిజనులు నీటి కష్టాలు తీర్చాలంటూ అధికారులను నిలదీశారు. పెదబరడ గ్రామంలో బుధవారం జన్మభూమి కార్యక్రమం జరుగుతుండగా, దిగువుపాకలు గ్రామానికి చెందిన మహిళలు, పురుషులు వేదిక ముందుకు వచ్చారు. గ్రామంలో ఒకే ఒక బోరు ఉందని, నీటికోసం రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఊటగెడ్డకు పరుగులు తీయాల్సి వస్తోందన్నారు. కేంద్ర కాఫీబోర్డు సభ్యుడు లోకుల గాంధీ, ఎంపీపీ మచ్చమ్మలు జోక్యం చేసుకుని ఐటీడీఏ పీవోతో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## రహదారి సమస్యతో నిత్య నరకం!

**స్పష్టమైన హామీ కోసం డేగలరాయి సమీపంలో అడ్డుకున్న జనం**

**జి.మాడుగుల, జనవరి 3 :** మండలంలోని సొలభం, గడుతూరు, పెదలోచలి, వంతాల పంచాయతీల్లో బుధవారం నిర్వహించాల్సిన జన్మభూమి- మాఊరు కార్యక్రమాలకు హాజరయ్యేందుకు వచ్చిన ప్రజా ప్రతినిధులు, అధికారులను సొలభం పంచాయతీ డేగలరాయి సమీపంలో అడ్డుకున్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రోడ్డుపై బైఠాయించారు. సొలభం సర్పంచ్ ఐసరం హనుమంతరావు, పెదలోచలి సర్పంచ్ చిన్నకుమారి, వంతాల సర్పంచ్, ఎంపీటీసీ సభ్యుడు గెమ్మెలి కొండబాబు ఆధ్వర్యంలో గిరిజనులు ఆందోళనకు దిగారు. సమస్యలు పరిష్కరించని జన్మభూమి కార్యక్రమం మాకొద్దంటూ నినాదాలు చేశారు. తమ గ్రామాలకు తారురోడ్డు సౌకర్యం కల్పిస్తేనే జన్మభూమి కార్యక్రమాలకు రండి, లేనిపక్షంలో వద్దంటూ స్పష్టం చేశారు. రహదారి బాగోలేక నాలుగు పంచాయతీల్లోని 200 గ్రామాల్లో నాలుగు వేల మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నామన్నారు. దీంతో మండల ప్రత్యేకాధికారి పి.శంకర్‌రెడ్డి మాట్లాడుతూ అధికారులు దృష్టికి సమస్యను తీసుకువెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చినా ఫలితం లేకపోయింది. ఎస్‌ఐ శ్రీను జోక్యం చేసుకు సర్దిచెప్పడంతో ఆందోళన విరమించారు. అయితే రెండు గంటల తర్వాత సొలభం, గడుతూరు పంచాయతీల్లో ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి చేరుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, తమకు సహకరించాలని ఆమె గిరిజనులను కోరారు. ఎంపీపీ వరహాలమ్మ, జడ్పీటీసీ సభ్యుడు ఆదినారాయణ, ఎంపీడీవో ప్రేమాకర్‌రావు, తహసీల్దార్ పాడి పంతులు, టీడీపీ మండల అధ్యక్షుడు సోమెలి చిట్టిబాబు, కిముడు కళ్యాణం తదితరులు పాల్గొన్నారు.



డేగలరాయి సమీపం రహదారిపై బైఠాయించిన సర్పంచ్‌లు, గ్రామాల ప్రజలు

## సమస్యలు పరిష్కారం కాని గ్రామ సభలు ఎందుకు?

**చీడికాడ :** మండలంలోని తునివలసలో బుధవారం జన్మభూమి సభ వాడివేడిగా సాగింది. అన్ని శాఖల అధికారుల పనితీరుపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు జోక్యం చేసుకున్నా ఫలితం లేకపోయింది. పోలీసులతో కూడా వాగ్వావాదానికి దిగారు. ఎన్ని జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తున్నా సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని పెదవి విరిచారు. ముందుగా ఎంపీడీవో ఆర్‌ఎం గ్లాడ్స్ ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వైద్య, ఆరోగ్య సిబ్బంది మాట్లాడుతుండగా పలువురు లేచి మూడు నెలలైనా వైద్య సిబ్బంది తమ గ్రామానికి రాలేదని, పెదగోగాడలోని ఆస్పత్రికి వెళ్లినా అక్కడ ఎవరూ ఉండడం లేదని ఆరోపించారు. ఎంపీడీవో గ్లాడ్స్ కలుగజేసుకుని ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళతానని హామీ ఇవ్వడంతో స్థానికులు శాంతించారు.

## జిల్లాకు 700 రైతురథం ట్రాక్టర్లు

**వ్యవసాయశాఖ జేడీ శివప్రసాద్**

**కశింకోట :** రబీసీజన్ నాటికి జిల్లాలోని రైతురథం కింద 700 ట్రాక్టర్లు అందిస్తామని వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టరు పి.శివప్రసాద్ తెలిపారు. మండలంలోని పల్లపుసోమవరంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రైతురథం ట్రాక్టర్ ధర ఆరు లక్షల రూపాయలు కాగా, ఇందులో రెండు లక్షల వరకు రాయితీ లభిస్తుందన్నారు. 70 శాతం మేర ట్రాక్టర్లు పంపిణీ చేయడం జరిగిందనారు. రైతురథంలో ట్రాక్టరు పొందగోరే లబ్ధిదారుని పేరుమీద గతంలో ట్రాక్టరు ఉండకూడదని సూచించారు. అలాగే నియోజకవర్గంలో రెండు ఎకరాల సొంతభూమి ఉండాలన్నారు. ఎస్సీలైతే ఒక ఎకరా సొంతభూమి కలిగి ఉండాలన్నారు. మిగిలిన ట్రాక్టర్లు ఈ నెలాఖరులోగా పంపిణీ చేయడానికి చర్యలు చేపట్టామని వివరించారు. 224 మెట్రిక్ టన్నుల జిప్సం, జింకుసల్ఫేట్‌ను రైతులకు ఉచితంగా అందజేసినట్టు చెప్పారు. జిల్లాలోని మూడు విడతల్లో రూ.638 కోట్ల రుణమాఫీ వర్తించిందన్నారు. మూడో విడతలో రూ.95 కోట్లు రుణమాఫీ వర్తించిందన్నారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ ఆరా

» ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మతో కలిసి పర్యటన » మూడు చోట్ల స్థలాల పరిశీలన

» కోటవురట్ల వైపు వెళ్లే మెయిన్ రోడ్డు పక్కన సభా స్థలం ఏర్పాటుకు నిర్ణయం

**నర్సీపట్నం అర్బన్, జనవరి 3 :** జన్మభూమి- మా ఊరు సభలో పాల్గొనేందుకు శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధర్మసాగరం వస్తున్న నేపథ్యంలో సభాప్రాంగణం, హెలీప్యాడ్ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ పరిశీలించారు. బుధవారం ఉదయం కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ధర్మసాగరంలో ముఖ్యమంత్రి పాల్గొనే గ్రామసభ జరిగే ప్రాంతాన్ని, తరువాత బహిరంగసభ ఏర్పాటుకు అనువైన స్థలం గురించి జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మతో కలిసి గ్రామంలో కాలినడకన వెళ్లి పరిశీలించారు. ఈ మేరకు మూడుచోట్ల స్థలాలను పరిశీలించి కోటవురట్ల రోడ్డువైపు వెళ్లే మెయిన్‌రోడ్డు పక్కన గల స్థలం బహిరంగ సభకు అనుకూలంగా ఉంటుందని నిర్ణయించారు. అలాగే వాహనాల పార్కింగ్, సభా స్థలంలో ఏర్పాట్లు, రహదారి భద్రత ఏర్పాట్లు తదితర అంశాల గురించి చర్చించారు. అలాగే ధర్మసాగరంలో మంత్రి అయ్యన్నపాత్రుడు సతీమణి పద్మావతితోపాటు, ఎంపీపీ సుకల రమణమ్మతో చర్చించి ఏర్పాట్లపై సూచనలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ ఆరీఫ్ హఫీజ్, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ వై.వి.రమణ, డీఆర్‌డీఏ పీడీ సత్యసాయిశ్రీనివాస్, డూమా పీడీ కళ్యాణ చక్రవర్తి, ఆర్డీవో కె.సూర్యారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



గ్రామంలో పర్యటిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

### సీఎం పర్యటన విజయవంతం కావాలి : మంత్రి అయ్యన్న



**నర్సీపట్నం, జనవరి 3 :** ధర్మసాగరం గ్రామంలో ఈ నెల 5న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొనే జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఆర్‌అండ్‌బీ శాఖా మంత్రి అయ్యన్నపాత్రుడు అధికారులను ఆదేశించారు. ఆర్డీవో కార్యాలయంలో బుధవారం రాత్రి వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మాట్లాడారు. గ్రామసభ వేదికను సుందరంగా అలంకరించాలన్నారు. జన్మభూమిలో నిర్వహించే కార్యక్రమాలు క్రమపద్ధతిలో ఉండాలన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలైన చిడతల భజనాలు, కోలాటం, గంగిరెడ్లు వంటివి ఖచ్చితంగా ఉండాలన్నారు. వాహనాలకు పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. ప్రోటోకాల్ విషయంలో ఎవరికీ ఎటువంటి ఇబ్బంది కలగకూడదని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ సత్యసాయి శ్రీనివాస్, ప్రత్యేకాధికారి మహాలక్ష్మి, డీఎస్‌డీవో జూన్‌గేలియట్, ఆర్డీవో సూర్యారావు, తహసీల్దార్ రమణ తదితరులు పాల్గొన్నారు.

బలిమెల జలాశయం నుంచి సీలేరు విద్యుత్ కేంద్రానికి నీటి విడుదల చేసే మార్గంలో చిత్రకొండ వద్ద 'ఏపీ పవర్ హౌస్' పేరుతో జల విద్యుదుత్పత్తి కేంద్రం నిర్మాణం మూడు దశాబ్దాలు అయినా కార్యరూపం దాల్చలేదు. ప్రాజెక్టు నిర్మాణం వల్ల స్థానికులకు నష్టం వాటిల్లుతుందని, వారికి నష్టపరిహారం చెల్లించిన తరువాతే పనులు చేపట్టాలని 'పంత్ ఒరియా శ్రామిక సంఘం' డిమాండ్ చేయడంతోపాటు కోర్టుని కూడా ఆశ్రయించడంతో ప్రాజక్టు ముందుకు కదలలేదు. సమస్య పరిష్కారం కోసం ఏపీ ప్రభుత్వం ఒకటి రెండుసార్లు చొరవ చూపినప్పటికీ ఒడిశా ప్రభుత్వం ముందుకురాలేదు. దీంతో ప్రాజెక్టు నిర్మాణం ఎక్కడవేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారింది. ఏపీ ప్రభుత్వం అప్పట్లో రూ.15 కోట్లు వెచ్చించి కొనుగోలు చేసిన యంత్ర పరికరాలు వృథాగా పడివున్నాయి.

# పట్టాలెక్కని పవర్ హౌస్

మూడు దశాబ్దాలుగా ప్రతిపాదనలకే పరిమితమైన 60 మెగావాట్ల విద్యుదుత్పత్తి కేంద్రం

నష్టపరిహారం ఇవ్వాలని నిర్వాసితుల సంఘం డిమాండ్

- పట్టించుకోని ఏపీ, ఒడిశా ప్రభుత్వాలు
- కోర్టులో కేసు వేయడంతో నిర్మాణ పనులకు బ్రేక్
- వృథాగా రూ.15 కోట్ల విలువైన యంత్ర సామగ్రి



టర్బైన్‌కు చెందిన ఒక యంత్రం

**సీలేరు, జనవరి 3:** సీలేరు జలవిద్యుత్ కేంద్రానికి ప్రధాన నీటి వనరు బలిమెల జలాశయం. ఇక్కడి నుంచి ప్రత్యేక ఛానెల్ ద్వారా గుంటవాడ జలాశయానికి, అక్కడి నుంచి సీలేరు విద్యుదుత్పత్తి కేంద్రానికి నీరు సరఫరా అవుతుంది. బలిమెలకు దిగువన సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో మినీజలవిద్యుత్ కేంద్రం ఏర్పాటుకు అనుకూలంగా వుంటుందని సుమారు నాలుగు దశాబ్దాల క్రితమే నిపుణులు భావించి, రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించారు.

దీంతో ఒక్కొక్కటి 30 మెగావాట్ల సామర్థ్యంతో రెండు యూనిట్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావించింది. బలిమెల నీటిని వినియోగించుకోవాల్సి రావడంతో ఈ ప్రాజెక్టు నిర్మాణంపై ఒడిశా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు 1980వ సంవత్సరంలో ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఏపీ ప్రభుత్వం రూ.15 కోట్లతో యంత్ర సామగ్రిని కొనుగోలు చేసింది. పవర్‌హౌస్‌కు కావలసిన పెన్‌స్టాక్ గేట్లు, ఇన్‌టేక్ స్ట్రక్చర్ తదితర పనుల కోసం 1.77 కోట్లు వెచ్చించింది. ఈ ప్రాజెక్టుకు 'ఏపీ పవర్ హౌస్' అని పేరు పెట్టింది. పనులు ప్రారంభమైన ఏడాదికి సరిహద్దు సమస్య తలెత్తింది. దీంతో ఏపీ ప్రభుత్వం 1982లో ఒడిశా నుంచి 26.7 ఎకరాల భూమిని 99 సంవత్సరాలకు లీజుకు తీసుకుంది. పవర్ హౌస్ నిర్మాణ పనులకు అవసరమయ్యే విద్యుత్‌ను ఇస్తామని ఒడిశా అంగీకరించింది. 33 కేవీ లైన్ నిర్మాణం కోసం ఏపీ ప్రభుత్వం రూ.15 లక్షలు చెల్లించింది. ట్రాన్ ఫార్మర్‌ను కూడా అమర్చారు. చిన్నచిన్న అడ్డంకులు తొలగిపోయి 1984 నవంబర్‌లో పవర్‌హౌస్‌కు ఛానెల్ తవ్వకం పనులు ప్రారంభమయ్యాయి.

ఇందులో భాగంగా పలుచోట్ల కొండరాళ్లను పేల్చాల్సి వచ్చింది. ఈ పేలుళ్ల వల్ల సమీపంలోని గిరిజనులు నష్టపోతున్నారని, వారికి నష్టపరిహారం చెల్లించిన తరువాతే పనులు చేపట్టాలని 'పంత్ ఒరియా శ్రామిక సంఘం' 1985 జూలైలో 15 రోజులపాటు ఆందోళన చేసింది. దీంతో ఒడిశా ప్రభుత్వం ఒక కమిటీ వేసింది. పేలుళ్ల వల్ల 299 నివాసాలు, రెండు దేవాలయాలు, ఒక పాఠశాల దెబ్బతింటాయని కమిటీకి నివేదిక ఇచ్చింది. దీనిని పరిశీలించిన ఒడిశా సర్కార్... కోటి రూపాయల నష్టపరిహారం చెల్లించాలని ఏపీ ప్రభుత్వానికి నోటీసు జారీ చేసింది. దీంతో ప్రాజెక్టు నిర్మాణ పనులు ఆగిపోయాయి.



బలిమెల రిజర్వాయర్

### దశాబ్దం క్రితం కదలిక....

చిత్రకొండ వద్ద జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రానికి మళ్లీ పదేళ్ల కిందట కదలిక వచ్చింది. ఏపీ జెన్‌కో అధికారులు, ఒడిశా హైడల్ కార్పొరేషన్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి అయ్యే ఖర్చును చెరిసగం భరించడం, నిర్మాణ బాధ్యతలను ఒడిశాకు చెందిన ఒక ప్రైవేటు కంపెనీకి అప్పగించడం, ఉత్పత్తి అయ్యే విద్యుత్తని చెరిసగం పంచుకోవడం ఈ ఒప్పందంలోని ప్రధానాంశాలు. ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.100 కోట్లుగా అంచనా వేశారు. గతంలో ఏపీ ప్రభుత్వం కొనుగోలు చేసిన యంత్రసామగ్రి, పాక్షికంగా చేసిన పనులకు రూ.20 కోట్లు విలువ కట్టారు. ఏపీ ప్రభుత్వం దీనిని మినహాయించి మిగిలిన సొమ్ము ఇవ్వడానికి, ఒడిశా మొత్తం రూ.50 కోట్లు ఇవ్వడానికి ఒప్పందం కుదిరింది. కాంట్రాక్టు కంపెనీ ఇందుకు అంగీకరించింది. పనులు పునఃప్రారంభం అయ్యే దశలో 'పంత్ ఒరియా శ్రామిక సంఘం' కోర్టులో కేసు వేసింది. నిర్వాసితులకు నష్టపరిహారం, ప్యాకేజీ ప్రకటించకుండా ప్రాజెక్టు పనులు చేపట్టవద్దని డిమాండ్ చేసింది. దీంతో కథ మళ్లీ మొదటికొచ్చింది.



మూడు దశాబ్దాల క్రితం ఏపీ పవర్‌హౌస్ కోసం కొనుగోలు చేసిన యంత్ర సామగ్రి (టర్బైన్ ఫ్యాన్)

### రాష్ట్ర విభజన తరువాత మరోసారి కదలిక



ఏపీ పవర్‌హౌస్ నిర్మించాల్సిన ప్రాంతం

రాష్ట్ర విభజనకు ముందు కాంగ్రెస్ హయాంలో నిర్వాసితుల సమస్యలను పరిష్కరించి, విద్యుదుత్పత్తి కేంద్రం పనులు ప్రారంభించడానికి ఏపీ అధికారులు చొరవ చూపినప్పటికీ ఒడిశా అధికారులు అంగీకరించలేదు. ఫలితంగా ప్రాజెక్టు ముందుకు కదలలేదు. అయితే 2014లో రాష్ట్ర విభన తరువాత అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం, చిత్రకొండ విద్యుదుత్పత్తి కేంద్రం నిర్మాణంపై దృష్టి సారించింది. ప్రాజెక్టు స్థితిగతులపై అధ్యయనం చేసి నివేదించాలని ఏపీ జెన్‌కో ఉన్నతాధికారులను ఆదేశించింది. 2016లో జెన్‌కో డైరెక్టర్(హైడల్ ప్రాజెక్ట్) నాగేశ్వరరావు ప్రాజెక్టు స్థలాన్ని సందర్శించారు. దీనిపై ప్రభుత్వానికి ఒక నివేదిక ఇచ్చారు. కాగా ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు చర్చలు జరిపి, 'పంత్ ఒరియా శ్రామిక సంఘం' డిమాండ్లను ఆమోదించడంతోపాటు స్థానికుల్లో కొంతమంది ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి అంగీకరిస్తే, శ్రామిక సంఘం కోర్టులో వేసిన కేసును ఉపసంహరించుకుంటుందని, ఇరు ప్రభుత్వాలు ఈమేరకు చొరవ తీసుకోవాల్సిన అవసరం వుందిన ఏపీ జెన్‌కో ఉన్నతాధికారి ఒకరు 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు.

# నిబంధనలు సవరిస్తే నిధులిస్తాం

నర్సీపట్నం పురపాలక సంఘంలో భూగర్భ మురుగు నీటి పారుదల వ్యవస్థ ఏర్పాటుకు అడ్డంకిగా ఉన్న నిబంధనల మార్పు కోసం అమెరికాలో ప్రపంచ బ్యాంకు అధికారులతో చర్చించినట్టు ఆర్అండ్‌బీ శాఖ మంత్రి అయ్యన్నపాత్రుడు తనయుడు చింతకాయల విజయ్ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలు, ఫొటోలను బుధవారం అమెరికా నుంచి 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధికి పంపించారు. వాషింగ్టన్ డీసీలో రాజకీయ నాయకత్వంలో పీజీ కోర్సు చేస్తున్న విజయ్, శిక్షణలో భాగంగా మంగళవారం ప్రపంచబ్యాంకు ప్రధాన కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా ప్రపంచ బ్యాంకుకు చెందిన లిసాగార్బస్, మైఖేల్ కోహిన్ అనే అధికారులను కలిశారు. వీరు అనేక దేశాల్లో పరిసరాల పరిశుభ్రత, అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన చర్యలకు సంబంధించి పథకాలను మంజూరు చేసి పర్యవేక్షిస్తుంటారు. ఈ అధికారులతో సుదీర్ఘంగా చర్చలు జరిపినట్టు విజయ్ పేర్కొన్నారు.

- నర్సీపట్నం అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పథకంపై ప్రపంచ బ్యాంకు అధికారుల వెల్లడి
- అమెరికాలో వరల్డ్ బ్యాంకు ప్రతినిధులతో మంత్రి అయ్యన్న తనయుడు భేటీ
- భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ ఆవశ్యకతను వివరించిన విజయ్




ప్రపంచ బ్యాంకు అధికారులతో చర్చిస్తున్న చింతకాయల విజయ్

**నర్సీపట్నం, జనవరి 3:** నర్సీపట్నంలో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ ఏర్పాటుకు అవసరమైన నిధుల మంజూరుకు అవరోధంగా ఉన్న నిబంధనల గురించి ప్రపంచ బ్యాంకు అధికారులకు వివరించారు. జనాభా తక్కువగా ఉందన్న ఒకే ఒక కారణంతో కేంద్ర ప్రభుత్వం నర్సీపట్నం మున్సిపాలిటీలోని అమృత్ పథకంలో చేర్చలేదని, ఫలితంగా ప్రపంచబ్యాంకు నిధులతో చేపట్టవలసిన భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ ప్రాజెక్టు పనులు మూడేళ్ల నుంచి ప్రారంభం కాలేదని విజయ్ వివరించారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం, పారిశుధ్య సిబ్బంది కొరత వల్ల దోమలు, ఈగల బెడద అధికంగా వుందని, వీటివల్ల ప్రజలు మలేరియా, మెదడు వాపు, టైఫాయిడ్, అతిసార వంటివాటిబారిన పడుతున్నారని చెప్పారు. నర్సీపట్నంలో అధికమవుతున్న నీటి కాలుష్య సంబంధ వ్యాధులు, దోమలు, ఈగల కారణంగా ప్రబలుతున్న అంటువ్యాధులకు సంబంధించి ప్రాంతీయ ఆస్పత్రి, వైద్య ఆరోగ్య శాఖ నుంచి సేకరించిన గణాంకాల వివరాలను ప్రపంచ బ్యాంకు అధికారులకు అందజేశారు. అటు నగరాలు, ఇటు పల్లెలకు ప్రభుత్వ నిధులు బాగానే అందుతున్నాయని, అయితే నర్సీపట్నం వంటి మధ్యస్థ పట్టణాలకు ప్రభుత్వ పథకాలు మంజూరు విషయంలో అనేక నిబంధనలు అడ్డంకిగా ఉన్నాయన్నారు. అందవల్ల నర్సీపట్నం మున్సిపాలిటీకి భూగర్భ మురుగునీటి పారుదల పథకం మంజూరు చేయాలని విజయ్ కోరారు. దీనిపై ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు స్పందిస్తూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి తగిన అభ్యర్థన లేఖలు అందితే నర్సీపట్నానికి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పథకం కోసం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.




నర్సీపట్నం సమస్యల గురించి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరిస్తున్న విజయ్



# పెద్దేరుపై చిన్నచూపు

హామీలకే పరిమితమైన కుడికాలువ ఆధునికీకరణ

- మూడింట రెండు వంతుల ఆయకట్టుకు అందని నీరు
- కాలువ సిమెంట్ లైనింగ్ పనులకు రూ.37 కోట్లతో అధికారుల ప్రతిపాదనలు
- గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన జలవనరుల శాఖ మంత్రి
- ఎనిమిది నెలలు అయినా నిధులు మంజూరు చేయని వైనం
- కల సాకారం కోసం పుష్కరకాలంగా ఎదురుచూస్తున్న రైతులు



సిమెంట్ లైనింగ్ జరగని కుడి కాలువ

### ఎడమ కాలువకు రూ.6.6 కోట్లు

ఎడమ కాలువ ఆధునికీకరణ పనులకు మాత్రం ప్రభుత్వం కరుణ చూపింది. పూడికతీత, సిమెంట్ లైనింగ్, గట్ల పటిష్ఠం వంటి పనులకు రూ.6.6 కోట్లు విడుదల చేసింది. దీంతో ఎడమ కాలువ ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

**చోడవరం, జనవరి 3:** పెద్దేరు నదిపై మాడుగుల మండలం రావిపాలెం వద్ద పదేళ్ల క్రితం సాగునీటి జలాశయాన్ని నిర్మించారు. ఎడమ కాలువ ద్వారా మాడుగుల మండలంలో సుమారు ఏడు వేల ఎకరాలకు, కుడి కాలువ ద్వారా మాడుగుల, రావికమతం, బుచ్చెయ్యపేట, చోడవరం మండలాల్లో దాదాపు 13 వేల ఎకరాలకు నీరందించాలన్నది లక్ష్యం. కుడి కాలువ మొత్తం పొడవు 29 కిలోమీటర్లు. ఒక్క కిలోమీటరు కూడా సిమెంట్ లైనింగ్ పనులు చేయలేదు. కాలువ చివర వరకు తవ్వకం పోవడం, ఆధునికీకరణ పనులు చేపట్టకపోవడం, పూడిక పేరుకుపోవడంతో నాలుగు వేల ఎకరాలకు మించి నీరు అందని పరిస్థితి నెలకొంది. వాస్తవంగా జలాశయంలో ఖరీఫ్‌తోపాటు రబీకి కూడా సరఫరా చేయడానికి అవసరమైనమేర నీటి నిల్వలు వుంటాయి.

ఆధునికీకరణ పనులు చేయకపోవడంతో నీరు వృథా అవుతున్నది. గత 11 సంవత్సరాలుగా ఇదే పరిస్థితి. సాగునీటి కోసం రైతాంగం అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేసి విసిగివేసారిపోయి, పెద్దేరు నీటిపై ఆశలు వదులుకున్నారు. యధావిధిగా వర్షంపైనే ఆధారపడి పంటలు సాగు చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి రంగానికి అధిక ప్రాధాన్యం ఇస్తుండడంతో రెండేళ్లక్రితం చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్‌రాజు కాలువ ఆధునికీకరణ పనులకు సంబంధించి రూ.37 కోట్లతో అధికారులు రూపొందించిన ప్రతిపాదనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. దీనిని పరిశీలించిన జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు.... పెద్దేరు కుడి కాలువ ఆధునికీకరణ పనులకు నిధులు మంజూరుకు సుముఖత వ్యక్తం చేశారు. తర్వాత గత మే నెలలో చోడవరం పర్యటన సందర్భంగా మంత్రి దేవినేని ఈ విషయాన్ని బహిరంగ సభలో కూడా ప్రకటించారు. దీంతో కుడికాలువ పరిధిలోని రైతులు ఎంతో సంతోషించారు. ఇది జరిగి ఎనిమిది నెలలు అవుతున్నది. ఇంతవరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. ఖరీఫ్ సీజన్ ముగిసింది. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణ, మరమ్మతు, ఆధునికీకరణ పనులు చేపట్టడానికి ఇదే సరైన సమయం. ఇప్పుడు పనులు ప్రారంభిస్తే వచ్చే ఖరీఫ్‌నాటికి పూర్తవుతాయి. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో మార్చి వరకు నిధులు విడుదల చేసే సూచనలు కనిపించడంలేదని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు. ఆ తరువాత అయినా నిధులు మంజూరు అవుతాయా అంటే.... చెప్పలేమని అంటున్నారు.



పూడిక పేరుకుపోయిన పెద్దేరు కుడి కాలువ

### సజీవంగానే ఆశలు....



పెద్దేరు కుడికాలువ నీరు బాగు చేస్తే మా పొలాలకు సాగునీరు పుష్కలంగా అందుతుంది. ప్రభుత్వం పనులు చేయిస్తుందని ఎంతోకాలంగా ఎదురు చూస్తున్నాం. నిధులు ఇవ్వనున్నట్టు చెప్పిందే తప్ప, మంజూరు మాత్రం చేయలేదు. పొలాకు నీరందకపోవడంతో పంటల సాగు దైవాదీనంగా మారింది. ప్రభుత్వం సాగునీటి రంగానికి ప్రాధాన్యం ఇస్తున్నందున పెద్దేరు కుడి కాలువ నుంచి ఎప్పటికైనా తమ భూములకు నీరందుతుందని ఆశిస్తున్నాం.

**- కోవెల నాగేశ్వరరావు,** చినఅప్పన్నపాలెం, బుచ్చెయ్యపేట

### పాలకుల నిర్లక్ష్యమే....



పెద్దేరు ప్రాజెక్టు నిర్మించి పుష్కరకాలమైంది. కుడి కాలువ ద్వారా మా భూములను నీరు వస్తుందని అప్పట్లో చెప్పారు. ఈ కాలంలో ముగ్గురు ముఖ్యమంత్రులు, రెండు ప్రభుత్వాలు మారాయి. కానీ ఒక్క ఏడాది కూడా నీరు రాలేదు. పాలకులు పట్టించుకోనందునే ఈ దుస్థితి. పెద్దేరు నీరు వస్తుందన్న ఆశలు లేవు.

**- నేమాల సూరిబాబు,** మేడివాడ, రావికమతం


# పిట్టగెడ్డ కొండపై పికెట్

- రంగురాళ్ల తవ్వకాల నిరోధానికి గట్టి బందోబస్తు
- దిగువ నుంచి కొండపైకి బీట్ మార్పు
- వంతుల వారీగా సిబ్బందికి డ్యూటీలు

విలువైన రంగురాళ్ల నిక్షేపాలు ఉన్న పిట్టగెడ్డ కొండపై అక్రమ తవ్వకాల నిరోధానికి అటవీ శాఖ పటిష్ట చర్యలు చేపట్టింది. కొండ దిగువన ఉన్న బీట్‌ను కొండపైకి మార్చారు. రంగురాళ్ల తవ్వకాలు జరగడానికి అవకాశం వున్న ప్రదేశం వద్ద ప్రత్యేకంగా బీట్ ఏర్పాటు చేశారు. పిట్టగెడ్డ వద్ద ఇప్పటి వరకు విధులు నిర్వహించిన బీట్ సిబ్బందిని అక్కడ నుంచి మార్చి, ఇతర ప్రాంతాలకు పంపించారు. కొండపై షిఫ్ట్‌ల వారీగా బీట్ డ్యూటీలు వేస్తున్నారు.



కొండపై అటవీ శాఖ ఏర్పాటు చేసిన బీట్



పిట్టగెడ్డ కొండ

**చోడవరం, జనవరి 3:** చోడవరం అటవీ రేంజి పరిధిలోని మేడివాడ సెక్షన్‌లో మాడుగుల మండలం జాలంపల్లి కూటికొండలమ్మ తల్లి కొండ సమీపంలో పిట్టగెడ్డపై రంగురాళ్ల క్వారీ ఉంది. విలువైన రంగురాళ్ల నిక్షేపాలు వుండడంతో రంగురాళ్ల వ్యాపారులు చాలా కాలంగా తవ్వకాలు సాగిస్తూ, కోట్ల రూపాయల విలువైన సంపదను కొల్లగొట్టారు. ఈ విషయాన్ని ఆలస్యంగా తెలుసుకున్న అధికారుల.... రంగురాళ్ల సొరంగాన్ని సిమెంటు కాంక్రీటుతో మూసివేయడంతో కొంతకాలంగా తవ్వకాలు తగ్గిపోయాయి. అయినప్పటికీ ఇక్కడ అత్యంత విలువైన రంగురాళ్లు ఉండడంతో బడా వ్యాపారులు అడపాదడపా దొంగచాటుగా తవ్వకాలు సాగిస్తున్నారు. కొన్నిసార్లు అటవీ శాఖ అధికారుల కళ్లుగప్పి, మరికొన్నిసార్లు అటవీ శాఖ సిబ్బందికి ముడుపులు ఇచ్చి తవ్వకాలు జరుపుతున్నారు. ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి రావడంతో పిట్టగెడ్డ వద్ద ప్రత్యేకంగా బీట్‌ను ఏర్పాటు చేశారు. అయితే బీటు సిబ్బందిని కూడా రంగురాళ్ల వ్యాపారులు 'మేనేజ్' చేయడంతో కొండపై రంగురాళ్ల తవ్వకాలు మళ్లీ మొదలయ్యాయి. ఏటా సంక్రాంతి సమయంలో పోలీసులు, అటవీ ఉద్యోగులు పండుగ సంబరాల్లో ఉండడంతో దీనిని అవకాశంగా తీసుకుని రంగురాళ్ల వ్యాపారులు మూడు నాలుగు రోజులపాటు భారీ ఎత్తున తవ్వకాలు నిర్వహిస్తున్నారు. ఈసారి సంక్రాంతికి వారి పప్పులు ఉడికేలా లేవు. అటవీశాఖ అధికారులు పిట్టగెడ్డ కొండలో రంగురాళ్ల తవ్వకాల నిరోధానికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. కొండ పై పికెట్ ఏర్పాటుచేయడంతోపాటు, రాత్రి సమయంలో తనిఖీలు నిర్వహిస్తున్నారు.



కొండపైకి వెళుతున్న అటవీ సిబ్బంది

### కొండపైనే బీటు

పిట్టగెడ్డ కొండకు రక్షణగా ఉండే సిబ్బంది ఇప్పటి వరకు కొండ దిగువనే ఉండేవారు. అయితే స్థానిక అటవీశాఖ రేంజి అధికారి బి.రాంనరేష్, కొండ దిగువన ఉన్న బీట్‌ను కొండపైకి మార్పించారు. రంగురాళ్ల తవ్వకాలు జరిగే ఎత్తైన ప్రదేశం వద్ద ప్రత్యేకంగా బీట్ ఏర్పాటు చేశారు. పిట్టగెడ్డ వద్ద ఇప్పటి వరకు విధులు నిర్వహించిన బీట్ సిబ్బందిని అక్కడ నుంచి మార్చి, ఇతర ప్రాంతాలకు పంపించారు. కొండపై షిఫ్ట్‌ల వారీగా బీట్ డ్యూటీలు వేస్తున్నారు. రాత్రివేళల్లో సైతం కొండపై పరిశీలన జరిపేందుకు టార్చిలైట్లు, ఛార్జింగ్ లైట్లు సమకూర్చారు. రంగురాళ్ల వ్యాపారుల ప్రలోభాలకు అవకాశం లేకుండా సిబ్బందిని వారం వారం మారుస్తున్నారు.

### తవ్వకాలు జరిపితే కేసులు



పిట్టగెడ్డపై ఎట్టి పరిస్థితుల్లో రంగురాళ్ల తవ్వకాలు జరిగేందుకు అవకాశం లేకుండా చర్యలు చేపట్టాం. పండగ సమయంలో కూడా తవ్వకాలకు ఆస్కారం లేకుండా బందోబస్తు ఏర్పాటు చేశాం. తవ్వకాలు సాగించిన ఇద్దరిపై ఇప్పటికే కేసులు నమోదు చేసి అరెస్టు చేయించాం. ఎవరైనా రంగురాళ్ల తవ్వకాలకు పాల్పడితే కేసులు నమోదు చేయడంతోపాటు, వారికి సహకరించే అటవీ శాఖ సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటాం.

**- బి.రాంనరేష్,** అటవీశాఖ రేంజి అధికారి, చోడవరం

## సంక్షిప్తం



విశాఖలో చికిత్స పొందుతున్న ఈశ్వరరావు

## ఆటో, బైక్ ఢీకొని ముగ్గురికి గాయాలు

**గొంప(రావికమతం), జనవరి 3:** మండలంలో గొంప సమీపాన బుధవారం ఆటో, బైక్ ఢీకొన్న సంఘటనలో ముగ్గురు గాయపడ్డారు. బుచ్చెయ్యపేట మండలం గొర్లెపాలెం గ్రామానికి చెందిన అదికార రాము (41) రావికమతం మండలం తట్టబందకు చెందిన శింబోతు ఈశ్వరరావులు బైక్‌పై గొంప నుంచి తిరిగి వస్తుండగా జాజమ్మ మదుము వద్ద ఎదురుగా వచ్చిన ఆటో ఢీకొంది. దీంతో బైక్‌పై ఉన్న అధికార రాము, ఈశ్వరరావులకు తీవ్ర గాయాలయ్యాయి. ఆటో డ్రైవర్ శ్రీను కూడా గాయపడ్డాడు. గాయపడిన వీరిని స్థానికులు ఆటోలో అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించారు. ఈశ్వరరావుకు మెరుగైన చికిత్స కోసం వైద్యుల సూచన మేరకు విశాఖ తరలించారు. మిగిలిన ఇద్దరు అనకాపల్లిలో చికిత్స పొందుతున్నారు. సమాచారం తెలుసుకున్న రావికమతం ఏఎస్ఐ ఖాళీషా సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ ఖాళీషా చెప్పారు.

## వేధింపుల భర్తకు జైలు

**కె.కోటపాడు, జనవరి3:** మండలంలోని గొట్లాం గ్రామంలో అదనపు కట్నం కోసం భార్యను వేధించిన నేరారోపణ రుజువు కావడంతో కొండబాబుకు ఆరు నెలల జైలు శిక్ష విధిస్తూ చోడవరం కోర్టు న్యాయమూర్తి తీర్పు ఇచ్చారని స్థానిక ఎస్ఐ ఎం.వి.రమణ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామానికి చెందిన సబి రూపవతి భర్త కొండబాబు అదనపు కట్నం కోసం వేధించేవాడని 2013లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కేసుకు సంబంధించి బుధవారం తీర్పు వెలువడిందన్నారు. ముద్దాయిని విశాఖపట్నం సెంట్రల్ జైలుకు తరలించామని ఎస్ఐ తెలిపారు.

## లారీ డ్రైవర్‌కు మూడు రోజుల జైలు

**అనకాపల్లి టౌన్, జనవరి 3 :** మద్యం సేవించి లారీ నడుపుతున్న డ్రైవర్‌కు స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు న్యాయమూర్తి ఎస్.వి.రమణగుప్తా మూడు రోజులు జైలు శిక్ష, వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తూ బుధవారం తీర్పు చెప్పారని ట్రాఫిక్ సీఐ కె. శ్రీనివాసరావు తెలిపారు. నెల్లూరుకు చెందిన ఎస్.కె. సర్దార్ అనే డ్రైవర్ మంగళవారం రాత్రి జాతీయ రహదారిలో నిర్వహించిన తనిఖీల్లో మద్యం సేవించి ఉన్నట్లు నిర్ధారణ కావడంతో కేసు నమోదు చేశామన్నారు. బుధవారం కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి తీర్పు చెప్పారన్నారు.

# ఇద్దరు యువకుల దుర్మరణం

**నాతవరం, జనవరి 3 :** మండలంలోని మర్రిపాలెం వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. మృతుల బంధువుల కథనం ప్రకారం మర్రిపాలెం పంచాయతీ కొత్తయల్లవరం గ్రామానికి చెందిన చీడిపల్లి రామకృష్ణ (20), చీడిపల్లి స్వామి (19) పెద్దనాన్న, చిన్నాన పిల్లలు. వీరిద్దరు కొత్తయల్లవరం నుంచి తాండవ జంక్షన్‌కు ద్విచక్ర వాహనంపై వెళ్లారు. మార్గమధ్యలో మర్రిపాలెం వద్ద టెలిఫోన్ స్తంభానికి ద్విచక్ర వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో రామకృష్ణ అక్కడికక్కడే మృతి చెందగా, తీవ్రంగా గాయపడిన స్వామిని నర్సీపట్నం ఏరియా ఆస్పత్రిలో చేర్పించారు. స్వామి చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. వీరిద్దరి మృతితో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. దీంతో కొత్తయల్లవరం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.



రామకృష్ణ



స్వామి

# విద్యుదాఘాతంతో వార్డు మెంబర్ మృతి

- ప్రమాదానికి లైన్‌మేన్ సురేష్ కారణమని గ్రామస్థుల ఆగ్రహం
- అనకాపల్లి ఆస్పత్రిలో చెరకాం గ్రామస్థుల వాగ్వాదం, అద్దాల ధ్వంసం
- పోలీసుల అదుపులో సురేష్

**ఉప్పవరం (అచ్యుతాపురం)/కశింకోట/అనకాపల్లి టౌన్, జనవరి 3 :** మండలంలోని ఉప్పవరం గ్రామంలో బుధవారం విద్యుదాఘాతంతో కశింకోట మండలం చెరకాం గ్రామానికి చెందిన వార్డు మెంబర్ పంతాడ అక్కునాయుడు (35) మృతి చెందాడు. విద్యుత్ పనులు చేసే కాంట్రాక్టర్ వద్ద అక్కునాయుడు కూలిగా పనిచేస్తున్నాడు. చెరకాం నుంచి 20 మంది ఈ ప్రాంతంలో విద్యుత్ పనులు చేయడానికి వచ్చారు. ఇందులో భాగంగా ఉప్పవరంలో పాత విద్యుత్ స్తంభం స్థానంలో కొత్త స్తంభం వేశారు. విద్యుత్ సరఫరా నిలిపి వేశామని లైన్‌మేన్ చెప్పడంతో విద్యుత్ స్తంభం ఎక్కిన అక్కునాయుడు వైర్లు బిగించే ప్రయత్నంలో షాక్ కొట్టింది. దీంతో విద్యుత్ స్తంభంపై నుంచి కిందకు పడిన ఆయనకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన అక్కునాయుడును అనకాపల్లి ఆస్పత్రికి తీసుకు వెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతి చెందిన అక్కునాయుడుకు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. ఆయన మృతితో చెరకాం గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

అనకాపల్లి ఎన్టీఆర్ వైద్యాలయంలో కశింకోట మండలం చెరకాం గ్రామానికి చెందిన అక్కునాయుడు మృతికి విద్యుత్ లైన్‌మేన్ సురేష్‌ల కారణమని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ వాగ్వాదానికి దిగారు. అప్పటికే



వైద్యాలయం సెక్యూరిటీ సిబ్బంది లోపల గొడవలు పడవద్దని బయటకు వెళ్లిపోవాలని సూచించినా ప్రయోజనం లేకపోయింది. దీంతో సురేష్ వారి నుంచి రక్షించుకునేందుకు ఎమర్జెన్సీ వార్డులోని రోగులకు వైద్యం అందించే గదిలోకి పారిపోయాడు. ఇది గమనించిన గ్రామస్థులంతా ఒక్కసారిగా వెళ్లడంతో అత్యవసర రోగుల గది అద్దాలు ధ్వంసమయ్యాయి. ఈ మేరకు డ్యూటీలో ఉన్న వైద్యులు వైద్యులు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పట్టణ పోలీసులు కూడా విషయం తెలుసుకొని రాద్ధాంతం జరగకుండా సురేష్‌ను అదుపులోకి తీసుకొని పోలీసుస్టేషన్‌కు తీసుకువెళ్లారు. పోలీసులు విచారణ చేస్తున్నారు.

# ఆధార్ కేంద్రాల్లో దరఖాస్తులు సమగ్ర పరిశీలన

- ఎస్డీసీ రాజేశ్వరి

నర్సీపట్నం, జనవరి 3 : జిల్లాలో బోగస్ ఆధార్‌కార్డులు జారీ అయ్యాయంటూ వచ్చిన ఫిర్యాదులకు సంబంధించి సమగ్ర విచారణ జరుపుతున్నామని కేఆర్ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాజేశ్వరి తెలిపారు. బుధవారం రాత్రి ఆమె ఇక్కడ మాట్లాడుతూ వృద్ధాప్య పించన్ల కోసం దరఖాస్తుదారులు వారి వయస్సును మార్చినట్టుగా వచ్చిన ఆరోపణలకు సంబంధించి జిల్లాలో గల ప్రభుత్వ ఆధార్ కేంద్రాల్లో ఉన్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామన్నారు. నర్సీపట్నంలోని ఆధార్ కేంద్రంతో పాటు శారదానగర్‌లో గల మీ-సేవా కేంద్రాన్ని, ఆంధ్రాబ్యాంకులో గల ఆధార్ కేంద్రాన్ని తనిఖీ చేశామన్నారు. అయితే యూఐఏడీ అధికారుల సహకారం లేకుండా ఈ అంశంపై పూర్తి విచారణ సాధ్యం కాదన్నారు. ఆధార్‌కార్డుల జారీకి సంబంధించి కేంద్రాల ద్వారా అప్‌లోడ్ చేసిన సమాచారాన్ని యూఐఏడీ అధికారులు ఎవరికి ఇచ్చే అవకాశం లేదన్నారు. సుప్రీంకోర్టు కోరినప్పటికీ వారు సమాచారం ఇవ్వలేదన్నారు. దాంతో తమ పరిధిలో గల ఆధార్ కేంద్రాల్లో ఉన్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని నిర్ణయించామన్నారు. అయితే దరఖాస్తుదారులు ఇచ్చిన ధృవపత్రాలు వాస్తవమా కాదా అనేది నిర్ధారించడం కష్టమన్నారు. కొంతమంది ప్రైవేటు వ్యక్తుల వద్ద ఆధార్ సాఫ్ట్‌వేర్ ఉన్న విషయం వాస్తవమేనని అయితే వారెవరనేది తమ వద్ద కూడా సమాచారం లేదన్నారు. నర్సీపట్నం ఆంధ్రా బ్యాంకులో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన విషయం తమకు కూడా తెలియదన్నారు. ఎవరి అనుమతితో ఈ కేంద్రం ఏర్పాటైందనేది పరిశీలిస్తున్నామన్నారు. పింఛన్ల కోసం ఆధార్‌కార్డుల్లో వయస్సు తారుమారు చేశారన్న విషయం వెనువెంటనే నిర్ధారించడం కష్టమని ఎస్డీసీ రాజేశ్వరి అన్నారు. ఆమెతోపాటు మీ-సేవా కేంద్రాల విభాగం జిల్లా మేనేజర్ అశోక్, సీఎంఎస్ జిల్లా మేనేజర్ రాజు, ఏపీ ఆన్‌లైన్ జిల్లా ఇన్‌చార్జి సత్యనారాయణ తదితరులు తనిఖీల్లో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాజేశ్వరి

## బోగస్ కార్డుల జారీపై చర్యలు

- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.ఎస్.ఎన్.మూర్తి డిమాండ్



**నర్సీపట్నం, జనవరి 3:** జిల్లాలో బోగస్ ఆధార్ కార్డులు జారీకి సంబంధించి ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణమూర్తి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతీ పథకానికి ఆధార్ అనుసంధానం తప్పదంటున్న తరుణంలో ఆధార్ సాఫ్ట్‌వేర్ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లడం ప్రమాదకరమన్నారు. రెండు వేల రూపాయలు తీసుకుని బోగస్ ఆధార్‌కార్డులు జారీచేస్తున్న వారిపై చట్టపరంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పథకాలు అన్నింటికీ ఆధార్‌కార్డును ప్రామాణికంగా పరిగణిస్తున్న తరుణంలో ఆధార్‌కార్డుల భద్రతపై ముప్పు ఏర్పడటం ప్రమాదకరమన్నారు. జన్మభూమిలో పెన్షన్‌లు, ఇతర పథకాలు పొందేందుకు అధికార పార్టీ నాయకులే ఎక్కువగా అడ్డదారులు తొక్కుతున్నారన్నారు. ప్రభుత్వ పథకాలు, నిధులు అన్నింటినీ పచ్చచొక్కాలు వేసుకున్న వారికి మాత్రమే దక్కే విధంగా అధికార పార్టీకి చెందిన దిగువస్థాయి ప్రజాప్రతినిధులు ప్రయత్నిస్తున్నారన్నారు.

రాజ్యాంగబద్ధంగా ఎన్నుకున్న సర్పంచ్‌లతో గ్రామసభలు నిర్వహించి అర్హులను ఎంపిక చేయకుండా జన్మభూమి కమిటీలు, సాధికార మిత్రలు అంటూ ఏకపక్షంగా దోపిడీ కొనసాగిస్తున్నారన్నారు. ఆధార్‌కార్డుల్లో వయస్సులు తారుమారు చేయడం కేవలం అధికార పార్టీ నాయకులు అండదండలతోనే జరుగుతుందన్నారు. జన్మభూమి కమిటీలు రద్దుచేసేంత వరకూ రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి సీపీఐ సిద్ధమవుతుందని సత్యనారాయణమూర్తి అన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల పార్టీ మహాసభలు ఫిబ్రవరి 19 నుంచి 22 వరకూ జరుగుతాయన్నారు. కడపలో ఏప్రిల్ 8,9,10 తేదీల్లో రాష్ట్ర మహాసభలు, ఏప్రిల్ 25 నుంచి 29 వరకు కేరళలోని కొల్లాంలో జాతీయ మహాసభలు జరగనున్నవని జె.వి.సత్యనారాయణమూర్తి తెలిపారు.

## యువతి ఆత్మహత్యాయత్నం

**అనకాపల్లిటౌన్, జనవరి 3:** స్థానిక గవరపాలెం ప్రాంతానికి చెందిన హేమ అనే యువతి బుధవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. కర్రివారివీధికి చెందిన హేమ బొద్దింకల నివారణ మందును డ్రింకులో వేసుకొని తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు పట్టణ పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు చెప్పారు.

# రూ.నాలుగు కోట్లతో చిట్స్ నిర్వాహకుడి పరారీ


- అధిక వడ్డీ ఆశ చూపి భారీగా డిపాజిట్లు సేకరణ

**విశాఖపట్నం, జనవరి 3 :** ఖాతాదారులను బురిడీకొట్టి రూ.4 కోట్లతో ఓ చిట్స్ నిర్వాహకుడు కుటుంబ సభ్యులతో పరారయ్యాడు. దీంతో బాధితులు బుధవారం రాత్రి ఎయిర్‌పోర్టు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలిలా ఉన్నాయి.

నగరంలోని గోపాలపట్నం సమీపంలో బుచ్చిరాజుపాలేనికి చెందిన కొట్యాడ దేముడు కుటుంబ సభ్యులతో కలిసి పదేళ్లుగా నివసిస్తున్నాడు. ఆరేళ్ల కిందట చిట్స్ వ్యాపారం నిర్వహించడం మొదలు పెట్టాడు. పది గ్రూపులుగా చిట్స్ నిర్వహిచి ఒక్కో గ్రూపులో సుమారు 20 మంది చొప్పున చిట్స్‌ను కట్టించేవాడు. అంతేకాకుండా అధిక వడ్డీల ఆశ చూపి పలువురి నుంచి రూ.లక్షలాది రూపాయలు డిపాజిట్ల రూపంలో సేకరించారు. కొన్ని నెలలుగా చిట్స్ పాడిన వారికి డబ్బులు చెల్లించకుండా తిరుగుతున్నాడు. దీంతో తమ డబ్బులు ఇవ్వాలంటూ చిట్స్ కట్టిన వారు గట్టిగా అడిగారు. ఈ నేపథ్యంలో గత నెల 24న కుటుంబ సభ్యులతో కలిసి పరారయ్యాడు. అతడి ఆచూకీ కోసం చిట్స్ సభ్యులు పలు ప్రాంతాల్లో గాలించారు. అయినప్పటికీ ఫలితం లేకపోవడంతో తాము మోసపోయామని గ్రహించి ఎయిర్‌పోర్టు పోలీసులకు ఆశ్రయించారు. బాధితురాలు దాసరి జగదీశ్వరితో పాటు మరో పదిమంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. దేముడు సుమారు రూ.నాలుగు కోట్లతో పరారైనట్లు వీరు ఫిర్యాదులో పేర్కొన్నారు. సీఐ ఎన్వీ ప్రభాకర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.



చిట్స్ నిర్వాహకుడు దేముడు(ఫైల్‌ఫోటో).


నాటకంలోని ఒక సన్నివేశం

## భళా పాతాళ భైరవి

**అలరించిన సురభి నాటక ప్రదర్శన**

**మునగపాక, జనవరి 3 :** సురభి నాటకోత్సవంలో భాగంగా బుధవారం మునగపాకలో జై పాతాళ భైరవి నాటకాన్ని ప్రదర్శించారు. మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ 61వ జన్మదినం సందర్భంగా జరుగుతున్న సురభి నాటకోత్సవాల్లో భాగంగా రెండో రోజున ఈ నాటకం ప్రదర్శించారు. ఉజ్జాయిని నగరంలో రాకుమార్తె ఉద్యానవనంలో సంచరిస్తుండగా తోట మాలి కుమారుడు తోటరాముడు చూడటం జరుగుతుంది. దీంతో వీరు ఇరువురు ప్రేమలో పడతారు. ఇదే సమయంలో నేపాల మాంత్రికుడు శక్తుల కోసం హోమం చేస్తాడు. ఆ సమయంలో కాళికాదేవి ప్రత్యక్షమై పాతాళభైరవిని వశపరుచుకుంటే సర్వ శక్తులు సిద్ధిస్తాయని చెబుతుంది. అయితే దీనికి గాను ఒక వీరాధివీరుడైన యువకున్ని అమ్మవారికి బలి ఇవ్వాలని చెబుతుంది. దీంతో తోటరాముడిని బలి ఇవ్వడం కోసం నేపాల్ మాంత్రికుడు ప్రయత్నిస్తాడు. దీనికి ముందుగా తోటరాముడు రాకుమార్తెను ప్రేమించాడని రాజుకు తెలిసి తోటరాముడిని చెరశాలలో బంధిస్తాడు. చెరశాల నుంచి యువరాణి తోటరాముడిని బయటకు తప్పిస్తుంది. బయటకు వచ్చిన తోటరాముడు నేపాల మాంత్రికుడిని గృహలోకి ప్రవేశిస్తాడు. అక్కడ తోటరాముడిని మాంత్రికుడు పాతాళ భైరవికి బలి ఇచ్చే సందర్భంలో తెలివిగా వ్యవహరించి మాంత్రికుడినే పాతాళభైరవికి బలి ఇస్తాడు. దీంతో సర్వశక్తులు తోటరాముడి వశమవుతాయి. సర్వశక్తివంతుడైన తోటరాముడికి యువరాణిని ఇచ్చి రాజు పెళ్లి చేయడంతో కథ సుఖాంతమవుతుంది. ఈ నాటకంలో యువరాణి ఉద్యానవనంలో సంచరించే దృశ్యాలు, పాతాళభైరవి గృహ, ఆ గృహలో జరిగే విన్యాసాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. దూరప్రాంతాల నుంచి కూడా సురభి నాటకాలను చూసేందుకు ప్రజలు తరలివచ్చారు.

## 'హిందూ ధర్మాన్ని దెబ్బ తీసేందుకు కుట్ర'

**విశాఖపట్నం, జనవరి 3 :** విజయవాడలో దుర్గ గుడిలో తాంత్రిక పూజలు అంటూ ప్రచారం హిందూ ధర్మాన్ని దెబ్బతీయడంలో భాగమని హిందూ ధర్మ రక్షా సమితి ప్రతినిధి శ్రీరామ్ తురగా పేర్కొన్నారు. బీజేపీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ హిందూ ధర్మంపై ఇటీవల జరుగుతున్న అంతర్జాతీయ కుట్రలో భాగంగానే ఇది జరుగుతున్నదన్నారు. ఈ తాంత్రిక పూజల వ్యవహారంలో ముఖ్యమంత్రి కొడుకుపై ప్రతిపక్షాలు ఆరోపణలు చేయడంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి ప్రభుత్వం తమ చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు.

# శిథిలావస్థలో రావణాపల్లి మదుం

**వృథాగా పోతున్న సాగునీరు**


రావణాపల్లి రిజర్వాయర్ మదుం నుంచి నీటి లీకేజీలు


వృథాగా పోతున్న సాగు నీరు

**గొలుగొండ, జనవరి 3 :** రావణాపల్లి రిజర్వాయర్ మదుం శిథిలావస్థకు చేరడంతో సాగు నీరు వృథాగా పోతోందని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రబీకి వెయ్యి ఎకరాలకు సాగు నీరు అందించేందుకు సంబంధిత అధికార్లు, రిజర్వాయర్ ఛైర్మన్ లాలం చిన అప్పారావు పాలకవర్గ సభ్యులు తీర్మానించారు. కాగా మదుం మరమ్మతులకు గురవడంతో సాగు నీరు వృథాగా పోతుందని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరమ్మతులు చేపట్టాలని పాలకులను, అధికారులను రైతులు కోరుతున్నారు. దీనిపై జేఈఈ రవి కుమార్‌ను వివరణ కోరగా ఈ ఏడాది మదుం మరమ్మతులు చేపట్టేందుకు నిధులు మంజూరుకు ప్రభుత్వానికి నివేదిక అందించామన్నారు. నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతామని చెప్పారు.

ఇదిలా ఉండగా రావణాపల్లి రిజర్వాయర్‌లో ఈ ఏడాది వర్షాలు అధికంగా ఉండడంతో నీరు 358.5 నీటి మట్టం ఉంది. అయితే ఈ ఏడాది రిజర్వాయర్ గర్భంలో నీరు- చెట్టు పథకంలో రూ. 50 లక్షలు, ఎన్‌టీపీసీ ప్రోత్సాహ నిధులు రూ. 80లక్షల నిధులతో.. పూడిక తొలగించే పనులు చేపట్టారు. ఫలితంగా నీరు పుష్కలంగా చేరి రిజర్వాయర్ గర్భం కళకళలాడుతుంది. ఖరీఫ్‌లో సుమారు గొలుగొండ, నర్సీపట్నం మండలాల్లో 2700 ఎకరాలకు సాగు నీరు అందించారు. అయినప్పటికీ రిజర్వాయర్ మదుం శిథిలావస్థకు చేరడంతో సాగునీరు వృథా అవుతోంది. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించినట్లయితే సాగునీటి వృథాను అరికట్టడం సాధ్యమవుతుంది.

# స్వచ్ఛభారత్ బృందం పర్యటన

**● నర్సీపట్నంలో వివిధ ప్రాంతాల పరిశీలన**


ఇందిరామార్కెట్‌లో చేపలు, మాంసం బజార్‌ను పరిశీలిస్తున్న స్వచ్ఛభారత్ బృందం సభ్యులు

**నర్సీపట్నం టౌన్, జనవరి 3 :** స్వచ్ఛభారత్ క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇన్‌స్పెక్షన్ ఇంజనీర్ బృందం బుధవారం నర్సీపట్నం విచ్చేసింది. స్వచ్ఛమున్సిపాలిటీగా అవార్డు పొందేందుకు నర్సీపట్నం పురపాలక సంఘానికి అర్హత ఉందా? లేదా? అనే అంశాలను బృందం సభ్యులు క్రాంతి, నరేష్ పరిశీలించారు. వీరికి మున్సిపల్ వైస్‌ఛైర్మన్ సీహెచ్ సన్యాసిపాత్రుడు, కమిషనర్ సురేంద్ర, కౌన్సిలర్లు స్వాగతం పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ.. స్లమ్ ఏరియాలతో పాటు ప్రత్యేక ప్రాంతాలలోనూ, పాఠశాలల్లోనూ మరుగుదొడ్లు, వీధుల్లో ఏర్పాటు చేసిన సామూహిక మరుగుదొడ్లు, కమర్షియల్, రెసిడెన్షియల్ ప్రాంతాలను పరిశీలించి తుది నివేదికను కేంద్ర ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. అనంతరం వెంకునాయుడుపేటలోని తొలగిస్తున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి ఎందుకు పగలకొడుతున్నారో కారణం తెలుసుకున్నారు. అనంతరం అక్కడి నుంచి సమీపంలో ఉన్న కమర్షియల్ రెసిడెన్షియల్ ప్రాంతాలను, కొత్తవీధి పెద్ద చెరువును పరిశీలించారు. అక్కడ నుంచి పంటపొలాలకు సాగునీరు ఎలా అందుతుందనే విషయంపై రైతులతో మాట్లాడారు. అక్కడి నుంచి 26వవార్డులోని శివపురం పాఠశాలలో విద్యార్థుల మరుగుదొడ్డు, తాగునీటి సరఫరాను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మూడు 3వవార్డులోని సామూహిక మరుగుదొడ్లను పరిశీలించారు. జోగినాథునిపాలెం గ్రామానికి వెళ్లి బహిరంగ మల మూత్ర విసర్జన జరుగుతుందా లేదాని పరిశీలించారు. జయంతికాలనీ, బ్యాంకుకాలనీ, ఇందిరా మార్కెట్‌లో చేపలు బజార్, మాంసం విక్రయాలు, ప్రజా మరుగుదొడ్లను పరిశీలించారు. ఇందిరామార్కెట్‌లో పరిస్థితి అధ్వాన్నంగా ఉండటంపై అసహనం వ్యక్తం చేశారు. అక్కడ ప్రజా మరుగుదొడ్లను పరిశీలించారు. అనంతరం పట్టణంలోని దం పింగ్‌యార్డుతో పాటు ఆర్‌టీసీ కాంప్లెక్స్, శారదానగర్, కొత్తవీధి ప్రాంతాలను సాయంత్రం ఆరు గంటల వరకు పరిశీలించారు. వారి వెంట మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది సంతోష్, తదితరులున్నారు.

గత ఏడాది జూన్‌లోనూ, అంతకు ముందు ఏడాది నవంబర్‌లోనూ బృందం సభ్యులు వివరాలు సేకరించి వెళ్లారు. ఆ రెండుసార్లు క్లీన్ యు సర్టిఫికేట్ అవార్డు నర్సీపట్నం మున్సిపాలిటీకి దక్కింది.

# రేషన్ కోసం కార్డుదారుల ప్రదక్షిణలు

**ఎలమంచిలిలో సర్వర్ డౌన్ మూడు రోజులుగా అవస్థలు**




**ఎలమంచిలి జనవరి 3:** మూడు రోజులుగా రేషను డిపోల్లోని సర్వర్లు సక్రమంగా పనిచేయకపోవడంతో కార్డుదారులకు డిపోలు వద్ద నిరీక్షణ తప్పడం లేదు. రేషను డిపోలకు ఉదయం చేరుకున్న వారికి సాయంత్రమైతే కానీ పూర్తి స్థాయి లో అందరికీ సరుకులు అందక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

సర్వర్ సక్రమంగా పనిచేయక పోవడంతో రోజుకు 20 కార్డులకు మించి రేషను సరకులు పంపిణీ చేయలేని దుస్థితి నెలకొనడంతో ప్రజలు ప్రభుత్వ తీరును విమర్శిస్తున్నారు. సర్వర్లు సక్రమంగా పనిచేస్తున్న సమయంలో రోజుకు 100 మంది కార్డు దారులకు సరుకులు పంపిణీ చేసేవారు. కానీ ప్రస్తుతం మూడు రోజులుగా 8 వ నెంబరు డిపోలో 55 కార్డులకు మాత్రమే సరుకులు పంపిణీ చేశారంటే.. పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇంచుమించు పట్టణంలోని అన్ని రేషను డిపోలు వద్ద ఇదే పరిస్థితి ఎదురవుతోందని పలువురు వాపోతున్నారు. ప్రతి నెలా సర్వర్లు సక్రమంగా పనిచేయక పోవడం, కొందరి వేలి ముద్రలు పడకపోవడం వంటి పలు సమస్యలు కార్డుదారులకు చుక్కలు చూపుతున్నాయి. రేషను సరుకులు కావాలంటే తిరిగినా సరే అవస్థలు తప్పడం లేదని, డిపోల వద్ద పనులు మానుకుని కూర్చోవాల్సి వస్తుందని పలువురు వాపోతున్నారు. డిపోలోని రేషను సరుకులు చేతికి అందే వరకూ చెప్పలేని పరిస్థితి నెలకొంటోందని ప్రతి నెలా ఇదే దుస్థితి అయితే ఇంకెలా అని పలువురు అధికారుల తీరుపై మండి పడుతున్నారు. ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకోక పోవడం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

# జన్మభూమిలో జి.భీమవరానికి 15వ స్థానం

**● ముఖ్యమంత్రి వెల్లడి**

**కశింకోట, జనవరి2:** జన్మభూమి నిర్వహణలో విశాఖ జిల్లా కశింకోట మండలంలోని జి.భీమవరం గ్రామానికి 15వస్థానం దక్కింది. వీడియో కాన్ఫరెన్స్‌లో ఈవిషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వయంగా ప్రస్తావించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థులకు ఆటలపోటీలు, మహిళలకు ముగ్గులపోటీలు, మాఊరి వంట, వ్యాస రచన పోటీలు, ప్రతిజ్ఞ, అభ్యుదయ రైతులకు సత్కారం వంటి కార్యక్రమాలను నిర్వహించినందుకు గాను జి.భీమవరం గ్రామానికి 15వస్థానం కేటాయించారని తహసీల్దార్ కె.జ్ఞానవేణి చెప్పారు. ఈ నేపథ్యంలో అధికారులను అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అభినందించారు. రాష్ట్రంలో అనకాల్లి నియోజకవర్గంలోని జి.భీమవరం గ్రామానికి 15వస్థానం దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మరిన్ని మంచిఫలితాలు సాధించేవిధంగా అధికారులు, జన్మభూమికమిటీ సభ్యులు పనిచేయాలని సూచించారు.

# భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?

పాఠం-5

## భారతదేశ నదులు, నీటి వనరులు

### ఒక మార్కు ప్రశ్నలు

1. **భారత నదీ వ్యవస్థ ఏ అంశాలకు అనుగుణంగా రూపొందింది?**

జ: భారతదేశ నదీ వ్యవస్థ భౌతిక అంశాలకు అనుగుణంగా రూపొందింది. అవి 1)హిమాలయాలు, 2)ద్వీపకల్ప పీఠభూమి, 3)గంగా - సింధూ మైదానం.

2. **హిమాలయ నదులను జీవనదులని ఎందుకు పిలుస్తున్నారు?**

జ: హిమాలయ నదులు జీవనదులు, సంవత్సరమంతా వీటిలో నీరు ఉంటుంది. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీరు అందడం వల్ల వీటిని జీవనదులుగా పిలుస్తున్నారు.

3. **తుంగ భద్రానది పరివాహక ప్రాంతాన్ని ఎలా విభజిస్తారు?**

జ: తుంగభద్రానది పరివాహక ప్రాంతాన్ని మూడుగా విభజిస్తారు. 1)కర్ణాటకలోని ఎగువ, మధ్య పరివాహక ప్రాంతాలు, 2)ఆంధ్రప్రదేశ్‌లోని దిగువ పరివాహక ప్రాంతం.

4. **భూగర్భ జలాలకు సంబంధించిన చట్టాలు ఎందుకు ప్రస్తుత పరిస్థితులకు అనుకూలమైనవి కావు?**

జ: భూగర్భ జలాల వినియోగం నామమాత్రంగా ఉన్న రోజుల్లో సంబంధిత చట్టాలను రూపొందించారు. దాంతో అవి నేటి కాలానికి అనువుగా లేవు.

5. **'వాటర్ షెడ్' పదాన్ని వర్ణించండి.**

జ: ఒక ఎత్తయిన ప్రాంతంలో ఒక వైపు నీటి ప్రవాహాలు ఒక నదిలోనూ, మరో వైపు నీటి ప్రవాహాలు మరో నదిలోనూ కలిస్తే దానిని 'వాటర్ షెడ్' అని అంటారు. ఈ నీటిని భూమిలోనికి ఇంకేలా చేయడానికి చెట్లు నాటవచ్చు. లేదా చెరువులు లాంటివి తవ్వించవచ్చు. అలా చేయడాన్ని 'వాటర్ షెడ్ అభివృద్ధి పథకం' అని అంటారు.

### 2 మార్కుల ప్రశ్నలు

1. **హిమాలయ నదుల గూర్చి తెలపండి?**

జ: హిమాలయ నదులు మూడు ముఖ్యమైన వ్యవస్థల కిందకు వస్తాయి. అవి గంగ, సింధూ, బ్రహ్మపుత్ర నదులు. ఈ నదులు దాదాపు ఒకే ప్రాంతంలో కొన్ని కిలోమీటర్ల వ్యత్యాసంతో పుట్టి పర్వత శ్రేణుల వల్ల వేరు అయ్యాయి. అవి మొదట పర్వతాల ప్రధాన అక్షానికి సమాంతరంగా ప్రవహిస్తాయి. తరవాత ఒక్కసారిగా అవి దక్షిణానికి మలుపు తిరిగి ఎత్తయిన పర్వత శృంఖలాలను కోసుకుంటూ ఉత్తర భారత మైదానాలను చేరుకుంటాయి. ఈ క్రమంలో ఇవి లోతైన v ఆకారపు లోయలను ఏర్పరిచాయి. ఇది సింధు, బ్రహ్మపుత్ర నదుల్లో బాగా కనిపిస్తుంది.

2. **అవపాతం అంటే ఏమిటి?**

జ: అవపాతం అంటే వర్షం ఒక్కటే కాకుండా వడగళ్ళ, హిమం, పొగమంచు కూడా ఉంటాయి. అవపాతం అన్ని సంవత్సరాలు ఒకేలా కాకుండా ఏటా మారుతూ ఉంటుంది. అవపాతం సగటును పరిగణనలోకి తీసుకుంటారు.

3. **హివారే బజారులో నాలుగు ముఖ్యమైన నిషేధాలు ఏవి?**

జ: మహారాష్ట్రలో ఆదర్శ గ్రామ పథకాన్ని మొదలు పెట్టిన పుడు గ్రామాల ఎంపికకు కొన్ని షరతులు పెట్టారు. దీంట్లో ముఖ్యమైన నాలుగు నిషేధాలు ఉన్నాయి. 'రాలేగావ్ సిద్ధి' సాధించిన విజయంతో అవి ప్రఖ్యాతి గాంచాయి. అవి..చెట్లను నరకడం నిషేధం, పశువులను స్వేచ్ఛగా మేయడానికి వదలడం నిషేధం, మత్తు పానీయాల నిషేధం, అధిక సంతానం నిషేధం. అంతే కాకుండా ప్రజలు కొంత శ్రమదానం కూడా చెయ్యాలి. భూమిలేని పేదలకు దీని నుంచి మినహాయింపు ఉంది.


4. **పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జలవ్యవస్థను వర్గీకరించండి.**

జ: పుట్టుక ఆధారంగా మనదేశ నదీ జల వ్యవస్థను రెండుగా విభజించవచ్చు. అవి:1)హిమాలయ నదులు, 2)ద్వీపకల్ప నదులు. **హిమాలయ నదులు:** వీటిలో నీళ్ల ఉంటాయి. వర్షపాతం, కరుగుతున్న మంచుతో నీళ్ల అందడం వల్ల జీవనదులుగా పిలుస్తున్నారు. ఉదా: గంగా, సింధు, బ్రహ్మపుత్ర మొదలైనవి.

**ద్వీపకల్ప నదులు:** ద్వీకల్ప నదుల్లో సంవత్సరమంతా నీరు ఉండదు. ఇవి వర్షం మీద ఆధారపడి ఉంటాయి.

ఉదా: గోదావరి, కృష్ణా, కావేరి, మహానది మొదలైనవి

5. **పటాన్ని పరిశీలించి కింది ప్రశ్నలకు జవాబులు రాయండి?**



1. హిమాలయాల్లో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులేవి?
2. బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో ఏ పేరుతో పిలుస్తారు?
3. ద్వీపకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు ఏవి?
4. గంగానది ఏయే రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది?

**సమాధానాలు:**

1) గోమతి, గండక్, కోసి, ఘగ్గర్ మొదలైన ఉపనదులు
2) బ్రహ్మపుత్ర నదిని టిబెట్‌లో సాంగ్‌పో నది అని పిలుస్తారు
3) చంబల్, బేత్వా, ధమ్సా, సోన్ మొదలైనవి ద్వీపకల్ప పీఠభూమిలో పుట్టి గంగానదిలో కలిసే ఉపనదులు
4) గంగానది ఉత్తరాఖండ్, ఉత్తర ప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల ద్వారా ప్రవహిస్తోంది

### 4 మార్కుల ప్రశ్నలు

1. **మీ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. ఏయే కారణాల వల్ల ఇలా జరిగిందని నీవు భావిస్తున్నావు?**

జ: 1) భూగర్భ జలం ప్రధాన జలవనరుగా ఉన్నది
2) భూగర్భ జలాలు అక్కడికి చేరుకునే వాటి కంటే ఎక్కువ మొత్తంలో వాటిని తోడి వేస్తున్నారు.
3) పర్యవసానంగా ఎక్కువ లోతుకు బోరుబావులను తవ్వుతున్నారు
4) భూగర్భ జలాలను వ్యవసాయానికి ఎక్కువగా ఉపయోగిస్తున్నారు.
5) పారిశ్రామిక, గృహ అవసరాలకు కూడా భూగర్భ జలాలను ఎక్కువగా వినియోగిస్తున్నారు.
6) అడవుల నరికివేత వల్ల కూడా భూమిలోకి ఇంకే నీటి పరిమాణం తగ్గుతుంది.
7) ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కువగా భూమి మీద వదలడం వల్ల భూమిలోకి నీరు ఇంకే స్థాయి తగ్గి, భూగర్భ జల మట్టాలు తగ్గిపోతున్నాయి.
8) ఇంకుడు గుంతలను సరిగా వినియోగించకపోవడం మొదలైన కారణాల వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి.

పాఠం-6

## ప్రజలు

### ఒక మార్కు ప్రశ్నలు

1. **భారతదేశంలో జనగణనను ఎవరు నిర్వహిస్తారు?**

జ: సెన్సస్ ఆఫ్ ఇండియా అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ జనగణన, సేకరణ, నమోదు, విశ్లేషణ మొదలైన కార్యక్రమాలను నిర్వహిస్తుంది.

2. **భారతదేశ అక్షరాస్యత ఎంత?**

జ: భారతదేశ అక్షరాస్యత: 74.04%, పురుషుల అక్షరాస్యత:82.14%, స్త్రీల అక్షరాస్యత: 65.46%

3. **జనాభా మార్పును ప్రభావితం చేసే అంశాలు ఏవి?**

జ: 1)జననాలు 2)మరణాలు 3)వలసలు

4. **2011లో భారతదేశ జనాభా వృద్ధి శాతం ఎంత?**

జ: 2011లో భారతదేశ జనాభా వృద్ధిశాతం : 17.58%

5. **భారతదేశంలో అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం ఏది?**

జ: అత్యధిక జన సాంద్రత గల రాష్ట్రం - పశ్చిమ బెంగాల్(904)

6. **భారతదేశంలో అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం ఏది?**

జ: అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం - అరుణాచల్ ప్రదేశ్(13)

7. **ఆంధ్ర ప్రదేశ్‌లో అత్యధిక జన సాంద్రత గల జిల్లా ఏది?**

జ: ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక జనసాంద్రత గల జిల్లా - కృష్ణా(519)

8. **ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా ఏది?**

జ: ఆంధ్రప్రదేశ్‌లో అత్యల్ప జన సాంద్రతగల జిల్లా - వైఎస్ఆర్ కడప జిల్లా(188)

9. **జనాభా వృద్ధి శాతం అంటే ఏమిటి?**

జ: జనాభా వృద్ధి శాతం చాలా ముఖ్యమైన అంశం. దీనిని సంవత్సరానికి శాతంలో లెక్కగడతారు. ఉదాహరణకు సంవత్సరానికి 2% వృద్ధి అంటే అంతకు ముందు సంవత్సరంలో ఉన్న ప్రతి వంద మందికి ఇద్దరు చొప్పున జనాభా పెరిగిందన్నమాట. ఇది చక్రవడ్డీలాగా ఉంటుంది. దీనిని వార్షిక వృద్ధి శాతం అంటారు.

10. **లింగ నిష్పత్తిని ఎలా లెక్కిస్తారు?**

జ: ప్రతి 1000 మంది పురుష జనాభాకు ఉండే స్త్రీ జనాభా ఆధారంగా లింగ నిష్పత్తిని లెక్కిస్తారు.

11. **మనదేశంలో గత దశాబ్దకాలంలో మరణాల శాతం తగ్గడానికి గల ప్రధాన కారణమేమిటి?**

జ: 1.మెరుగైన వైద్య సేవలను ప్రజలకు అందించడం వల్ల
2.వైద్య విధానంలో ఆధునిక సౌకర్యాల వినియోగం వల్ల
3.విద్య, సైన్స్, సాంకేతిక పరిజ్ఞానం పెరిగి, ప్రజల జీవన ప్రమాణం మెరుగవడం వల్ల

### 2 మార్కుల ప్రశ్నలు

1. **దేశ జనాభాను వయసుల వారీగా వర్గీకరించి వివరించండి.**

జ: భారతదేశ జనాభాను ప్రధానంగా మూడు వయసుల వర్గాలుగా విభజించారు. అవి...
1) పిల్లలు(సాధారణంగా 15 సంవత్సరాల లోపువారు) సంరక్షణను కుటుంబం చూసుకుంటుంది.
2) పనిచేసే వయసు(15-59 సంవత్సరాలు) సాధారణంగా సమాజంలో పనిచేసే జనాభా ఇది. వీరు పునరుత్పత్తి వయసులో కూడా ఉంటారు.
3) వృద్ధులు(59 సంవత్సరాలు పైబడిన వారు) వృద్ధాప్యంలో మద్దతు కోసం ఈ వయసు తమ కుటుంబాలపై ఆధారపడి ఉంటారు.

2. **భారతదేశ జనసాంద్రత హెచ్చు తగ్గులకు కారణమేమిటి?**

జ: 2011లో భారతదేశ జన సాంద్రత చదరపు కిలోమీటరుకి 382 వ్యక్తులు. ఈ సాంద్రతలో తేడాలు పశ్చిమబెంగాల్‌లో 904 నుంచి అరుణాచల్ ప్రదేశ్‌లో 13 వరకు ఉన్నాయి. అస్సాం, ద్వీపకల్ప ప్రాంత అనేక రాష్ట్రాల్లో జనసాంద్రత ఒక మాదిరిగా ఉంది. భూభాగం కొండలు, రాళ్లతో ఉండటం, ఒక మోస్తరు సారం నేలలు ఈ ప్రాంతంలోని జనసాంద్రతను ప్రభావితం చేశాయి. ఉత్తర మైదానాలు, కేరళలో చదునైన మైదానాలు, సారవంతమైన నేలలు, అధిక వర్షపాతం ఫలితంగా అధిక నుంచి చాలా అధిక జనసాంద్రత ఉంది.

3. **కింది పేరాగ్రాఫ్‌ను చదివి ప్రశ్నకు సమాధానం ఇవ్వండి.**

జ: 'ఆడపిల్ల కంటే మగపిల్లవాడు పుట్టాలని కోరుకునే వారు ఎక్కువ అవుతున్నారు. ఫలితంగా 'లింగ వివక్ష' భారతదేశంలో ఇప్పట్లో పోయే సూచనలు కనిపించడం లేదు. మగపిల్లలకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు దాంతో మగపిల్లల్లో కంటే ఆడపిల్లల్లో మరణాల శాతం ఎక్కువగా ఉంది. అనేక కుటుంబాలు ఆడపిల్లలను భారంగా భావిస్తాయి. మహిళల పట్ల ఈ వివక్షను తగ్గించడానికి బలమైన శక్తిగా మహిళల చదువు ఉపయోగపడుతుంది".



కె.తులసిలక్ష్మి
సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయురాలు

ప్రశ్న: లింగ నిష్పత్తిలోని తేడాల కారణంగా సమాజంపై పడే ప్రభావాలను పేర్కొనండి?

జ: 1) ఆడపిల్లల సంఖ్య తగ్గిపోతుంది
2) మగ పిల్లలందరికీ వివాహాలు జరిగే అవకాశాలు భవిష్యత్తులో తగ్గుతాయి.
3) కుటుంబ వ్యవస్థ దెబ్బతింటుంది
4) లింగ వివక్ష సమాజంలో పెరుగుతోంది
5) సమాజంలో నేర స్వభావం పెరిగిపోతుంది.


### 4 మార్కుల ప్రశ్నలు

1. **భారతదేశ జనగణన గూర్చి వివరింపుము?**

జ: భారత దేశంలోని జనాభాకి సంబంధించిన సమాచారాన్ని 'సెన్సస్ ఆఫ్ ఇండియా' అందిస్తుంది. జనాభా అంతటికి సంబంధించిన సమాచారాన్ని పద్ధతి ప్రకారం సేకరించి, నమోదు చేయడాన్నే జనగణన అంటారు. పదేళ్లకు ఒకసారి భారతదేశంలోని ప్రజల సమాచారాన్ని సేకరిస్తారు. ఈ పని చేసే వాళ్లు ప్రతి ఊరు, పట్టణం, నగరంలోని ప్రతి ఇంటికి వెళ్లి అందులో ఉంటున్న వాళ్ల వివరాలు సేకరిస్తారు. ప్రజల వయసు, వృత్తి, ఇంటిరకం, చదువు, మతం వంటి అనేక వివరాలను జనగణన అందిస్తుంది. 'సెన్సస్ ఆఫ్ ఇండియా' అనే కేంద్ర ప్రభుత్వం సంస్థ ఈ సమాచార సేకరణ, నమోదులను నిర్వహిస్తుంది.

**భారతదేశంలో జనగణన:** భారతదేశంలో మొదటి జనగణన 1872లో జరిగింది. అయితే మొదటి సంపూర్ణ జనగణన 1881లో జరిగింది. అప్పటి నుంచి ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి క్రమం తప్పకుండా జనగణనను చేపడుతున్నారు. 2011లో భారతదేశ జనాభా 1, 21, 01,93,422. ఈ 121 కోట్ల జనాభాలో 62,37,24,248 మంది పురుషులు, 58,64,69,174 మంది స్త్రీలు ఉన్నారు.

2. **కింది గ్రాఫ్ ఆధారంగా ప్రశ్నలకు జవాబులు రాయండి.**




**ప్రశ్నలు**

1) లింగ నిష్పత్తిలో 1951 నుంచి నీవు ఎలాంటి మార్పులు గమనించావు?
2) ఏ సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది?
3) స్త్రీల సంఖ్య తగ్గడాన్ని నివారించడానికి ఏమి చేయాలి?
4) స్త్రీ, పురుష నిష్పత్తి అంటే ఏమిటి?

**జవాబులు:**

1) 1951 నుంచి 1971 వరకు స్త్రీ, పురుష నిష్పత్తి తగ్గుతూ వచ్చి, 1991 నుంచి క్రమేపీ పెరుగుతూ వచ్చింది.
2) 1991 సంవత్సరంలో స్త్రీల సంఖ్య తక్కువగా ఉంది.
3) ప్రకృతిలో స్త్రీ, పురుషులు సమానమే అనే భావనను ప్రచారం చేయాలి
4) జనాభాలో ప్రతి 1000 మంది పురుషులకు ఎంతమంది స్త్రీలు ఉన్నారో తెలియజేసే నిష్పత్తి స్త్రీ పురుష నిష్పత్తి.

# ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్ నూతన అధ్యక్షుడు?

## జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్

1. 2017కి గాను పురుషుల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?
ఎ) మాగ్నస్ కార్ల్‌సన్(నార్వే)
బి) వ్లాదిమర్ ఫెడోసివ్(రష్యా)
సి) విశ్వనాథన్ ఆనంద్(ఇండియా)
డి) అలెగ్జాండర్ గ్రిషుక్(రష్యా)

2. 2017కి గాను మహిళల విభాగంలో ప్రపంచ ర్యాపిడ్ చెస్ చాంపియన్‌షిప్ విజేత?
ఎ) జువెన్‌జున్(చైనా)
బి) జుడిత్ పోల్గర్(హంగేరి)
సి) సోఫియా పోల్గర్(హంగేరి)
డి) అనా ఉషెనినా(ఉక్రెయిన్)

3. 2017కి గాను 'రాయల్‌కప్' ఏషియన్ టూర్ టైటిల్ విజేత శివకపూర్. అతడు ఏ క్రీడకు సంబంధించిన వ్యక్తి?
ఎ) షూటింగ్ బి) బిలియర్డ్స్
సి) గోల్ఫ్ డి) జిమ్నాస్టిక్స్

4. గ్లోబ్ సాకర్ అవార్డ్స్-2017 ఉత్తమ సాకర్ ఆటగాడిగా ఎవరు ఎంపికయ్యారు?
ఎ) లియోనల్ మెస్సీ బి) క్రిస్టియనా రొనాల్డో
సి) నెయ్‌మార్(బ్రెజిల్) డి) ముల్లర్(జర్మనీ)

5. ఢిల్లీపై గెలుపొంది 2017-18 రంజీ ట్రోఫీ చాంపియన్‌గా నిలిచిన జట్టు?
ఎ) ముంబై బి) గుజరాత్
సి) తమిళనాడు డి) విదర్భ



6. 61వ జాతీయ షూటింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు ఆతిథ్యమిస్తున్న వేదిక?
ఎ) లుధియానా(పంజాబ్)
బి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
సి) బెంగళూరు(కర్ణాటక)
డి) తిరువనంతపురం(కేరళ)

7. రంజీ ట్రోఫీ ఫైనల్‌లో హ్యాట్రిక్ సాధించిన రెండో బౌలర్ రజనీష్ గుర్బానీ(విదర్భ). అయితే 1972-73లో ఈ ఘనత సాధించిన తొలి బౌలర్?
ఎ) కళ్యాణ సుందరం(తమిళనాడు)
బి) ఆర్.పి.సింగ్(ఉత్తరప్రదేశ్)
సి) అర్షద్ అయూబ్(హైదరాబాద్)
డి) జవగళ్ శ్రీనాథ్(కర్ణాటక)

8. క్రికెట్ చరిత్రలో తొలిసారిగా నాలుగు రోజుల టెస్ట్ మ్యాచ్‌ను ఏ రెండు దేశాల మధ్య నిర్వహించారు?
ఎ) ఆస్ట్రేలియా - న్యూజిలాండ్
బి) దక్షిణాఫ్రికా-జింబాబ్వే
సి) దక్షిణాఫ్రికా - న్యూజిలాండ్
డి) వెస్టిండీస్ - జింబాబ్వే

9. 2018 జనవరి 12-16 వరకు 22వ జాతీయ యువజన ఉత్సవాలు ఏ నగరం వేదికగా నిర్వహించనున్నారు?
ఎ) జైపూర్(రాజస్థాన్)
బి) రాయ్‌పూర్(ఛత్తీస్‌గఢ్)
సి) కాన్పూర్(ఉత్తరప్రదేశ్)
డి) మధురై(తమిళనాడు)

10. 2017 డిసెంబర్ 27-31 వరకు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) హైదరాబాద్(తెలంగాణ)
బి) గాంధీనగర్(గుజరాత్)
సి) కొచ్చి(కేరళ) డి) భువనేశ్వర్(ఒడిశా)

11. 2018 జనవరి 13-15 వరకు అంతర్జాతీయ తీపి పదార్థాల ఉత్సవాలకు ఆతిథ్యం ఇవ్వనున్న నగరం?
ఎ) కాకినాడ(ఆంధ్రప్రదేశ్)
బి) నాగ్‌పూర్(మహారాష్ట్ర)
సి) అమరావతి(ఆంధ్రప్రదేశ్)
డి) హైదరాబాద్(తెలంగాణ)

12. 78వ 'ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్-2017' సదస్సును ఎక్కడ నిర్వహించారు?
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) జాదవ్‌పూర్ యూనివర్సిటీ(కోల్‌కతా)
సి) షేర్-ఎ-కశ్మీర్ యూనివర్సిటీ(శ్రీనగర్)
డి) బర్కతుల్లా యూనివర్సిటీ(భోపాల్)

13. 2017 డిసెంబర్ 31న బహిరంగ మలవిసర్జన రహిత రాష్ట్రంగా దేన్ని ప్రకటించారు?
ఎ) మిజోరాం బి) ఒడిశా
సి) అరుణాచల్‌ప్రదేశ్ డి) బీహార్

14. కూరగాయలకు కనీస మద్దతు ధర ప్రకటించడం ద్వారా ఆ ప్రత్యేకత పొందిన తొలిరాష్ట్రంగా నిలిచింది?
ఎ) పంజాబ్ బి) హర్యానా
సి) నాగాలాండ్ డి) బీహార్

15. ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ కల్చరల్ రిలేషన్స్‌కు నూతన అధ్యక్షుడు?
ఎ) వినయ్ సహస్రబుద్ధే బి) లోకేశ్ చంద్ర
సి) ప్రతిష్ఠశర్మ డి) నజ్మాహెప్తుల్లా

16. కేంద్ర పునర్వినియోగ ఇంధన వనరుల శాఖ వివరాల ప్రకారం మునిసిపల్ వ్యర్థాల నుంచి తయారవుతున్న విద్యుత్ 65.75 మెగా వాట్స్. మొత్తం విద్యుత్‌లో ఎంత శాతం?
ఎ) 1.6% బి) 0.02% సి) 0.8% డి) 0.6%

17. 2018 మార్చిలో 105వ సైన్స్ కాంగ్రెస్ సమావేశానికి ఆతిథ్యమిస్తున్నది?
ఎ) ఉస్మానియా యూనివర్సిటీ(హైదరాబాద్)
బి) మణిపూర్ యూనివర్సిటీ(ఇంఫాల్)
సి) శ్రీవేంకటేశ్వర యూనివర్సిటీ(తిరుపతి)
డి) ఫిజికల్ రీసెర్చ్ లేబరేటరీ(అహ్మదాబాద్)

18. పాసింజర్ రైళ్లకు ఎప్పటిలోగా బయోటాయ్‌లెట్లను 100% అమర్చాలని కేంద్రం నిర్ణయించింది?
ఎ) 2018 డిసెంబర్ బి) 2019 మార్చి
సి) 2018 జూలై డి) 2022 మార్చి

19. 2017కి గాను PETA పర్సన్ ఆఫ్ ద ఇయర్'గా ఎంపికైన బాలీవుడ్ నటి అనుష్కశర్మ. PETA ను విస్తరించండి.
ఎ) పీపుల్ ఫర్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
బి) ప్రొటెక్షన్ ఎంటాంజిబుల్ యానిమల్స్
సి) ప్రిజర్వేషన్ అండ్ ఎథికల్ ట్రీట్‌మెంట్ ఆఫ్ యానిమల్స్
డి) పీపుల్ ఫర్ ఎమోషనల్ ట్రాకింగ్ ఆఫ్ యానిమల్స్

20. 2018 జనవరి 12న కార్టోశాట్-2 సహా 31 ఉపగ్రహ ప్రయోగాలకు ఇస్రో ఉపయోగిస్తున్న వాహక నౌక?
ఎ) PSLV-C36 బి) PSLV-C40
సి) PSLV-C342 డి) PSLV-C39

21. 2017 డిసెంబర్ 29న నిర్మలా సీతారామన్ 'సెంటర్ ఫర్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అపర్చునిటీస్ అండ్ లెర్నింగ్' కేంద్రాన్ని ఎక్కడ ప్రారంభించారు?
ఎ) మంగళూరు(కర్ణాటక)
బి) విశాఖపట్నం(ఆంధ్రప్రదేశ్)
సి) ట్యుటికొరిన్(తమిళనాడు)
డి) పనాజీ(గోవా)

22. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2018 సంవత్సరాన్ని ఏ విధంగా ప్రకటించింది?
ఎ) నవతేజ శిశు వికాస సంవత్సరం
బి) విద్యుదీకరణ సంవత్సరం
సి) రైతు సౌభాగ్య సంవత్సరం
డి) తెలుగు అభివృద్ధి సంవత్సరం

23. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కు గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో తొలి మూడు స్థానాలు పొందిన దేశాలు వరుసగా ...
ఎ) స్వీడన్, స్విట్జర్లాండ్, డెన్మార్క్
బి) ఐస్‌లాండ్, నార్వే, ఫిన్లాండ్
సి) స్వీడన్, స్విట్జర్లాండ్, ఫిన్లాండ్
డి) ఫిన్లాండ్, స్వీడన్, నార్వే

24. హిమాచల్‌ప్రదేశ్ నూతన ముఖ్యమంత్రి?
ఎ) జయప్రకాశ్ నడ్డా బి) ప్రేమ్‌కుమార్ ధుమాల్
సి) జైరామ్ ఠాకూర్ డి) సత్పాల్‌సింగ్ సాధి

25. జాతీయ ఇ-గవర్నెన్స్‌లో భాగంగా చేపట్టిన క్రిమినల్ ట్రాకింగ్ అండ్ నెట్‌వర్క్స్ సిస్టం ఆధారంగా 2018 జనవరి 1 నుంచి అన్ని పోలీస్ కార్యాలయాలను డిజిటలైజ్ చేసిన రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) గోవా సి) గుజరాత్ డి) ఒడిశా

26. 2017 డిసెంబర్ 27న రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ ఏ రాష్ట్రానికి చెందిన ఫైబర్ నెట్ ప్రాజెక్టును ప్రారంభించారు?
ఎ) మధ్యప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) బీహార్ డి) తెలంగాణ

27. 2018 జనవరి 1న తెలంగాణ పోలీస్‌శాఖ ప్రవేశపెట్టిన 'TSCOP' యాప్ ద్వారా ఎన్ని రకాల సేవలు అందుబాటులోకి రానున్నాయి?
ఎ) 100 బి) 63 సి) 44 డి) 54

28. సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని ఇటీవల ఏ రాష్ట్రంలో ఆరు నెలల పాటు పొడిగించారు?
ఎ) త్రిపుర బి) నాగాలాండ్
సి) మణిపూర్ డి) మేఘాలయ

29. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 700 మెగావాట్ల లక్ష్యంతో పాకిస్తాన్ ప్రభుత్వం 'ఆజాద్ పట్టాన్ జల విద్యుత్ కేంద్రం'ను ఏ నదిపై నిర్మిస్తోంది?
ఎ) సింధు నది బి) జీలం నది
సి) స్వాత్ నది డి) కుర్రం నది

30. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ 2017కి గాను వెలువరించిన 'శాంతి అనుకూల సూచి'లో భారత ర్యాంక్?
ఎ) 90 బి) 163
సి) 106 డి) 123



31. ఆంధ్రప్రదేశ్ నూతన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డిజిపి)?
ఎ) నండూరి సాంబశివరావు
బి) గౌతం సవాంగ్
సి) మాల కొండయ్య
డి) అరవిందరావు



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

32. లైబీరియా నూతన అధ్యక్షుడు?
ఎ) జార్జి వా
బి) చార్లెస్ టేలర్
సి) ఎలెన్ జాన్సన్ సర్లీఫ్
డి) విలియం ట్యూబ్‌మన్

33. కేర్‌రేటింగ్స్(క్రెడిట్ రేటింగ్స్ అండ్ రీసెర్చ్)-2017 నివేదిక ప్రకారం ప్రపంచంలో అత్యధిక నిరర్థక ఆస్తులు కలిగిన దేశం గ్రీసు, కాగా భారత్ ర్యాంక్?
ఎ) 18 బి) 35
సి) 14 డి) 5

34. దేశ చరిత్రలో తొలిసారి ప్రపంచ చెస్ టోర్నీకి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా ప్రాముఖ్యం పొందిన దేశం?
ఎ) లిబియ బి) ఖతార్
సి) సౌదీ అరేబియా డి) ఘనా

35. 2018 జనవరి 1 నుంచి VAT(వాల్యూ ఆడెడ్ ట్యాక్స్)ను ప్రవేశపెట్టిన దేశాలు?
ఎ) సౌదీ అరేబియా, యుఎఇ బి) కెన్యా, దక్షిణాఫ్రికా
సి) గ్రీసు, వెనిజులా డి) ఇథియోపియా, గ్రీసు

36. 2017 డిసెంబర్ 26న భారత్ ఏ దేశానికి 1 మిలియన్ డాలర్ల మానవతాపరమైన వైద్య సహాయం అందించాలని నిర్ణయించింది?
ఎ) గ్రీసు బి) యెమన్
సి) మయన్మార్ డి) శ్రీలంక

37. జింబాబ్వే నూతన ఉపాధ్యక్షుడు?
ఎ) అబ్దుల్లాహి వర్గాజో బి) ఒమర్-అల్-బషీర్
సి) సెబాస్టియన్ పినెరా డి) కాన్‌స్టాంటిన్ చివేగా

38. మాలి నూతన ప్రధాని?
ఎ) ఇబ్రహిం కేయిత బి) బౌబయ్ మైగా
సి) మిచెల్లి బాబ్లెట్ డి) సెబాస్టియన్ పినెరా

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) సి | 9) ఎ | 17) బి | 25) డి | 33) డి |
| 2) ఎ | 10) బి | 18) బి | 26) బి | 34) సి |
| 3) సి | 11) డి | 19) ఎ | 27) డి | 35) ఎ |
| 4) బి | 12) బి | 20) బి | 28) బి | 36) బి |
| 5) డి | 13) సి | 21) ఎ | 29) బి | 37) డి |
| 6) డి | 14) బి | 22) డి | 30) ఎ | 38) బి |
| 7) ఎ | 15) ఎ | 23) సి | 31) సి | |
| 8) బి | 16) బి | 24) సి | 32) ఎ | |

### సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్

బెంగళూరులోని డిఆర్‌డిఒ-సెంటర్ ఫర్ ఎయిర్‌బోర్న్ సిస్టమ్స్ జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**జూనియర్ రీసెర్చ్ ఫెలో:** 15
**విభాగాలు:**ఏరోడైనమిక్స్, స్ట్రక్చరల్ డిజైన్ అనాలసిస్, రాడార్ ఇంజనీరింగ్, కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, నెట్‌వర్కింగ్ & డిస్‌ప్లే సిస్టమ్స్, మిషన్ కంప్యూటర్, థర్మల్ మేనేజ్‌మెంట్.
**అర్హత:**బిఇ/బిటెక్/ఎంఇ/ఎంటెక్(ఎలక్ట్రానిక్స్/ఇసిఇ/ఎలక్ట్రికల్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఇఇఇ/సిఎస్‌ఇ/ ఇన్ఫర్మేషన్ సైన్స్/ఏరోనాటిక్స్/మెకానికల్ ఇంజనీరింగ్). నెట్/గేట్ అర్హత ఉండాలి.
**వయోపరిమితి:** 28 సంవత్సరాలు మించకూడదు
**ఫెలోషిప్:** రూ.25,000 **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
**ఎంపిక:** ఇంటర్వ్యూ ద్వారా **చివరి తేదీ:** 2018 జనవరి 19
**చిరునామా:** The Director, Centre for Airborne Systems (CABS), DRDO, Ministry of Defence, Belur, Yemlur PO., Bengaluru - 560 037.
**వెబ్‌సైట్:** https://www.drdo.gov.in

### టిఫర్ విఎస్ఆర్‌పి-2018

ముంబైలోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్(టిఫర్) సమ్మర్ ప్రోగ్రాంలో రీసెర్చ్ కోసం దరఖాస్తులు కోరుతోంది.
**ప్రోగ్రాం:** విజిటింగ్ స్టూడెంట్స్ రీసెర్చ్ ప్రోగ్రాం
**కాల వ్యవధి:** 2018 మే 7 నుంచి జూలై 4 వరకు
**స్టయిపెండ్:** నెలకు రూ.7000
**అర్హత:** ఆయా కోర్సుల్లో ప్రస్తుతం చదువుతున్న డిగ్రీ లేదా పీజీ విద్యార్థులు
**ఎంపిక:** అకడమిక్ మెరిట్, రైటప్, రిఫరీ నివేదికల ఆధారంగా **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
**చివరి తేదీ:** 2018 ఫిబ్రవరి 28
**వెబ్‌సైట్:** http://www.tifr.res.in

### ఎన్ఐపిజిఆర్

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ జినోమ్ రీసెర్చ్ సీనియర్ రీసెర్చ్ ఫెలో భర్తీకి దరఖాస్తు కోరుతోంది.
**సీనియర్ రీసెర్చ్ ఫెలో:**01
**అర్హత:** ఎమ్మెస్సీ(లైఫ్ సైన్సెస్/బయో టెక్నాలజీ/ బయో ఇన్ఫర్మాటిక్స్/మాలిక్యూలర్ బయాలజీ)
**అనుభవం:**సంబంధిత విభాగంలో రెండేళ్ల అనుభవం ఉండాలి. **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
**చివరి తేదీ:** 2018 జనవరి 12
**చిరునామా:** Dr. Swarup Kumar Parida, Scientist, NIPGR. Aruna Asraf Ali Mrag, P.O. Box No. 10531, New Delhi - 110067.
**వెబ్‌సైట్:** http://www.nipgr.res.in/careers

# ఐశ్వర్యారాయ్ కొడుకుని...!

## కన్నడ ఛానళ్లలో ఇంటర్వ్యూలతో కలకలం రేపిన చోడవరం యువకుడు

## ప్రచారం కోసమేనా?

చోడవరం, జనవరి 3: తాను మాజీ ప్రపంచ సుందరి, ప్రముఖ హీరోయిన్ ఐశ్వర్యారాయ్ కొడుకునని, తన పేరు సంగీత్‌కుమార్ రాయ్ అని, చిన్నతనంలో విశాఖ జిల్లా చోడవరంలో పెరిగానంటూ బుధవారం సామాజిక మాధ్యమాల్లో ప్రసారమైన వీడియో జిల్లావ్యాప్తంగా కలకలం రేపింది. ఈ వీడియోలో కనిపించిన సంగీత్‌కుమార్ తాను ప్రపంచ సుందరి ఐశ్వర్యారాయ్‌కు 1988లో ఐవీఎఫ్ మెథడ్‌లో లండన్‌లో జన్మించానని, మూడేళ్ల వరకూ తన అమ్మమ్మ బ్రింగ్యారాయ్ వద్ద ఉన్నానని, ఆ తరువాత విశాఖ జిల్లా చోడవరంలో పెరిగానని పేర్కొన్నాడు. తన అమ్మమ్మ బ్రింగ్యారాయ్ ముంబైలో 2017లో మరణించిందని, తనకు ఆదిత్యారాయ్ అనే అంకుల్ వున్నారని ఆయనకు పెళ్లి అయిపోయిందని ప్రస్తుతం వాళ్లు ముంబైలోనే వుంటున్నారని సంగీత్ చెప్పుకొచ్చాడు. తాను ఎవరో బయట ప్రపంచానికి తెలియకుండా చిన్నతనంలో చోడవరం ప్రాంతంలోనే ఉంచేశారని, ప్రస్తుతం తాను మంగుళూరులో వుంటున్నానని తన తల్లి ఎవరనేది తనకు ఇప్పుడు తెలిసిందని, తాను తన తల్లిని కలవాలనుకుంటున్నానని అన్నాడు. సంగీత్‌కుమార్ గత డిసెంబరు చివరివారంలో బెంగళూరులో అక్కడ న్యూస్ ఛానళ్లకు ఇంటర్వ్యూ ఇచ్చాడు.


ఆదిరెడ్డి సంగీత్‌కుమార్

### సంగీత్‌కుమార్‌ది చోడవరమే

వీడియోలో ఐశ్వర్యారాయ్‌గా కొడుకుగా పేర్కొన్న సంగీత్‌కుమార్‌ది చోడవరమే. చిన్నతనంలో చోడవరంలో నివాసం వున్న సంగీత్‌కుమార్ తన తండ్రి మావుళ్లు ఉద్యోగరీత్యా విశాఖపట్నం వెళ్లిపోయాడు. సంగీత్‌కుమార్ రాయ్‌గా పేర్కొన్న సంగీత్‌కుమార్ అసలు పేరు ఆదిరెడ్డి సంగీత్‌కుమార్. సంగీత్‌కుమార్ తండ్రి ఆదిరెడ్డి మావుళ్లు ఆర్టీసీలో కండక్టర్ కావడంతో విశాఖపట్నం వెళ్లిపోయారు. విశాఖ వెళ్లిన తరువాత కొంతకాలం పాశ్చాత్య సంగీతంలో పాటలు పాడుతూ, యూట్యూడ్‌లో సొంతంగా వెబ్ రేడియో కూడా నడిపిన సంతోష్ కుమార్ కొంతకాలంగా బెంగళూరులో ఉంటున్నట్టు సమాచారం. సంగీత్‌కుమార్ బంధువులు చోడవరంలో ఉన్నారు. బెంగళూరులో వుంటున్న సంగీత్‌కుమార్ గత నెలలో చోడవరం బంధువుల ఇంటికి వచ్చి వెళ్లినట్టు చెబుతున్నారు.

### ప్రచారం కోసమే!

ఐశ్వర్యారాయ్ కొడుకునంటూ కన్నడ ఛానళ్లలో ఇంటర్వ్యూలు ఇచ్చిన సంగీత్‌కుమార్ కేవలం ప్రచారం కోసమే ఈ హడావిడి చేస్తున్నాడని అంటున్నారు. చాలా కాలం క్రితమే విశాఖ వెళ్లిపోయిన సంగీత్‌కుమార్‌కు స్థానికంగా ఎవరితో పెద్దగా పరిచయం లేదనే చెప్పాలి. అయితే ఐశ్వర్యారాయ్ కొడుకునని, తాను చిన్నతనంలో చోడవరంలో పెరిగానంటూ ఆయన ఇచ్చిన ఇంటర్వ్యూ మన తెలుగు ఛానళ్లలో కూడా ప్రసారం కావడంతో ఇప్పుడు చోడవరం యువకుడి గురించి అంతా ఆసక్తిగా ఆరా తీస్తున్నారు. సంగీత్‌కుమార్ తన ఫేస్‌బుక్‌లో సైతం ఐశ్వర్యారాయ్ కొడుకుగానే పేర్కొనడం గమనార్హం.

# చెరకు, బెల్లం దిగుబడులపై వివరాల సేకరణ


బెల్లం తయారీని పరిశీలిస్తున్న గణాంక అధికారులు

మునగపాక, జనవరి 3: చెరకు పంటకు తెగుళ్ల సోకి దిగుబడులు తగ్గుతున్నాయని, చెరకు రైతులు నష్టపోతున్నారని వస్తున్న సమాచారంతో రాష్ట్రస్థాయి గణాంక అధికారులు బుధవారం మునగపాకలో పర్యటించారు.

బెల్లం తయారీ, చెరకు క్రషింగ్ తదితర అంశాల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. టన్ను చెరకు నుంచి ఎన్ని లీటర్ల రసం వస్తుంది? ఎంత చెరకుకు ఎంత బెల్లం తయారవుతుంది? అన్న విషయాలపై సమాచారాన్ని సేకరించారు. కార్శి చెరకు, మొక్క చెరకులపై వేర్వేరుగా వివరాలు తీసుకున్నారు. టన్ను కార్శి చెరకుకి 112 కేజీల బెల్లం దిగుబడి, మొక్కచెరకు 110 కేజీల బెల్లం దిగుబడి వస్తుందని గమనించారు. వెలగావారి కళ్లాల వద్ద దాడి చంద్రరావు, వెలగా శ్రీను, వెలగా మురళిలకు చెందిన చెరకు పంటపై పరిశీలన చేశారు. రాష్ట్రస్థాయి గణాంక అధికారులు కామేశ్వరరావు, రవి ప్రసాద్, శ్రీరామ్మూర్తి, స్థానిక ఏఎస్‌వో శ్రీలక్ష్మి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అత్యాచార బాధిత బాలికకు పలువురి పరామర్శ


బాలికను పరామర్శిస్తున్న మాజీ మంత్రి బాలరాజు


పరామర్శిస్తున్న బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్

విశాఖపట్నం, జనవరి 3: అత్యాచారాని గురై కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న మూగ, చెవిటి గిరిజన బాలికను బుధవారం వేర్వేరు సమయాల్లో మాజీ మంత్రి పి.బాలరాజు, వైసీపీ మహిళా నేతలు, ఏపీ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ గంటా హైమావతి పరామర్శించారు. దువ్వాడలోని వీఎస్‌ఈజెడ్‌లో ఈ నెల 30న చింతాడ విశ్వనాథం (45) అత్యాచారానికి పాల్పడ్డాడు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు బాధిత బాలికను ఈ నెల 2న చికిత్స నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. ఈ సందర్భం గా బాలరాజు మాట్లాడుతూ బాధితురాలికి అండగా ఉంటామన్నారు. ప్రభుత్వం తప్పక బాలిక, ఆమె కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. బాలరాజు వెంట మంత్రి రాజశేఖర్, సతీష్ తదితరులు ఉన్నారు. రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషనర్ చైర్‌పర్సన్ హైమావతి మాట్లాడుతూ ఇది దారుణమైన సంఘటన అన్నారు. బాధితురాలికి సహాయం అందిస్తామన్నారు. మాతాశిశు సంక్షేమ శాఖ సంస్థ ఆధ్వర్యంలోని సఖి వన్ స్టాప్ సెంటర్‌నుంచి న్యాయ, వైద్య సహాయాలను అందిస్తామన్నారు. ఆమె వెంట కమిషన్ సభ్యులు కేశల అప్పారావు, పీవీవీ ప్రసా ద్, కేఎల్ మనోహర్‌రావు తదితరులు ఉన్నారు.

కాగా నిర్భయ కేసుగా నమోదు చేసి నిందితుడిని కఠినంగా శిక్షించాలని వైసీపీ మహిళా నేతలు అన్నారు. ఐఏఎస్ పర్యవేక్షణలో నడుస్తున్న సంస్థలో ఇటువంటి దారుణాలు జరగడం దుర దృష్టకరంఅన్నారు. బాధితురాలికి ప్రభుత్వం రూ.25 లక్షల ఆర్థిక సహాయం అందించాలన్నారు. వైసీపీ నేతలుగరికిన గౌరి, పసుపులేటి ఉషాకిరణ్, తదితరులు పరామర్శించారు.

## అనకాపల్లి మార్కెట్ ధరలు

### కూరగాయలు (కిలో)



| | |
|---|---|
| ఉల్లిపాయలు | రూ.45 |
| బంగాళదుంపలు | రూ.15 |
| టొమేటో | రూ.10 |
| వంకాయలు(తెల్లవి) | రూ.30 |
| వంకాయలు(నల్లవి) | రూ.40 |
| బీరకాయలు | రూ.50 |
| బెండకాయలు | రూ.40 |
| దొండకాయలు | రూ.20 |
| క్యారెట్ | రూ.50 |
| క్యాబేజీ | రూ.20 |
| బీన్స్ | రూ.60 |
| కొబ్బరి కాయ(చిన్నది) | రూ.15 |
| కొబ్బరికాయ(పెద్దది) | రూ.20 |
| బీట్‌రూట్ | రూ.40 |
| మిర్చి | రూ.40 |
| చిక్కుడు | రూ.50 |
| గోరుచిక్కుడు | రూ.40 |
| బరబాటీ | రూ.30 |
| అల్లం | రూ.50 |
| చేమదుంపలు | రూ.30 |
| దోసకాయ | రూ.20 |
| కాకరకాయలు | రూ.30 |
| ఆనపకాయ(చిన్నది) | రూ.15 |
| ఆనపకాయ(పెద్దది) | రూ.20 |
| అరటికాయలు (మూడు) | రూ.20 |


### పప్పు దినుసులు (కిలో)

| | |
|---|---|
| కందిపప్పు | రూ.65 |
| పెసరపప్పు | రూ.70 |
| మినపపప్పు | రూ.65 |
| శనగ పప్పు | రూ.65 |
| పంచదార | రూ.40 |
| ఇడ్లీనూక | రూ.28 |
| గోధుమ రవ్వ | రూ.32 |
| చింతపండు | రూ.180 |
| మైదా | రూ.26 |

### నూనె ధరలు (లీటర్)

| | |
|---|---|
| పామోలిన్ | రూ.70 |
| సన్‌ఫ్లవర్ | రూ.85 |
| వేరుశనగ | రూ.120 |
| కొబ్బరి | రూ.120 |
| డాల్డా (కిలో) | రూ.70 |

## కోడి గుడ్లు(నెక్)



వంద గుడ్లు రూ.లలో

| | |
|---|---|
| విశాఖపట్నం | 390 |
| విజయనగరం | 394 |
| శ్రీకాకుళం | 394 |

## చికెన్ ధరలు

| | వెన్‌కాబ్ | బ్యాగ్ |
|---|---|---|
| లైవ్ ధర | 109.00 | 95.00 |
| విత్ స్కిన్ | 158.00 | 160.00 |
| స్కిన్ లెస్ | 180.00 | 170.00 |

## బెల్లం ధరలు(రూ.లలో)

| | కనిష్ఠ | గరిష్ఠ |
|---|---|---|
| మొదటి రకం | 2930 | 3573 |
| రెండో రకం | 2730 | 3150 |
| మూడో రకం | 2200 | 2855 |

## దినఫలాలు

### అదృష్టసంఖ్యలు : 3, 7, 4

**మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20):** చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిట్‌ఫండ్లు, డిపాజిట్లపై ప్రతిఫలం అందుకుంటారు. ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది.

**వృషభరాశి: (ఏప్రిల్21-మే20):** మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం.

**మిథునరాశి: (మే21-జూన్21):** చెక్కులు, విలువైన డాక్యుమెంట్లు అందుకుంటారు. స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.

**కర్కాటకరాశి: (జూన్22-జూలై23):** ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థిక పరమైన లక్ష్యాలు సాధిస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

**సింహరాశి: (జూలై24-ఆగస్ట్23):** ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి అనుకూల సమయం. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

**కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23):** దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరతారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సినీ, రాజకీయ, న్యాయ రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు.

**తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23):** వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు.

**వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22):** ఉద్యోగ, వ్యాపారాలకు సంబంధించిన శుభవార్త అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం లభిస్తుంది.

**ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21):** ప్రయణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. సంకల్పం ఫలిస్తుంది. వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు.

**మకరరాశి(డిసెంబర్22-జనవరి21):** బీమా వ్యవహారాలకు అనుకూలం. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం. పూర్వమిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి.

**కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18):** సినీ, రాజకీయ రంగాల వారికి కొత్త పరిచయాలు లాభిస్తాయి. భాగస్వామి గురించి ఆలోచిస్తారు. లక్ష్య సాధనకు పరిచయాలు తోడ్పడతాయి. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.

**మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20):** ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు. బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ





## నోరు తిరుగుతోందా?

How can a clam cram in a clean cream can?



## సామెత

శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు

## ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న దాన్ని తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.కొంగ

2.CRANE

3. बगुला



## రంగులు వేయండి





పండగ సమయాల్లో వీధులు, పార్కులను కళ్లు మిరుమిట్లుగొలిపే లైట్లతో అలంకరించుకోవడం మనకు తెలుసు. కానీ ఫ్రెంచ్ రివెరాలో మాత్రం నిమ్మకాయలతో, నారింజ పండ్లతో పార్కులన్నీ అలంకరించి పండుగ చేసుకుంటారు. ఏటా అక్కడ జరిగే లెమన్ ఫెస్టివల్ కోసం ఇలా చేస్తుంటారు. ఈ ఫెస్టివల్‌ను చూడటానికి కొన్ని లక్షల మంది పర్యాటకులు అక్కడికి వెళ్తుంటారు.

# కనువిందు చేసే లెమన్ ఫెస్టివల్





ఫ్రాన్స్‌లో జరిగే ముఖ్యమైన పండుగల్లో ఈ లెమన్ ఫెస్టివల్ ఒకటి. ఫార్ములా గ్రాండ్ 1 తరువాత ఫ్రెంచ్ రివెరాలో జరిగే రెండో అతి పెద్ద ఈవెంట్ ఈ లెమన్ ఫెస్టివల్. ప్రతి ఏటా ఫిబ్రవరిలో జరిగే ఈ వేడుకకు సుమారు 2 లక్షల 50 వేల మంది సందర్శకులు హాజరవుతారు. ఈ పండుగ ఈ మధ్య పుట్టిందేమీ కాదు. 1928 నుంచి ఈ ఫెస్టివల్‌ను జరుపుకుంటున్నారు. ఫిబ్రవరి 11 నుంచి మార్చి 1 వరకు జరిగే ఈ వేడుక కోసం కొన్ని వేల మంది కార్మికులు శ్రమించి పార్కులు, ఇతర ముఖ్యమైన స్థలాలన్నింటినీ అందంగా తీర్చిదిద్దుతారు. ఇందుకోసం 120 టన్నుల నిమ్మ పండ్లను ఉపయోగిస్తారట. నిమ్మ పండ్లు మాత్రమే కాకుండా ఆరెంజ్, గ్రేప్‌ఫ్రూట్ వంటి సిట్రస్ జాతికి చెందిన పండ్లను కూడా వాడతారు. అయితే ఎక్కువగా నిమ్మపండ్లే కనిపిస్తాయి. ఇలా అలంకరించిన పార్కులను చూడటానికి సందర్శకులను అనుమతిస్తారు. అత్యంత సుందరమైన తీర ప్రాంతం కలిగిన ఈ పట్టణాన్ని లెమన్ ఫెస్టివల్ జరిగే సమయంలో సందర్శించడానికి పర్యాటకులు ఆసక్తి చూపుతారు.

## గోల్డెన్ ఫ్రూట్ పరేడ్

నారింజపండ్లు, నిమ్మపండ్లు రోడ్డుపై నీటివరదలా జారుకుంటూ వస్తే ఎలా ఉంటుంది? ఈ దృశ్యం చూడాలంటే గోల్డెన్ ఫ్రూట్ పరేడ్ చూడాల్సిందే. లెమన్ ఫెస్టివల్ జరిగే రోజుల్లో ప్రతి ఆదివారం మధ్యాహ్నం ఈ పరేడ్ నిర్వహిస్తారు. జానపద బృందాలు చేసే నృత్యాలు, అభిమానుల కోలాహలంతో ఈ పరేడ్ కన్నుల పండువగా ఉంటుంది. చివరి ఆదివారం రోజున పెద్ద ఎత్తున బాణసంచా కాలుస్తారు. గురువారం రోజుల్లో పరేడ్ రాత్రివేళ ఉంటుంది. ఈ ఫెస్టివల్‌ను మెంటన్ లెమన్ ఫెస్టివల్ అని కూడా అంటారు. ఎందుకంటే మెంటన్ లోనే నిమ్మపండ్లు ఎక్కువ పండుతుంటాయి. మెంటన్ ఒక చిన్న పట్టణం. నైస్ పట్టణానికి 30 కి.మీల దూరంలో ఉంటుంది. ఇది యూరప్‌లో అత్యధికంగా నిమ్మపండ్లను పండిస్తున్న ప్రదేశంగా గుర్తింపు పొందింది.



## పద్యం

నిక్కమైన మంచినీలమొక్కటి చాలు
తళుకు బెళుకు రాళ్లు తట్టెడేల
చాటుపద్యమిలను చాలదా ఒక్కటి?
విశ్వదాభిరామ వినురవేమ

**భావం :** జాతిరత్నం విలువ ఎన్నటికీ పూత అద్దిన రాళ్లకు రాదు. పనికిరాని వేల కవితల కన్నా మంచి నీతిని చాటే పద్యం ఒక్కటి చాలు.

## జనరల్ నాలెడ్జ్

చంద్రునిపై కాలుపెట్టిన మొదటి వ్యక్తి ఎవరు?

## సూక్తి

లేని గొప్పతనం ప్రదర్శిస్తే నీలో ఉన్న నిజమైన గొప్పతనం మరుగున పడిపోతుంది.

- గౌతమ బుద్ధుడు



## చుక్కలు కలపండి



## జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ENHUR ▶..............
2. NDGAIH ▶..............
3. AKTIL ▶..............
4. HAGKLOE ▶..............
5. AADZ ▶..............

## జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ :
1. NEHRU
2. GANDHI
3. TILAK
4. GOKHALE
5. AZAD

జనరల్ నాలెడ్జ్ :
నీల్ ఆర్మ్‌స్ట్రాంగ్

**నేర్చుకుందాం!** Anger = కోపం



## పొడుపు కథ


ఎందరు ఎక్కినా విరగని మంచం

## మంచి మాట

అత్తరు దుకాణానికి వెళితే అక్కడ మనమేమీ కొనకపోయినా కొంత పరిమళాన్ని గ్రహిస్తాం.
ఉత్తముల సాహచర్యమూ అంతే!..



## బొమ్మ గీయండి





## తిరుమల సమాచారం

వసతి గదులు: రూ.500: మార్చి 1నుంచి 31 వరకు ఉన్నాయి.
రూ.100 : మార్చి 1నుంచి 31 వరకు ఉన్నాయి.
శ్రీనివాసమ్ : మార్చి 1నుంచి 31 వరకు ఉన్నాయి.
రూ.300 దర్శనం: మార్చి 1నుంచి 31 వరకు ఉన్నాయి.
ఆర్జిత సేవలు : మార్చి 5వ తేదీన ఉన్నాయి.

- విశాఖపట్నం

## రైల్వే సమాచారం



| | |
|---|---|
| రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు, ఇతర సమాచారం కోసం... | 139 |
| ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు | 182 |
| అనకాపల్లి ఆర్పీఎఫ్ పోస్ట్ ఫోన్... | 08924-226965 |

## ఆర్టీసీ సమాచారం

APSRTC



| | |
|---|---|
| అనకాపల్లి ఎంక్వైరీ | 77300 37027 |
| నర్సీపట్నం ఎంక్వైరీ | 94932 11969 |
| పాడేరు ఎంక్వైరీ (డీఎం) | 73829 06333 |

# చలి అలా.. మంచు ఇలా..

### విశాఖ మన్యంలో గజగజ వణుకుతున్న గిరి'జనం'
### లంబసింగిలో 4, చింతపల్లిలో 5.5 డిగ్రీలు నమోదు





లంబసింగిలో మంచు (అంతర చిత్రం) పాడేరులో చలిమంట

**చింతపల్లి/పాడేరు/ అరకులోయ, జనవరి 3 :** విశాఖ మన్యంలో చలి వణికిస్తోంది. బుధవారం లంబసింగిలో 4, చింతపల్లిలో 5.5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏజెన్సీ వ్యాప్తంగా కనిష్ఠ ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదుకావడం, శీతలగాలుల ప్రభావం అధికం కావడంతో మధ్యాహ్నం కూడా చలి గజగజలాడిస్తోంది. మంచు ఉధృతి కాస్త తగ్గింది. ఇలాంటి వాతావరణంలో సైతం లంబసింగి, చెరువులవేనం, చింతపల్లి, తాజంగి ప్రాంతాలకు పర్యాటకులు పోటెత్తారు. చలి తీవ్రత కారణంగా విద్యార్థులు, వృద్ధుల అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయి. ఇదిలావుండగా, పాడేరులో చలి అధికమైంది. దీంతో బుధవారం 6 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. ఉదయం పది గంటల వరకు పొగమంచు వీడడం లేదు. సంక్రాంతి వెళ్లే వరకు పరిస్థితి ఇలానే ఉంటుందని స్థానికులు అంటున్నారు. అలాగే, అందాల అరకులోయను బుధవారం ఉదయం దట్టమైన మంచు కమ్ముకుంది. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే పర్యాటకులు మాత్రం మంచులో సందడి చేస్తూ, రోడ్లపై తిరుగుతూ ఫొటోలకు తెగ ఫోజులిచ్చారు.

# తిరువీధిలో వెలిసే దేవదేవుడు

### ఉపమాకలో నేత్రపర్వంగా ధనుర్మాసోత్సవాలు

**ఉపమాక (నక్కపల్లి), జనవరి 3 :** ఉపమాక క్షేత్రంలో వేంకటేశ్వరస్వామి తిరువీధి సేవలు బుధవారం ఘనంగా జరిగాయి. ఉదయం ఆంజనేయస్వామి వాహనంపై ఉభయదేవేరులతో కూడిన స్వామి, వెనుక చిన్నపల్లకీపై గోదాదేవి భక్తులకు దర్శనమివ్వగా, రాత్రి నిర్వహించిన వేడుకలో శ్రీదేవి, భూదేవి సమేత స్వామి ఉత్సవమూర్తులు శేష వాహనంపై అలంకారప్రాయమై భక్తులకు దర్శనమిచ్చాయి. అంతకుముందు కొండపైన, దిగువనున్న ఆలయాల్లో ప్రధానార్చకుడు గొట్టుముక్కల వర ప్రసాదాచార్యులు, అర్చకులు సంకర్షణపల్లి కృష్ణమాచార్యులు విశేష పూజలు నిర్వహించారు. తిరువీధి అనంతరం గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ వద్ద తిరుప్పావై పాశుర విన్నపం చేశారు. విశాఖకు చెందిన స్వాతి ఆధ్యాత్మిక ప్రవచనాలు ఆకట్టుకున్నాయి. అర్చకులు బీహెచ్ఎస్ గోపాలాచార్యులు, రంగ, శ్రీనివాస సేవా సమితి ప్రతినిధులు కొప్పిశెట్టి సత్యనారాయణ, మీగడ ఈశ్వరరావు, చెరకూరి వెంకటేశ్వరరావు, దవర సింగి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.







### ఎన్‌ఎస్‌ఎస్‌తో విద్యార్థుల్లో సేవా భావం

**కొత్తూరు, జనవరి 3 :** ఎన్‌ఎస్‌ఎస్‌తో విద్యార్థుల్లో సేవా భావం అలవడుతుందని జిల్లా జన్మభూమి ప్రత్యేకాధికారిణి శోభ అన్నారు. సత్యనారాయణపురంలో ఏఎంఏఎల్ కళాశాల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ర్యాలీని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



# ఆదర్శనీయురాలు సావిత్రిభాయి పూలే

**కొత్తూరు, జనవరి 3 :** భారతదేశ తొలి ఉపాధ్యాయిని సావిత్రిభాయి పూలేను విద్యార్థిను ఆదర్శంగా తీసుకోవాలని ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ సత్యవతి సూచించారు. ఏఎంఏఏ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన ఉమెన్ టీచర్స్‌డే వేడుకల్లో మాట్లాడారు. దేశంలో మొట్టమొదటి సారిగా బాలికలకు విద్యను అందించాలనే ఉద్దేశ్యంతో ఆమె సొంతంగా పాఠశాలను నిర్మించి, మొట్టమొదటి ఉపాధ్యాయినిగా చరిత్రకు ఎక్కారన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయినులను సత్కరించారు. సత్యనారాయణపురం ప్రాథమిక పాఠశాలలో పూలే జయంతినిర్వహించారు. హెచ్‌ఎం గంగుపాం నాగేశ్వరరావు, కృష్ణంరాజు, స్కూల్ కమిటీ చైర్మన్ కోన లక్ష్మణ్, ఉపాధ్యాయినులు లావణ్య, బోడా మణి, ఉమామహేశ్వరి, గీత పాల్గొన్నారు.

**నెహ్రూచౌక్ :** సావిత్రిభాయి పూలే జయంతిని రామచంద్ర థియేటర్ వద్ద గల డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి జిల్లా షెడ్యూల్ కులాల ఐక్య పోరాట వేదిక అధ్యక్షుడు బోనిగణేష్ పూలమాల వేసి నివాళులర్పించారు. దళిత నాయకులు మైలపల్లి పోతురాజు, లంబా శ్రీనివాసరావు, బహుజన నాయకులు సూదికొండ మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

**అనకాపల్లి టౌన్ :** ఇక్కడి చోడవరం రోడ్డులోని దాడి వీరునాయుడు కళాశాలలో బుధవారం సావిత్రిభాయి పూలే జయంతి సందర్భంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు మహిళా అధ్యాపకులను సత్కరించారు. ప్రిన్సిపాల్ కోరుబిల్లి రమేష్, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.దయామాధురి, జె.ఉషా, పి.జ్యోత్స్న, కె.శ్యామల, బి.సంధ్యారాణి, ఎస్.దుర్గా భవానీ, కె.ప్రియాంక పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గైనకాలజిస్ట్ డాక్టర్ సత్యవతి


బి.ఆర్.అంబేడ్కర్ కార్యాలయంలో పూలేకు నివాళులు


ఉపాధ్యాయినులను సత్కరించిన విద్యార్థినులు

### నేడు మాజీ మంత్రి కొణతాల జన్మదిన వేడుకలు

**అనకాపల్లి టౌన్, జనవరి 3 :** మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ జన్మదిన వేడుకలు గురువారం రింగురోడ్డులోని క్యాంపు కార్యాలయం వద్ద జరగనున్నాయి. ఉదయం తొమ్మిది గంటలకు అభిమానుల సమక్షంలో కొణతాల జన్మదిన కేకును కట్ చేసి, నిరుపేదలకు చీరలు పంపిణీ చేస్తారని మాజీ కౌన్సిలర్ పీలా నాగశ్రీను తెలిపారు. ఈ కార్యక్రమంలో కొణతాల అభిమానులు పాల్గొనాల్సిందిగా కోరారు.



### విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై వినతి

**అనకాపల్లి, జనవరి 3 :** విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలువురు కార్మిక సంఘం నాయకులు బుధవారం అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్‌కు వినతి పత్రం అందజేశారు. జెన్‌కో ట్రాన్స్‌కో డిస్ట్రిబ్యూషన్ కంపెనీల్లో పనిచేస్తున్న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులందరినీ విద్యుత్ సంస్థల్లో విలీనం చేసుకుని డిపార్టుమెంట్ నేరుగా జీతాలు చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలపై త్వరితగతిన స్పందించాలని వారంతా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ నాగరాజు, బి.శ్రీనివాసరావు, సీహెచ్. గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

### 'విద్యార్థుల ఉన్నతికి ప్రాథమిక విద్యే కీలకం'


**కొత్తూరు, జనవరి 3 :** విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు ప్రాథమిక పాఠశాలే కీలకమని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. మండలంలోని కుంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం విజయవికాసిని పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో మాట్లాడారు. విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలంటే ప్రాథమిక పాఠశాల స్థాయిలోని బోధనలే ఉపయుక్తంగా ఉంటాయన్నారు. ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసుల నాయుడు మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠ్యాంశాలతో పాటు సామాజిక అంశాలపై కూడా బోధించాలన్నారు. పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కాశీవిశ్వేశ్వరరావు, సర్పంచ్ సేనాపతి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

### ఆరోగ్యంతోనే ఆనందం

**కొత్తూరు, జనవరి 3 :** ఆరోగ్యంతోనే అసలైన ఆనందం ఉంటుందని ఏఎన్‌ఎం పద్మావతి అన్నారు. వేటజంగాలపాలెంలో జన్మభూమి-మాఊరు సభల్లో భాగంగా ఆరోగ్యం- ఆనందం అంశంపై గ్రామస్థులకు ఏర్పాటైన అవగాహన శిబిరంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆరోగ్య సూత్రాలను వివరించారు. సర్పంచ్ చిన్నారావు, వీఆర్వో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

### సమస్యలపై నిలదీయండి

**అనకాపల్లి, జనవరి 3 :** పరిష్కారం కాని ప్రజా సమస్యలపై జన్మభూమి సభల్లో అధికారులను నిలదీయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎ.బాలకృష్ణ బుధవారం పిలుపునిచ్చారు.















# పాడేరు
నియోజకవర్గం

పాడేరు - చింతపల్లి - గూడెంకొత్తవీధి - కొయ్యూరు - జి.మాడుగుల

## ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి

పాడేరురూరల్, జనవరి 3: జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బుధవారం సావిత్రిబాయిపూలే జయంతిని గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతారావు అధ్యక్షతన గిరిజన భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఉద్యోగ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సావిత్రిబాయిపూలేకు నివాళులు

## సంక్షిప్తం...



సమావేశం నిర్వహిస్తున్న నాయకులు

### ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

పాడేరురూరల్, జనవరి 3: ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నేషనల్ మజ్దూర్ యూనియన్ జిల్లా చైర్మన్ వీపీఎం.రాజు ఆధ్వర్యంలో చేపట్టిన గేటు మీటింగ్‌లో ఆర్టీసీ డిపోకు చెందిన ఎన్ఎంయూ కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీపీఎం.రాజు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలన్నారు. ఎన్ఎంయూ డివిజన్ కార్యదర్శి జేఎం.నాయుడు, స్థానిక డిపో అధ్యక్షుడు టి.రమణ, కార్యదర్శి కేజే.రాజు, కార్మికులు ఎస్ఆర్‌వి.బాబు, బీకే.గాంధీ, ఎస్ఎస్.బాబు, టి.రామారావు, మహదేవ్, వీపీ.నాయుడు, ఏఎస్ఆర్.మూర్తి, వీరభద్రుడు, వోబీ.రాజు, ఎస్‌కేఐ.వల్లీ, సీహెచ్‌డీ.రాజు పాల్గొన్నారు.

### హామీ పత్రం ఇస్తేనే దీక్షల విరమణ

#### కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్లు స్పష్టీకరణ

పాడేరురూరల్, జనవరి 3: ఆరునెలల కాలపరిమితిని ఏడాదిగా మార్పి ఉత్తర్వులు అందించేంత వరకు నిరాహార దీక్షలు విడిచిపెట్టేది లేదని కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్ల సంఘం నాయకులు శెట్టి నాగరాజు, బాలయ్య స్పష్టం చేశారు. కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్ల సమస్యలపై 15 రోజులుగా ఐటీడీఏ వద్ద నిరాహార దీక్షలు చేపడుతున్న కాంట్రాక్ట్ హెల్త్ అసిస్టెంట్ల సంఘం నాయకులతో బుధవారం ఐటీడీఏ పీవో చర్చించారు. తక్షణమే విధులకు వెళ్లి హాజరు కావాలని ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందిన వెంటనే నియామక ఉత్తర్వులు అందిస్తామని ఐటీడీఏ పీవో సూచించారు. అందుకు వారు నిరాకరిస్తున్నామన్నారు. ఏడాది ప్రాతిపదికన నియామక ఉత్తర్వులు అందేవరకు విధులకు హాజరు కాలేమని, నిరాహార దీక్షలను కొనసాగిస్తామన్నారు.

### విద్యార్థుల వనభోజనాలు

జి.మాడుగుల, జనవరి 3: మండలంలోని బందవీధి బాలికల ఆశ్రమ పాఠశాలలో బుధవారం పిక్నిక్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రత్యేక నృత్యాలు, థింసానృత్యాలు చేస్తూ అలరించారు.అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థినీలంతా కలిసి పాఠశాల ఆవరణలో వనభోజనాలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం బుల్లయ్య మాట్లాడుతూ, ప్రతీ విద్యార్థి చక్కటి విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# గిరిజనుల సమగ్రాభివృద్ధే ఐటీడీఏల లక్ష్యం

## ఐటీడీఏ పీవో రవిపట్టన్‌శెట్టి

పాడేరు, జనవరి 3: రాజ్యాంగం ఐదో షెడ్యూల్ ప్రాంతంలో నివసించే గిరిజనుల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ఐటీడీఏలు పనిచేస్తాయని ఐటీడీఏ పీవో రవిపట్టన్‌శెట్టి అన్నారు. చెన్నైకి చెందిన ఆసియన్ స్కూల్ ఆఫ్ జర్నలిజం విద్యార్థులతో బుధవారం ఐటీడీఏ సమావేశమందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గిరిజన ప్రాంతంపై అవగాహన ఏర్పరచుకునేందుకు స్టడీ టూర్‌గా వచ్చిన విద్యార్థులకు ఐటీడీఏల ఏర్పాటు లక్ష్యాలను వివరించారు. గిరిజనుల కోసం ప్రత్యేక చట్టాలుంటాయన్నారు. అలాగే వారి ఆచార వ్యవహారాలు విభిన్నంగా వుంటాయని పీవో పేర్కొన్నారు. గిరిజనులను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ఐటీడీఏ ద్వారా పలు కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా జన్మభూమి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. అందులో భాగంగానే గిరిజన ప్రాంతంలోని జన్మభూమి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవ చేసేందుకు జన్మభూమి కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఎటువంటి పరిశ్రమలు వుంటాయని విద్యార్థులు ప్రశ్నించారు. ఏజెన్సీలో చట్టాలకు అనుగుణంగా మాత్రమే పరిశ్రమలను ఏర్పాటు చేయాలని, గిరిజనుల స్వయం ఉపాధికి పలు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం అమల్లోనూ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నామన్నారు. కాఫీ, వ్యవసాయ, ఉద్యాన పంటలను ప్రోత్సహిస్తూ గిరిజన రైతులకు పలు పథకాలను అమలు చేస్తున్నామన్నారు. గిరిజన విద్యార్థుల కోసం 122 ఆశ్రమ పాఠశాలలను నిర్వహిస్తున్నామన్నారు. వారికి కార్పోరేట్ తరహాలో సదుపాయాలతో విద్యను అందిస్తున్నామన్నారు. కాఫీ, మిరియాల సాగును ప్రోత్సహించడం వల్ల ఎకరం కాఫీ తోట వున్న గిరి రైతుకు ఏడాదికి రూ.లక్ష వరకు ఆదాయం వస్తుందని పీవో రవిపట్టన్‌శెట్టి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసియన్ స్కూల్ ఆఫ్ జర్నలిజం ప్రొఫెసర్లు దేవదాస్ రాజారామ్, నిశ్వాత్ అహ్మద్, ఐటీడీఏ పరిపాలనాధికారి వేగి అప్పారావు, మేనేజర్ సునీల్‌కుమార్, జర్నలిజం విద్యార్థులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న పీవో రవిపట్టన్‌శెట్టి



భేటీలో పాల్గొన్న జర్నలిజం విద్యార్థులు

# సమస్యల సత్వర పరిష్కారానికే జన్మభూమి

## టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంవీవీఎస్ ప్రసాద్

కొయ్యూరు: జనవరి 3: సమస్యల సత్వర పరిష్కారానికే జన్మభూమి కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోందని తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎంవీవీఎస్ ప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని రొంగలికొత్తూరు, ఆడాకుల, కంఠారం, కొమ్మిక పంచాయతీల్లో జన్మభూమి- మా వూరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ప్రసాద్ మాట్లాడుతూ పంచాయతీల్లో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కంఠారం, ఆర్. కొత్తూర్లలో 1/70 చట్టానికి పూర్వం గిరిజనేతరుల సాగులో వున్న భూములకు పట్టాలివ్వాలని కోరారు. ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇచ్చి వాటికి సంబంధించిన బాండ్, పాస్‌బుక్ ఇవ్వకపోవడం తో గ్యాస్ విడిపించుకునేందుకు ఇబ్బందులు పడుతున్నట్టు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కొమ్మిక పంచాయతీలో గంగవరానికి మెటల్ రోడ్డు మంజూరైనా పనులు చేపట్టేందుకు రాజకీయం చేస్తున్నారని పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు, చింతపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్లు ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కొమ్మిక ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు థింసా నృత్యం పలువురిని అలరించింది. జన్మభూమి కార్యక్రమంలో లబ్ధిదారులకు పంపిణీ చేసిన రేషన్‌కార్డులు తప్పులు తడకలుగా వున్నాయి. ఈ విషయమై తహసీల్దార్ దృష్టికి తీసుకురాగా తప్పులుగా ముద్రణ అయిన కార్డులు సరిచేసే చర్యలు తీసుకుంటామన్నారు.



రొంగలి కొత్తూరు జన్మభూమి కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రసాద్

### అంకిత భావంతో సేవ కార్యక్రమాలు నిర్వహించాలి

డి.గొందూరు(పాడేరురూరల్),జనవరి 3: జాతీయ సేవాపథకం(ఎన్ఎస్ఎస్)ఆధ్వర్యంలో చేపట్టే సేవ కార్యక్రమాలను వలంటీర్లు అంకిత భావంతో చేపట్టాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ వి.అప్పారావు సూచించారు. ఎన్ఎస్ఎస్ దత్తత గ్రామాలైన డి.గొందూరు, కరకపుట్టు గ్రామాల్లో 3వ తేదీ నుంచి ఈనెల 9వ తేదీ వరకు వారం రోజులు నిర్వహించే సేవాకార్యక్రమ శిబిరాన్ని డి.గొందూరు పంచాయతీ కేంద్రంలో బుధవారం ఆయన ప్రారంభించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్ఎస్.కృష్ణ, ఎ.మురళీధరరావు, కె.అప్పలనాయుడు, జి.గోవిందరాజు,ఈశ్వర్, నాగేశ్వరరావు,అనిత, సునీత,టి.కొత్తంనాయుడు పాల్గొన్నారు.

### స్వెట్టర్లు వితరణ

పాడేరురూరల్, జనవరి 3: మా ఆసర ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ సీఈవో మాలతి హుకుంపేట గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, ఇంగ్లీషు మీడియం బాలుర పాఠశాల, పాడేరు శ్రీకృష్ణాపురం పాఠశాల విద్యార్థినీలకు బుధవారం స్వెట్టర్లు పంపిణీ చేశారు. కో-ఆర్డినేటర్ వీహెచ్.ప్రసాద్, అధ్యక్షుడు చిన్నారావు, గౌరీశంకర్, అనూష, కోడి రామసాగర్, వెంకటలక్ష్మి,లక్ష్మి, హెచ్ఎంలు యు.రామకోటేశ్వరరావు, పి.కృష్ణారావు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయురాళ్లకు సన్మానం

జి.మాడుగుల, జనవరి 3: మండలంలోని వి.కోడాపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా బుధవారం ఉపాధ్యాయురాళ్లకు సన్మానించారు. ఆ పాఠశాల ఉపాధ్యాయురాలు కోరాబు వెంకటలక్ష్మీ, ఊబలగరువు పాఠశాల ఉపాధ్యాయురాలు సోమెలి వరహాలమ్మలను శాలువలతో సన్మానించారు. హెచ్ఎం కొండపల్లి నారాయణ, నీలకంఠంనాయుడు, లొంబోరి కృపారావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బోయల్ని ఎస్టీ జాబితాలో చేర్చవద్దు

## జన్మభూమి బృందాన్ని అడ్డుకున్న కాంగ్రెస్, సీపీఎం నాయకులు

### పాల్గొన్న మాజీ మంత్రి మణికుమారి

పాడేరు, జనవరి 3: కందమామిడి నుంచి బంగారుమెట్ట ప్రాంతానికి రోడ్డు వేయాలని, బోయల్ని ఎస్టీ జాబితాలో చేర్చవద్దని నిరసిస్తూ వనుగుపల్లి వెళ్లే జన్మభూమి బృందాన్ని కందమామిడి కూడలి వద్ద కాంగ్రెస్, సీపీఎం శ్రేణులు అడ్డుకున్నాయి. జన్మభూమి బృందంలో ఉన్న ఎమ్మెల్యే ఈశ్వరి, అధికారులు వనుగుపల్లి వెళ్లకుండా రోడ్డుపై కాంగ్రెస్, సీపీఎం శ్రేణులు భైఠాయించారు. వారితో పాటు టీడీపీకి చెందిన మాజీ మంత్రి మణికుమారి సైతం నిరసన కార్యక్రమంలో భైఠాయించారు. ఇదేంటని విలేకరులు, ఇతరులు సైతం ఆమె ప్రశ్నించగా.... బోయల్ని ఎస్టీ జాబితాలో చేర్చే ప్రక్రియకు తాను వ్యతిరేకిస్తున్నారు. అందుకే ఇలా వారితో భైఠాయించానని మణికుమారి సమాధానం చెప్పారు. అయితే అధికార పార్టీకి చెందిన మాజీ మంత్రి మణికుమారి, జన్మభూమి సమయంలో ఇలా నిరసనకు దిగడంపై టీడీపీ శ్రేణులు విస్మయం వ్యక్తం చేశాయి.



పాడేరు మండలం కందమామిడి వద్ద జన్మభూమి బృందం ముందు నిరసన

### మాడుగులలో కేన్సర్ వైద్య శిబిరం

**మాడుగుల జనవరి 3:** స్థానిక పాత ఎంపీడీవో కార్యాలయం సమీపంలో బుధవారం కేన్సర్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. విశాఖపట్నం మహాత్మ గాంధీ కేన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు ప్రారంభించారు. వైద్యులు మహేంద్ర గిరి, వి.సుభద్ర రోగులకు పరీక్షలు నిర్వహించారు.



## సంక్షిప్తం



### ఘనంగా సావిత్రిబాయిపూలే జయంతి

**దేవరాపల్లి, జనవరి 3:** సావిత్రిబాయిపేలే జయంతిని పురస్కరించుకొని జాతీయ మహిళ ఉపాధ్యాయురాలి దినోత్సవాన్ని మండలంలో బేతపూడి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో బుధవారం సావిత్రిబాయిపూలే జిత్రపటానికి పూల మాల వేసి బాలికలు నివాళులర్పించారు. విద్యార్థులు బ్లాక్‌బోర్డుపై ఆమె చిత్రపటాన్ని వేశారు. ఆ చిత్రపటం అందరినీ ఆకట్టుకొంది. అలాగే స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఆడవారి చదువు ఆవనికే వెలుగు అని ప్రజల్లో అవగాహన కల్పించారు. అలాగే మండలంలోని కొత్తపెంట, వేచలం పాఠశాలల్లో సావిత్రిబాయిపూలే జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

### గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ

**కె.కోటపాడు, జనవరి 3:** గ్రంథాలయాల ద్వారా విద్యార్థులకు యువకులకు మరింత విజ్ఞానాన్ని పెంపొందించడానికి వివిధ పోటీ పరీక్షల పుస్తకాలను అందుబాటులోకి తీసుకురానున్నామని గ్రంథాలయ సంస్థ జిల్లా కార్యదర్శి పి.ఉదయ్‌కుమార్ అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. రోజువారీ గ్రంథాలయానికి వస్తున్న యువకులు, విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రంథాలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని తెలిపారు. లైబ్రేరియన్ ఎం.పద్మావతి ఉన్నారు.

### ఎమ్మెల్యే రాజుకు బాలరాజు పరామర్శ

**చోడవరం, జనవరి 3:** మాజీ మంత్రి పి బాలరాజు బుధవారం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజును పరామర్శించారు. ఆయన తల్లి సావిత్రమ్మ మృతికి తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి తమ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు పి.సతీష్‌వర్మ, గూనూరు వెంకటరావు, బొడ్డు శ్రీను, మొల్లి బంగారునాయుడు, విజయరామరాజుపేట ఎంపీటీసీ సభ్యుడు ఎల్లపు విజయకుమార్, నూడిల్స్ శ్రీను ఉన్నారు. అనంతరం బాలరాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేవరపల్లి సన్యాసిరావును పరామర్శించారు. సన్యాసిరావు కొద్దిరోజులుగా అనారోగ్యంగా ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు.



అద్దె భవనంలో కొనసాగుతున్న మండల పరిషత్ కార్యాలయం



ఎక్సైజ్ అండ్ ప్రొహిమిషణ కార్యాలయం

# అద్దె భవనాల్లో అగచాట్లు

**సొంత గూటికి నోచని**
**ప్రభుత్వ కార్యాలయాలు**
**అరకొర వసతులతో**
**ఉద్యోగుల అవస్థలు**

**మాడుగుల రూరల్, జనవరి 3 :** మండల కేంద్రమైన మాడుగులలో ప్రభుత్వ కార్యాలయాలు సొంత గూడు లేక అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. అరకొర వసతుల మధ్య ఆయా కార్యాలయాల సిబ్బంది అవస్థలు పడుతున్నారు. ఏళ్లు గడుస్తున్నా సొంత భవనాల నిర్మాణం కలగానే మిగిలిపోతోంది. మండల పరిషత్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, వ్యవసాయం, సబ్ రిజిస్ట్రార్, సబ్ ట్రెజరీ, మత్స్య శాఖ తదితన కార్యాలయాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. ముఖ్యంగా వ్యవసాయ కార్యాలయానికి సొంత భవనం లేక విత్తనాలు, ఎరువులను భద్రపరచేందుకు అనుకూలమైన పరిస్థితులు ఉండడంలేదు. దీంతో కార్యాలయానికి, ఎరువులను ఉంచేందుకు వేర్వేరుగా గదులు అద్దెకు తీసుకున్నారు. ఎక్సైజ్ కార్యాలయానిదీ ఇదే పరిస్థితి. గంజాయితో పట్టుబడిన ద్విచక్ర వాహనాలతో ఇప్పటికే కార్యాలయం ఆవరణ నిండిపోయింది. దీంతో మరో భవనంలోకి మారలేక, ఉన్న వాటిని భద్రపరచుకోలేక సిబ్బంది అవస్థలు పడుతున్నారు. వాహనాలను నిలిపేందుకు ఆవరణ చాలక చాలా వాటిని రోడ్లపైనే ఉంచాల్సి వస్తోంది. ఇక సబ్ ట్రెజరీ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల విషయానికి వస్తే వాటి పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కేవలం చిన్న పాటి వరండా మాత్రమే ఉండడంతో భూక్రయ, విక్రయాల రిజిస్ట్రేషన్ కోసం వచ్చే వారు కనీసం నిలబడేందుకు కూడా అవకాశం లేదు. దీంతో కార్యాలయం ఆరుబయట ఉన్న అరుగులకే పరిమితమవుతున్నారు. మండల పరిషత్ కార్యాలయం భవనం నిర్మాణానికి రూ.86 లక్షల నిధులు మంజూరైనా పనులు పునాదుల దశ దాటలేదు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రత్యేక దృష్టిసారించి కార్యాలయాలకు భవన నిర్మాణాలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.



మండల వ్యవసాయ కార్యాలయం

# పాఠశాల ప్రాంగణంలో చెత్త తొలగించండి

**ర్యాలీలో కేజే పురం జడ్పీ పాఠశాల విద్యార్థుల డిమాండ్**



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

**మాడుగుల జనవరి 3:** పాఠశాల ప్రాంగాణంలో చెత్త వెయ్యడం వలన విద్యార్థులు నానా అవస్థలు పడుతన్నారని, ఇలా జరుగుతున్నా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవడం లేదని ఎస్ఎంసీ చైర్మన్ ఆళ్ల సంతోష్ కుమార్ పేర్కొన్నారు. బుదవారం మండలంలో కస్పా జగన్నాధపురం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గ్రామంలో ప్రదానోపాధ్యాయుడు ఏసుదాసు ఆద్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఊరుమీద చెత్త పాఠశాల ప్రాంగాణంలో వెయ్యడం తగదని, ఇలా చెయ్యడం వలన దోమలతో నానా అవస్థలు పడుతున్నామని, పంచాయతీ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని విద్యార్థులు పలు నినాధాలు చేశారు. ఈ సంధర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ గ్రామస్తులు కొంత మంది ఇళ్లలో ఇంటిముంగిట చెత్తా చెధారాన్ని పాఠశాలకు ఆనుకొని వెయ్యడ వలన చిందరవందరగా ఉంటుందని, ఈ విషయాన్ని గ్రామాస్తులకు ఎన్ని మార్లు విన్నవివంచిన పలితం లేకుండా పోయిందని, అలాగే అక్కడున్నా చెత్తను తొలగించాలని పంచాయతీ అధికారులకు చెప్పిన పట్టించుకొనే దాఖలాలు లేవని ఆరోపించారు. దీంతో విసుగు చెందిన విద్యార్థులు ర్యాలీ బాట పట్టారని అన్నారు. ఇప్పటికైనా గ్రామస్తులు అక్కడ చెత్తా చెదారం వెయ్యకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే జిల్లా ఉన్నతాధికారులకు పిర్యాదు చెయ్యడం తప్పదని హెచ్చరించారు.

# ఐదు మాసాలుగా అందని సరుకులు

**అవస్థలు పడుతున్న పేద కుటుంబం ▸▸ ఆదుకోవాలని అధికారులకు వినతి**

**వరహాపురం(చీడికాడ), జనవరి 3:** ఐదు మాసాలుగా తమకు రేషన్ సరుకులు అందకపోవడంతో పస్తులతో అలమటిస్తున్నామని వరహాపురం గ్రామానికి చెందిన యలమంచిలి గంగయ్య, పెద్దిలమ్మలు ఆంధ్రజ్యోతి ముందు వాపోయరు.. బుధవారం గ్రామంలో వారి స్వగృహం ముందు కుటుంబ సభ్యులతో కలిసి రేషన్ కార్డు చూపిస్తూ పూర్వకాలంగా రేషన్ కార్డు ఉన్నా తమకు ప్రభుత్వం అందిస్తున్న సరుకులతో జీవనోపాధి గడుపుతున్నామన్నారు. తమ కులవృత్తి మేకలను కాసుకుంటూ జీవనోపాధి గడుపుతున్నామన్నారు. ఇప్పటికీ తమతోపాటు ముగ్గురు పిల్లలతో కలిసి ఐదుగురం జీవిస్తున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రేషన్ సరుకులతోపాటు ప్రవేట్‌గా సరుకులు కొనుక్కొని కాలంగడుపుతున్నామన్నారు. అయితే గత ఐదు మాసాలుగా తమకు బియ్యంతోపాటు ఎటువంటి సరుకులు అందించకపోవడంతో ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. ఈ విషయమై గ్రామ సర్పంచ్‌కి, డీలర్ దృష్టికి, అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోలేదన్నారు. గ్రామ సర్పంచ్ రాజబాబుని అడగగా అధికారుల దృష్టికి అనేకమార్లు తీసుకువెళ్లామని, అయినా పట్టించుకోలేదన్నారు. ఈ విషయమై డిప్యూటీ తహసీల్దార్ జెకెఆర్.ఆచార్యులను వివరణ కోరగా, ఈ విషయమై తన దృష్టికి రాలేదన్నారు.. వెంటనే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామన్నారు.



### కుక్కల దాడిలో లేగదూడ మృతి

**లక్కవరం (చోడవరం రూరల్) జనవరి 3:** మండలంలోని లక్కవరం గ్రామ శివారు మారుతీనగర్ కళ్లాల వద్ద సీరంరెడ్డి దేముళ్లుకు చెందిన లేగదూడపై మంగళవారం రాత్రి కుక్కలు దాడి చేయడంతో మృతి చెందింది. ఈ దాడిలో లేగదూడ వెన్నుపైభాగంలో పెద్ద రంధ్రం చేయడంతో పాటు చెవి, ఇతర శరీర బాగాలపైన గాయపరిచాయి. సాయంత్రం పాకలో కట్టి ఇంటికి వెళ్లి తిరిగి తెల్లవారుజామున వచ్చి చూసేసరికి లేగదూడ మృతిచెంది ఉందని దేముళ్లు తెలిపాడు.

### విద్యార్థులకు ఆటలపోటీలు

**శరభవరం (రోలుగుంట), జనవరి 3:** మండలంలోని శరభవరలో జన్మభూమి మాఊరు కార్యక్రమం సందర్భంగా విదార్థులకు పలు రకాల ఆటల పోటీలను నిర్వహిస్తున్నారు. బుధవారం పంచాయతీ కార్యదర్శి నరసింహం ఆధ్వర్యంలో చదరంగం, క్యారమ్స్, షటిల్ తదితర పోటీలను నిర్వహించాచారు. విజేతలకు గురువారం బహుమతులను అందజేస్తామని నరసింహం తెలిపారు.

## సంక్షిప్తం



### ఎమ్మెల్యే రాజుకు బాలరాజు పరామర్శ

**చోడవరం, జనవరి 3:** మాజీ మంత్రి పి బాలరాజు బుధవారం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజును పరామర్శించారు. ఆయన తల్లి సావిత్రమ్మ మృతికి తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు పి.సతీష్‌వర్మ, గూనూరు వెంకటరావు, బొడ్డు శ్రీను, మొల్లి బంగారునాయుడు, విజయరామరాజుపేట ఎంపీటీసీ సభ్యుడు ఎల్లపు విజయకుమార్, నూడిల్స్ శ్రీను ఉన్నారు. అనంతరం బాలరాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేవరపల్లి సన్యాసిరావును పరామర్శించారు. సన్యాసిరావు కొద్దిరోజులుగా అనారోగ్యంగా ఉన్నారు.

### నేడు మూడు గ్రామాల్లో జన్మభూమి

**రోలుగుంట, జనవరి 3 :** మండలంలోని బుచ్చెంపేట, శరభవరం, కొంతలం గ్రామాల్లో గురువారం జన్మభూమి-మాఊరు సభలు జరుగుతాయని ఎంపీడీవో కె.శచీదేవి తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 వరకు ఆయా గ్రామాల్లో సభలు ఉంటాయని పేర్కొన్నారు.



### శ్రీవారి ఆలయంలో ఘనంగా దీపోత్సవం

**గోవాడ (చోడవరం రూరల్), జనవరి 3:** మండలంలోని గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో గల వేంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాసం 1సందర్భంగా బుధవారం తెల్లవారుజామున దీపోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు జీటీ ఆచార్యులు (పెదబాబు) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా గోదాదేవి అమ్మవారికి విశేషపూజలు జరిపి అనంతరం దీపోత్సవం జరిపారు..

### సినిమా గైడ్

| | |
|---|---|
| సాయిసిరీమేక్స్ | ఒక్క క్షణం |
| శ్రీసాయిలక్ష్మి | 2 కంట్రీస్ |
| సాయిలక్ష్మి(ఏసీ) | ఎంసీఏ |
| పూర్ణ | హలో |

# సమాజ వికాసమే జన్మభూమి లక్ష్యం

### విరివిగా మొక్కలు నాటండి

**శేమునాపల్లి(చోడవరం రూరల్), జనవరి 3** వాతావరణ సమతుల్యతతో ప్రజల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు విరివిగా మొక్కలు నాటాలని విశాఖ డివిజన్ అటవీశాఖ అధికారి, చోడవరం నియోజకవర్గ జన్మభూమి కార్యక్రమ ఇన్‌చార్జి అలాన్ ఛాంగ్ టెరాన్ అన్నారు. మండలంలోని శేమునాపల్లిలో బుధవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంపీడీవో జివి.చిట్టిరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ సభలో చోడవరం ఫారెస్ట్ రేంజ్ అధికారి రాంనరేష్ బర్లంగి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనం తినే ఆహారం, పీల్చే గాలి కలుషితమై అనారోగ్య సమస్యలు వస్తున్నాయని, వీటిని అధిగమించేందుకు విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలని కోరారు. అనంతరం అంగన్‌వాడీ స్టాల్స్‌ను తిలకించారు. అనంతరం ముద్దుర్తి జన్మభూమి కార్యక్రమానికి హాజరయ్యారు. సర్పంచ్ శరగడం ఉమాదేవి, శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు బొడ్డేడ రామునాయుడు, డిప్యూటీ తహసీల్దార్ ఎం.రాజా, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ముద్దుర్తిలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నంబారు దివ్యభారతి, గోవిందరావు, తహసీల్దార్ కేవీఎస్.రవి దృష్టికి ఆ గ్రామస్థులు పలు సమస్యలు తీసుకువచ్చారు. గ్రామంలో కాలువలు నిర్మించాలని కోరారు. ఎంపీటీసీ సభ్యురాలు మొల్లి సత్యవతి, మొల్లి ప్రసాద్ తదితరులు ఇతర సమస్యలను ప్రస్తావించారు. ఎప్పుడు గ్రామసభలు నిర్వహించినా ప్రసంగాలతోనే కాలం గడిపేస్తున్నారని, ఇక సమస్యల గురించి ఎప్పుడు చెప్పుకోవాలని వైసీపీ నాయకుడు అల్లం రామప్పారావు అధికారులను ప్రశ్నించారు. ఎంపీడీవో జీవీ చిట్టిరాజు, డిప్యూటీ తహసీల్దార్ ఎం.రాజా, సర్పంచ్ యేడువాక మాధవీలత, ఎంపీటీసీ సభ్యురాలు అల్లం మాధవి,. ఈవోపీఆర్‌డీ ఆంజనేయులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం గాంధీగ్రామంలో జన్మభూమి సభ జరిగింది.



శేమునాపల్లి సభలో మాట్లాడుతున్న చోడవరం డివిజన్ ప్రత్యేక అధికారి అలాన్ టెరెన్

**జానకిరాంపురం (రోలుగుంట), జనవరి 3 :** కుటుంబ వికాసంతో పాటు సమాజ వికాసమే జన్మభూమి లక్ష్యమని మండల ప్రత్యేకాధికారి ఆనందరావు అన్నారు. బుధవారం జానకిరాంపురంలో ఏర్పాటు చేసిన జన్మభూమి సభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. బహిరంగ మలవిసర్జనను నివారించేందుకు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. జానకిరాంపురం, కొమరవోలు గ్రామాల్లో లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా బాండ్లు, డ్వాక్రా సభ్యులకు రుణాలు, ఐసీడీఎస్ బాండ్లు అందజేశారు. అనంతరం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు జరిపారు. ఇన్‌చార్జి తహసీల్దార్ సీవీ చయనులు, ఈవోపీఆర్డీ రామ్మోహన్‌రావు, ఏవో విజేత, ఏపీఎం లక్ష్మి, సర్పంచ్‌లు లగుడు లక్ష్మీకళ, చెల్లమ్మనాయుడు, ఆర్ఐలు గణపతిరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### ఇంటింటా సంక్షేమమే జన్మభూమి లక్ష్యం

**ఎల్‌బీపీ.అగ్రహారం (బుచ్చెయ్యపేట) జనవరి 3 :** ఇంటింటా సంక్షేమమే జన్మభూమి-మాఊరు కార్యక్రమ లక్ష్యమని వైస్ ఎంపీపీ దాడి సూర్యనాగేశ్వరరావు తెలిపారు. ఆయన బుధవారం ఎల్‌బీపీ అగ్రహారం, ఎల్.సింగవరం, పొట్టిదొరపాలెం, గంటికొర్లాం గ్రామాల్లో జరిగిన సభల్లో పాల్గొన్నారు. ఎల్‌బీపీ.అగ్రహారంలో ఐఎస్ఎల్ నిర్మాణాలకు నిలిచిపోయిన చెల్లింపులు చేపట్టాలని, వివిధ కారణాలతో ఐఎస్ఎల్ నిర్మాణాలు చేపట్టని లబ్ధిదారులకు సంక్రాంతిని దృష్టిలో ఉంచుకుని, జనవరి నెల రేషన్, పింఛన్‌లు నిలుపు చేయకుండా చర్యలు చేట్టాలని, వారిచే ఫిబ్రవరి నెలాఖరులోగా ఐఎస్ఎల్ నిర్మాణాలు పూర్తిచేసేలా తాను బాధ్యత తీసుకుంటానని సర్పంచ్ తమరాన దాసు తెలిపారు. సర్పంచ్ అభ్యర్థన మేరకు సంక్షేమాలు అందచేయాలని మండల కోఆర్డినేటర్ కేశవ్‌పాండా మండలాధికారులను ఆదేశించారు. ఎల్.సింగవరం, పొట్టిదొరపాలెం, గంటికొర్లాం గ్రామసభల్లో సంక్షేమ పథకాల మంజూరులో పారదర్శకత లోపిస్తోందని పలువురు ఆరోపించారు. విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, ఎంపీడీవో టి.కొండలరావు, తహసీల్దార్ కేవీవీ .శివ, సర్పంచ్‌లు రేఱం అప్పారావు, గుదే రమణమ్మ, సుంకర భవానీ, ఎంపీటీసీ సభ్యురాలు దొండా అరుణ, దేవి విరోధి, ఏవో శైలజ, ఏఈఈలు సుబ్బలక్ష్మి, జగన్నాథరాజు, శ్రీపాణి, ఎంఈవో కేప సత్యనారాయణ, ఉపాధి ఏపీవో అప్పలరాజు, ఐకేపీ ఏపీఎం కనకం పాల్గొన్నారు.



గంపవానిపాలెం గ్రామసభలో మాట్లాడుతున్న తహసీల్దార్ సిద్ధయ్య

### అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**గంపవానిపాలెం (రావికమతం), జనవరి 3:** అర్హులను గుర్తించి వారికి సంక్షేమ పథకాలను అందజేయాలన్నదే జన్మభూమి గ్రామసభల లక్ష్యమని తహసీల్దార్ సిద్ధయ్య అన్నారు. బుధవారం మండలంలో గంపవానిపాలెం, మత్సవానిపాలెం గ్రామాలలో తహసీల్దార్ బృందం పాల్గొనగా, జెడ్.కొత్తపట్నం, దొండపూడి గ్రామాలలో ఎంపీడీవో టీమ్ పాలొంది. గంపవానిపాలెం సర్పంచ్ మాకిరెడ్డి రాజిబాబు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో తహసీల్దార్ సిద్ధయ్య మాట్లాడుతూ, ప్రభుత్వం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు, పింఛన్‌లు మంజూరు చేసిందన్నారు. జెడ్.కొత్తపట్నం సర్పంచ్ గాలి మహేశ్వరి, ఎంపీటీసీ సభ్యురాలు భవానీ, దొండపూడి ఎంపీటీసీ సభ్యురాలు నేతల దుర్గాలమ్మ, ఉప సర్పంచ్ వెదురుపర్తి వెంకటాచారి, మత్సవానిపాలెం సర్పంచ్ ఆదాడ తాతబాబు, ఎంపీడీవో జయప్రకాశరావు తదితరులు పాల్గొన్నారు.



జానకిరాంపురం గ్రామంలో లబ్ధిదారులకు డ్వాక్రా రుణాల చెక్‌లను అందిస్తున్న ప్రత్యేకాధికారి ఆనందరావు



ప్రతిజ్ఞ చేస్తున్న జన్మభూమి బృందం

## పాడి రైతులకు సంక్రాంతి బోనస్ పంపిణీ



చినపాచిల పాడిరైతులకు పండగబోనస్, దాణా అందిస్తున్న దృశ్యం

**చినపాచిల (రావికమతం), జనవరి 3:** విశాఖ డెయిరీకి మరి ఏ ఇతర డెయిరీలు సాటికావని, పాడిరైతులకు గిట్టుబాటు ధరతో పాటు ప్రతి పండగకూ బోనస్‌లు అందిస్తున్న ఘనత విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావుదేనని ఆ డెయిరీ రావికమతం ఏరియా ఆఫీసర్ సుంకరి గణేష్‌కుమార్ అన్నారు. మండలంలో చినపాచిల, గుమ్మళ్లపాడు, గ్రామాల పాల సేకరణ కేంద్రాలలో పాడి రైతులకుసంక్రాంతి బోనస్, దాణబేష్‌లు అందజేశారు. విశాఖ డెయిరీ లాభాల్లో ప్రతి రూపాయీ పాడిరైతుల సంక్షేమం కోసమే చైర్మన్ తులసీరావు వెచ్చిస్తున్నారన్నారు. రావికమతం ఏరియా పరిధిలో 40పాల సేకరణ కేంద్రాలలో పాలరైతులకు సంక్రాంతి బోనస్‌గా రూ.70లక్షల మేర అందిస్తున్నామన్నారు. చినపాచిల ఎంపీటీసీ సభ్యుడు సాసుబిల్లి నూకరాజు, ఉపసర్పంచ్ కోమటి శంకరరావు, పాల సంఘం అధ్యక్షుడు ఆదాడ రాజారావు, సిబ్బంది కరెడ్ల సత్యారావు, సాసుబిల్లి అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయ్‌కి ఘన నివాళులు



**లక్ష్మీపురం (చోడవరం రూరల్), జనవరి 3:** మండలంలోని లక్ష్మీపురం గ్రామం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయ్ పూలే జయంతి ఉత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీవీ శేషగిరిరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులను ఘనంగా సత్కరించారు. అనంతరం శేషగిరిరావు మాట్లాడుతూ దేశంలో తొలి బాలిక పాఠశాలను స్థాపించిన మహోన్నత వ్యక్తి సావిత్రీబాయ్ పూలే అని, ఆమె కృషి కారణంగా నేడు బాలికా విద్యాభివృద్ధి జరిగిందని అన్నారు. గణిత ఉపాధ్యాయుడు మల్లికార్జున రావు ఉపాధ్యాయినులు లక్ష్మి, జ్యోతి, బాల, అరుణకుమారి, దేవి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న ఆలయంలో దీపారాధన

**నర్సీపట్నం టౌన్, జనవరి 3 :** పట్టణంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు రేజేటి ఆదిశేషు మాట్లాడుతూ ధనుర్మాసంలో నిర్వహించే పూజల్లో భక్తులంతా విధిగా పాల్గొని స్వామి ఆశీస్సులు పొందాలన్నారు.


ఆలయంలో దీపారాధన

## సంక్షిప్తం


మాట్లాడుతున్న విశ్రాంత అధ్యాపకులు యలమంద

### ఆదర్శ ఉపాధ్యాయిని సావిత్రిభాయ్ పూలే

**నర్సీపట్నం, జనవరి 3 :** సావిత్రిభాయ్ పూలే జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటైర్డ్ తెలుగు అధ్యాపకుడు జెట్టి యలమంద అన్నారు. బుధవారం సావిత్రిభాయ్ పూలే 186వ జయంతి సందర్భంగా జనవిజ్ఞాన వేదిక, ఐద్వా ఆధ్వర్యంలో స్థానిక గిరిజన బాలికల వసతి గృహంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మహిళా విద్య కోసం సావిత్రిభాయ్ పూలే ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జేవీజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె. త్రిమూర్తులరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### జాబ్ కార్డుల పంపిణీ

**గొలుగొండ, జనవరి 3 :** పుత్తడిగైరంపేట గ్రామంలో ఉపాధి కూలీలకు టీడీపీ జిల్లా తెలుగు యువత సభ్యుడు తుమ్మగుంట అప్పలనాయుడు బుధవారం జాబ్ కార్డులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పత్తి లక్ష్మీ, ఉప సర్పంచ్ పత్తి రమణ, మాజీ సర్పంచ్ సత్తిబాబు, నరసింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

### 6న సీపీఎం సభ

**గొలుగొండ, జనవరి 3 :** అచ్యుతాపురంలో ఈనెల 6వ తేదీన జరిగే సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ మండల కార్యదర్శి ఎస్. నారాయణ మూర్తి అన్నారు. బుధవారం ఆయన బుడ్డడపాడులో మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీ బలోపేతంపై రాష్ట్ర నాయకులు సభలో దశ, దిశపై నిర్ణయిస్తామన్నారు.

### నేడు యల్లవరంలో మంత్రి అయ్యన్న పర్యటన

**గొలుగొండ, జనవరి 3 :** కె. యల్లవరం గ్రామంలో జరిగే జన్మభూమి కార్యక్రమానికి మంత్రి అయ్యన్నపాత్రుడు హాజరుకానున్నట్టు ఎంపీపీ సుర్ల లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఉదయం 10 గంటలకు జరిగే ఈ సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. అన్ని శాఖల అధికారులు నివేదికలతో రావాలని ఆయన చెప్పారు.

# సీఎం సభకు పక్కాగా ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ మండలాధికారులతో సమీక్ష**

**నర్సీపట్నం అర్బన్, జనవరి 3 :** ధర్మసాగరంలో ఈనెల 5వ తేదీన జరిగే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సభకు అధికారులు పక్కాగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆదేశించారు. బుధవారం ఆయన ధర్మసాగరంలో ముఖ్యమంత్రి పాల్గొనే గ్రామ సభ ప్రాంతంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ ప్రాంతంలో చూడచక్కని రచ్చబండ, మర్రిచెట్టు, ఆహ్లాదకర వాతావరణంలో గ్రామీణ ప్రాంతం ఉండేలా ప్రకృతి అందాలను కళ్లకు కట్టినట్టు చూపించాలన్నారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాలు, రంగోలి, క్రీడలు, ఫుడ్ ఫెస్టివల్, సీమంతాలు, వివిధ ప్రభుత్వ పథకాలకు సంబంధించి స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామంలో జరిగిన అభివృద్ధిని వివరించడంతో పాటు లబ్ధిదారులకు పింఛన్లు,రేషన్‌కార్డులు,చంద్రన్న బీమా కార్డులు అందజేసేలా ఏర్పాట్లు చేయాలన్నారు.


అధికారులతో కలిసి గ్రామంలో పర్యటిస్తున్న మంత్రి అయ్యన్న


ధర్మసాగరంలో అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్

సభా ప్రాంగణం అలంకరణ, ప్రేక్షకుల స్థానాల కేటాయింపు, తదితర అంశాలను క్రమంగా చూడాలన్నారు. గ్రామంలో అరటి, మామిడి తోరణాలు, గంగిరెద్దు, హరిదాసు వేషధారణలు ఉండాలన్నారు. విద్యా రంగానికి సంబంధించి వివిధ కార్యక్రమాలు చేపట్టాలని ఎంఈఓను ఆదేశించారు. అలాగే కళా నృత్యాలు ఏర్పాటుకు సన్నాహాలు చేయాలని సూచించారు. సీఎం సందేశంతో పాటు కార్యక్రమమంతా వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రసారం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సాధికార మిత్రలను కార్యక్రమంలో పాల్గొనేలా చూడాలన్నారు. ఈ సమా వేశంలో మంత్రి అయ్యన్న సతీమణి పద్మావతి, ఎంపీపీ సుకల రమణమ్మ, డీఆర్‌డీఏ పీడీ సత్యసాయి శ్రీనివాస్, డ్వామా పీడీ కళ్యాణ చక్రవర్తి, ఐసీడీఏస్ పీడీ చిన్మయిదవి, డీపీఓ కృష్ణకుమారి, డిప్యూటీ డీఈఓ సునీత, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరిస్తాం

**గొలుగొండ, జనవరి 3 :** ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఎంపీపీ సుర్ల లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం అమ్మపేట, చీడిగుమ్మల గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. మండలంలో అనేక అభివృద్ధి పనులు, చేపట్టామని, వచ్చే ఏడాదిలో మరిన్ని పనులు చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అంబేద్కర్, ఎంపీడీఓ సువర్ణరాజు, ఎంఈఓ నాగేంద్ర, సర్పంచులు గొర్లి ఉమ, ఉలంపర్తి కృష్ణ, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.


చీడిగుమ్మలలో మాట్లాడుతున్న ఎంపీపీ

### అర్హులందరికీ పింఛన్లు ఇవ్వాలి

**నాతవరం,జనవరి 3:** అర్హత ఉన్నవారందరికీ పార్టీలకతీతంగా పింఛన్లు మంజూరు చేయాలని వైసీపీ నాయకులు శృంగవరం, జిల్లేడుపూడి గ్రామాల్లో జరిగిన జన్మభూమి సభల్లో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. శృంగవరం జన్మభూమి సభలో సర్పంచ్ ఉలబాల శ్రీనివాస్ మాట్లాడుతూ అర్హత ఉన్నవారికి రెండేళ్లుగా పింఛన్లు ఇవ్వడం లేదన్నారు. అలాగే జిల్లేడుపూడి సర్పంచ్ కూడా అందరికీ పింఛన్లు ఇవ్వాలని, ఎన్టీఆర్ జలసిరి వ్యవసాయ మోటార్ పనులు ప్రారంభించాలని కోరారు. దీనిపై జెడ్పీటీసీ సభ్యుడు సత్యనారాయణ స్పందిస్తూ.. దశల వారీగా అర్హులకు పింఛన్లు ఇస్తున్నామని, గ్రామావసరాలను గుర్తించడానికే అన్ని శాఖల అధికారులు జన్మభూమి సభకు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సన్యాసిదేముడు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఆర్డీఓ సూర్యారావు

### 5కే రన్ విజయవంతం చేయండి

**నర్సీపట్నం అర్బన్, జనవరి 3 :** నర్సీపట్నంలో ఈనెల 7వ తేదీన జరిగే జిల్లాస్థాయి 5కే రన్‌ను విజయవంతం చేయాలని వివిధ కళాశాలల ప్రిన్సిపాళ్ల, అధికారులను ఆర్డీఓ సూర్యారావు ఆదేశించారు. బుధవారం ఆయన తన కార్యాలయంలో కళాశాలల ప్రిన్సిపాళ్ల, వివిధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. జన్మభూమి కార్యక్రమంలో భాగగా జిల్లావ్యాప్తంగా అన్ని మండలాల్లో 5కే రన్ నిర్వహిస్తున్నామని, నర్సీపట్నంలో జిల్లాస్థాయిలో రెండు వేల మందితో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నామని చెప్పారు. ఎన్టీఆర్ స్టేడియం,పెదబొడ్డేపల్లి గురుకుల పాఠశాల మధ్య జరిగే పరుగులో మహిళలు, బాలికలు పాల్గొనేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పాల్గొనే వారికి టీషర్ట్‌లు, టోపీలు అందజేస్తామన్నారు. ఈ సమావేశంలో సెట్విస్ సీఈఓ వెంకటేశ్వరరావు, డీఎస్‌డీఓ జూన్ గాలియట్‌పాల్గొన్నారు.

### కాంట్రాక్టు విద్యుత్ ఉద్యోగుల ధర్నా

**నర్సీపట్నం, జనవరి 3 :** ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్న తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ కాంట్రాక్ట్ విద్యుత్ శాఖ కార్మికులు బుధవారం పట్టణంలోని డీఈఈ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. కాంట్రాక్టు విద్యుత్ ఉద్యోగుల సంఘం డివిజన్ అధ్యక్షుడు ఎస్. అప్పలకొండ, కార్యదర్శి మహేష్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ తమ సమస్యలపై కొన్ని నెలలుగా ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఈనెల 26వ తేదీలోగా డిమాండ్లు పరిష్కరించకపోతే 27వతేదీ నుంచి నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. గురువారం నుంచి మీటర్ రీడింగ్ నమోదుకు వెళ్లే ఉద్యోగులు డిమాండ్లతో కూడిన బ్యాడ్జిలు ధరించి విధులకు హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు.

# ఖగోళ శాస్త్రంపై అవగాహన

**మాకవరపాలెం,జనవరి 3:**విద్యార్థులకు చిన్నతనం నుంచే ఖగోళశాస్త్రంపై అవగాహన అవసరమని స్థానిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు వర్మ అన్నారు. బుధవారం ఆయన విద్యార్థులకు ఖగోళశాస్త్రం గురించి అవగాహన కల్పించారు. హై పవర్ టెలిస్కోప్ ద్వారా విద్యార్థులకు దూరంగా కొండపై ఉన్న వస్తువులను దగ్గరగా చూపించారు. అలాగే టెలిస్కోప్ ద్వారా బృహస్పతి, వరుణగ్రహం, చందమామపై ఉన్న పల్లపు ప్రాంతాన్ని స్పష్టంగా చూడవచ్చునన్నారు. ఖగోళ శాస్త్రం ద్వారా విద్యార్థులు మరింత పరిజ్ఞానం పెంచుకోవాలని సూచించారు. అనంతరం సైన్స్ ఫర్ బెటర్ సొసైటీ సభ్యుడు సీహెచ్ జగదీష్ గ్రహాలు, నక్షత్రాల పనితీరు గురించి వివరించారు.


అవగాహన కల్పిస్తున్న అధ్యాపకుడు

# మోదీ పాలన మాటలకే పరిమితం

**సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి సత్యనారాయణమూర్తి**

**నర్సీపట్నం, జనవరి 3 :** కేంద్రంలో బీజేపీ పాలన కేవలం మోదీ ప్రసంగాలకే పరిమితమైందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జేవీ సత్యనారాయణమూర్తి అన్నారు. బుధవారం నర్సీపట్నంలో జరిగిన పట్టణ సీపీఐ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడున్నరేళ్లు కావస్తున్నా.. ఎన్నికల హామీలు అమలు కావడం లేదన్నారు. విదేశాల్లో ఉన్న రూ.72 లక్షల కోట్ల నల్లధనాన్ని వంద రోజుల్లో వెనక్కి తెప్పిస్తానన్న మోదీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. బ్రిటిష్ పాలనకు మద్దతు తెలిపిన ఆర్‌ఎస్‌ఎస్ నేత సావర్కర్ విగ్రహాన్ని పార్లమెంట్‌లో ఏర్పాటు చేయటం తగదని పేర్కొన్నారు. నోట్ల రద్దు వల్ల సామాన్య ప్రజానీకం నేటికీ అనేక నష్టాలకు గురవుతుందన్నారు. రుణ బకాయిలు చెల్లించని రైతులను వేధిస్తున్న కేంద్రం లక్షల కోట్లు రుణాలు ఎగ్గొట్టిన వారికి మినహాయింపులు ఇస్తుందన్నారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఏజే స్టాలిన్ మాట్లాడుతూ జిల్లాలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వం ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని చెప్పారు. రాష్ట్ర ప్రజలకు తిండి లేనట్టుగా ముఖ్యమంత్రి, ఆయన తనయుడు ప్రైవేటు విదేశీ పెట్టుబడుల కోసం తిరగడం సరికాదన్నారు. రెడ్డి రాజుబాబు అధ్యక్షతన జరిగిన ఈ సభలో పార్టీ నాయకులు విమల, బాలేపల్లి వెంకటరమణ, డీసీహెచ్ రాజుబాబు, రామునాయుడు, కొండలరావు, రజాక్, రుత్తల పెదబుజ్జి, మేకా సత్యనారాయణ, గురుబాబు, నూకునాయుడు, తదితరులు పాల్గొన్నారు.అంతకుముందు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి మూర్తి

# పాయకరావుపేట నియోజకవర్గం





### చంద్రన్న కానుకల పంపిణీ

**అంకంపేట(పాయకరావుపేట), జనవరి 3 :** మండలంలోని అంకంపేటలో చంద్రన్న కానుకలను మండల టీడీపీ ఉపాధ్యక్షుడు దేవవరపు వెంకట్రావు బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ-2 లోవతల్లి, బుజ్జి, వీఆర్వో జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## సంక్షిప్తం



అభినందిస్తున్న వీర్రాజు

### జేవీవీ వర్క్‌షాపునకు శ్రీప్రకాష్ విద్యార్థుల ఎంపిక

**పాయకరావుపేట, జనవరి 3 :** కర్నూల్‌లో ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకూ జరుగు జన విజ్ఞాన వేదిక యూత్ లీడర్‌షిప్ వర్క్ షాప్‌కి స్థానిక శ్రీప్రకాష్ విద్యా సంస్థల అనుబంధ సంస్థ స్పేసెస్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారు. బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వీర్రాజు, విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి సీహెచ్.విజయ్‌ప్రకాష్‌తోపాటు పలువురు ఉపాధ్యాయులు ఎంపికైన విద్యార్థులను అభినందించారు.



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

### సీపీఎస్‌ను రద్దు చేయాలి

**కేశవరం(పాయకరావుపేట), జనవరి 3 :** ప్రభుత్వ ఉద్యోగులకు తీవ్ర నష్టం చేకూర్చే సీపీఎస్ నూతన పెన్షన్ విధానాన్ని ప్రభుత్వం రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని పలువురు ఉపాధ్యాయులు డిమాండ్ చేశారు. ఏపీసీపీఎస్‌ఈఏ సంఘం రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు బుధవారం కేశవరంలో నిర్వహించిన జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో ఎంపీడీఓ ఎ.ఎ.సాంబశివరావుకి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీరాములు, శ్రీదేవి, సాయిబాబా, చినబాబు, సైద తదితరులు పాల్గొన్నారు.

### నేడు జన్మభూమి సభలు

**పాయకరావుపేట :** మండలంలో గురువారం ఎంపీడీఓ ఎ.ఎ.సాంబశివరావు ఆధ్వర్యంలో పాల్మన్‌పేట, ఈదటం, తహసీల్దారు పాండురంగా రెడ్డి ఆధ్వర్యంలో పీఎల్.పురం, నామవరం గ్రామాల్లో జన్మభూమి సభలు నిర్వహించనున్నారు.

**నక్కపల్లి :** మండలంలో కాగిత, గొడిచెర్ల, డీఎల్‌పురం, అమలాపురం, జి.జగన్నాథపురం, గుల్లిపాడు గ్రామాల్లో జన్మభూమి జరుగుతాయని ఎంపీడీవో పిడుగు ఉమామహేశ్వరరావు చెప్పారు.

**ఎస్.రాయవరం :** మండలంలో కొరుప్రోలు, గుర్రాజుపేట, పెద ఉప్పలం గ్రామాల్లో జన్మభూమి సభలు జరుగుతాయని ఎంపీడీవో స్వరూపారాణి చెప్పారు.

**కోటవురట :** మండలంలో లింగాపురం, తంగేడు, పీకేపల్లి, ఆక్సాహెబ్‌పేట గ్రామాల్లో జన్మభూమి సభలు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో బి.కల్యాణి తెలిపారు.

# క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం కార్డుల మంజూరు

- అధికారులకు ఎమ్మెల్యే అనిత సూచన
- ఒకే ఇంటిలో అర్హులందరికీ పథకాల వర్తింపునకు ప్రభుత్వ యోచన

**ఎస్.రాయవరం, జనవరి 3 :** ప్రభుత్వం మంజూరు చేస్తున్న పథకాలు పొందేందుకు భార్యా, భర్తలు వేర్వేరుగా రేషన్‌కార్డులు పొందుతున్నట్లు వెల్లడైందని, ఇలాంటి వారి వల్ల అర్హులకు అన్యాయం జరుగుతుందని, అందుకే ప్రభుత్వం క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన అనంతరం కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తోందని పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనిత అన్నారు. ఎస్.రాయవరం మండలం పెదగుమ్ములూరు, దార్లపూడి, తిమ్మాపురం గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి-మా ఊరు సభల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఒక కార్డుపై ఒకటే పెన్షన్‌ను ప్రభుత్వం మంజూరు చేస్తోందని, ఒకే ఇంటిలో ఇద్దరు అర్హులుంటే వారికి కూడా న్యాయం చేయాలన్న ఉద్దేశంతో ప్రణాళికలు రూపొందిస్తోందన్నారు. గ్రామాలభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కార వేదికలుగా జన్మభూమి సభలు ఉపయోగపడుతున్నాయన్నారు. ఎంపీపీ ఏజర్ల వినోద్‌రాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే అనిత సహకారంతో మండలాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రత్యేకాధికారిణి పుష్పమణి, ఎంపీడీవో డీడీ స్వరూపారాణి, తహసీల్దార్ వేణుగోపాల్, ఏవో ఉమాప్రసాద్, ఏజర్ల నవీన్‌రాజు, ఎంపీటీసీ మాధురీలత పాల్గొన్నారు. దార్లపూడిలో జరిగిన కార్యక్రమంలో కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు నల్లపురాజు వెంకట్రాజ్, మండల ప్రత్యేకాధికారి కోటేశ్వరరావు, సర్పంచ్ చిన్నబ్బాయి, జడ్పీటీసీ సభ్యురాలు బొట్టాలక్ష్మి పాల్గొన్నారు. తిమ్మాపురం పంచాయతీలో నిర్వహించిన జన్మభూమి సదస్సులో సర్పంచ్ వంగలపూడి సూర్యలక్ష్మి, పలువురు మండలస్థాయి అధికారులు, ఎంపీటీసీ కర్రి అప్పారావు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న ఎమ్మెల్యే అనిత, రాష్ట్ర పరిశీలకుడు రవిశంకర్ అయ్యనార్ తదితరులు

### అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**పాయకరావుపేట :** అర్హులందరికీ సంక్షేమ పథకాలు మంజూరు చేస్తామని తహసీల్దారు సి.వి.ఎస్.పాండురంగారెడ్డి తెలిపారు. తహసీల్దారు ఆధ్వర్యంలో మండలంలోని రాజగోపాలపురం, కుమారపురం, ఎంపీడీఓ ఎ.ఎ.సాంబశివరావు ఆధ్వర్యంలో కేశవరం, శ్రీరాంపురం గ్రామాల్లో జన్మభూమి సభలు జరిగాయి. రాజగోపాలపురంలో సర్పంచ్ గంపల వీరబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తహసీల్దారు పాండురంగారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల కోసం అర్హులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా తమ వేలిముద్రలు పడక రేషన్ ఇవ్వడంలేదని పలువురు వృద్ధులు ఫిర్యాదు చేయడంతో స్పందించిన తహసీల్దారు వెంటనే రేషన్ డీలర్‌ని పిలిచి వేలిముద్రలు పడనివారికి వీఆర్‌ఏ వేలిముద్ర తీసుకుని ఇవ్వాలని చెబుతున్నా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. ఇక నుంచి ఇటువంటి ఫిర్యాదులు వస్తే సహించేదిలేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు నీలాపు శ్రీనివాసరెడ్డి, మండల ప్రత్యేకాధికారి జి.వెంకటస్వామి, ఈఓపీఆర్డీ పి.వెంకటనారాయణ, ఎంఈఓ కేఎన్.గాంధీ, పంచాయతీ కార్యదర్శి రవికిరణ్ పాల్గొన్నారు. కుమారపురంలో సర్పంచ్ ఆడ్డాల లక్ష్మి అధ్యక్షతన జరిగిన జన్మభూమి కార్యక్రమంలో నీలాపు వెంకటరెడ్డి మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి వారంలో ఒక రోజు కూడా గ్రామానికి రాకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నీలాపు బాలకృష్ణారెడ్డి, ఎలమంచిలి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నీలాపు మహేష్‌రెడ్డి, పాల్గొన్నారు. ఎంపీడీఓ ఎ.ఎ.సాంబశివరావు ఆధ్వర్యంలో మండలంలోని కేశవరంలో సర్పంచ్ ఆరుగుల రాముడు అధ్యక్షతన జరిగిన జన్మభూమి కార్యక్రమంలో ఏఎస్‌డబ్ల్యూఓ వీఆర్.ఎన్.మూర్తి, రోకళ్ళ తాతారావు, దివాణం, పంచాయతీ కార్యదర్శి వై.సత్యనారాయణ పాల్గొన్నారు. శ్రీరాంపురంలో సర్పంచ్ చించెలపు సన్యాసమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పి.శివకుమార్, ఏఓ డి.సౌజన్య, ఎస్ఐ రామకృష్ణ పాల్గొన్నారు.



సమస్య తెలుసుకుంటున్న తహసీల్దార్ పాండురంగా రెడ్డి

### రుణమాఫీ ఉపశమన పత్రాల పంపిణీ

**నక్కపల్లి :** మండలంలోని ఐదు గ్రామాల్లో జన్మభూమి-మా ఊరు సభలు జరిగాయి. ఎంపీడీఓ పిడుగు ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో దేవవరం, డొంకాడ, తహసీల్దార్ రాణీఅమ్మాజీ ఆధ్వర్యంలో రేబాక, రమణయ్యపేట, ఈఓపీఆర్‌డీ పి.ఎస్.కుమార్ ఆధ్వర్యంలో బంగారంపేట, గునిపూడి గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమపథకాలు, సీఎం ప్రసంగం వినిపించారు. జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు. దేవవరం, డొంకాడ గ్రామాల్లో సామూహిక సీమంతాలు, పిల్లల అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవర సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యురాలు గొర్ల రాఘవకుమారి, జడ్పీటీసీ సభ్యుడు రాగిని వెంకటరమణ, ఎస్ఐ పి.సింహాచలం పాల్గొన్నారు.రేషన్‌కార్డులు, రుణమాఫీ ఉపశమన పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డొంకాడ, రేబాక సర్పంచ్‌లు ప్రగడ జగదీష్, శ్రీహరిరాజు, ఎంపీపీ లావణ్య, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు కొండబాబు, మండల పరిషత్ చీఫ్ అడ్వయిజర్ బాబ్జీరాజు, వైస్ ఎంపీపీ వైబోయిన రమణ, ఎంపీటీసీ సభ్యుడు దార్ల కృష్ణ పాల్గొన్నారు.



దేవవరంలో రుణమాఫీ ఉపశమన పత్రం అందజేస్తున్న ఎంపీడీఓ పిడుగు

## బి.కె.పల్లిలో కోతుల బెడద నివారించాలి

**కోటవురట్ల, జనవరి 3 :** మండలంలోని బి.కె.పల్లి గ్రామంలో కోతుల బెడద నివారించాలని మాజీ సర్పంచ్ పెట్ల రాంబాబు కోరారు. బుధవారం బి.కె.పల్లి సర్పంచ్ పెట్ల సత్యవతి అధ్యక్షతన జన్మభూమి గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలను కోతులు సర్వనాశనం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో చాలామందికి రుణమాఫీ వర్తించలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.

### మిత్రలపై ప్రత్యేక అధికారి ఆగ్రహం

బి.కె.పల్లి జన్మభూమి గ్రామసభకు తక్కువ మంది మహిళా సాధికారత మిత్రలు హాజరు కావడంపై నియోజకవర్గం ప్రత్యేక అధికారి పుష్పమణి ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామసభలో హాజరును శాఖల వారీగా సమీక్షించారు. గ్రామంలో ఎంత మంది మిత్రలు ఉన్నారో, వారంతా గ్రామసభకు వచ్చారా? అని ప్రత్యేక అధికారి ప్రశ్నించారు. మాజీ మండల సమాఖ్య అధ్యక్షురాలు కుమారి జోక్యం చేసుకుని రాలేదన్నారు. కూలీ పనులకు వెళ్లి ఉంటారని, రూ.500 ఇస్తే ఇక్కడకు వచ్చే వారని సుగర్ ఫ్యాక్టరీ డైరెక్టర్ రాంబాబు అన్నారు. దీంతో ఆమె సాధికారత మిత్రలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సభలో ఉన్న సాధికార మిత్రలు జోక్యం చేసుకుని తమకు జీతాలు ఉండవని అంటూ ఎదురు తిరిగారు. క్రమం తప్పకుండా బ్యాంకు రుణం వసూలు చేస్తున్నా బ్యాంకు అధికారులు చక్రవడ్డీలు వసూలు చేస్తున్నారని గ్రామైక్య సంఘం అధ్యక్షురాలు రామలక్ష్మి ప్రశ్నించారు. ఈ విషయమై సుమారు అరగంట సేపు చర్చ జరిగింది. చక్రవడ్డీ వసూళ్లపై విచారణ చేయాలని సీసీని ప్రత్యేక అధికారి పుష్పమణి ఆదేశించారు. మండలంలోని నీలిగుంట, బోడపాలెం, రామచంద్రపాలెం గ్రామాల్లో సభలు జరిగాయి. ఎంపీపీ అయ్యపురెడ్డి వరహాలమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు చిట్టి అనంతలక్ష్మి, ప్రత్యేక అధికారి శ్రీధర్, ఎంపీడీవో బి.కల్యాణి, తహసీల్ధార్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



మిత్రలతో మాట్లాడుతున్న పుష్పమణి

## రిటైర్డు ఉపాధ్యాయినికి సన్మానం

**నక్కపల్లి, జనవరి 3 :** నక్కపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సోషల్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయురాలు లిడియో గ్రేస్ దంపతులను బుధవారం ఘనంగా సత్కరించారు. నక్కపల్లి సర్పంచ్ వీసం వెంకటలక్ష్మి, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, యూటీఎఫ్, పీఆర్‌టీయూ, ఏపీటీఎఫ్ ప్రతినిధులు, వైసీపీ నియోజకవర్గం సమన్వయకర్త వీసం రామకృష్ణ తదితరులు దుశ్శాలువతో ఆమెను సత్కరించి, జ్ఞాపికలను బహూకరించారు.



సన్మానిస్తున్న రామకృష్ణ తదితరులు

## 5న జల్లూరు వంతెనకు శంకుస్థాపన

**కోటవురట్ల, జనవరి 3 :** మండల పరిధి నర్సీపట్నం-అడ్డురోడ్డు మార్గంలో జల్లూరు సమీపాన వరహానదిపై కొత్త వంతెన నిర్మాణానికి ఈ నెల 5న రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు శంకుస్థాపన చేయనున్నట్లు ఆర్‌అండ్‌బీ జేఈ సాగర్ తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. నర్సీపట్నం-అడ్డురోడ్డు రహదారిలో జల్లూరు వద్ద బ్రిటీష్ కాలం నాటి వంతెన శిథిలావస్థకు చేరుకుంది. నాలుగేళ్ల క్రితం నీలం తుఫాన్ సమయంలో వంతెన ఒక వైపుకు ఒరిగిపోయింది. దీంతో వంతెనపై భారీ వాహనాలు, ఆర్టీసీ బస్సుల రాకపోకలు నిలిపి వేశారు. దీంతో నర్సీపట్నం, కోటవురట్ల, ఎస్.రాయవరం మండలాల పరిధిలో గల 20 గ్రామాలకు రవాణా సౌకర్యం లేక అవస్థలు పడుతున్నారు. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే ఈ మూడు మండలాలకు రవాణా సౌకర్యాలు మెరుగు పడతాయని ఆయా గ్రామస్థులు అన్నారు.

## సదరం శిబిరం పోస్టర్ ఆవిష్కరణ

**అచ్యుతాపురం, జనవరి 3 :** అచ్యుతాపురంలో జరిగే సదరం శిబిరం వాల్ పోస్టర్‌ను ఎమ్మెల్యే రమేష్ బాబు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులందరికీ పింఛన్ ఇవ్వాలన్న ఉద్దేశంతో శిబిరం ఏర్పాటు చేస్తున్నామని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.


పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

## సంక్షిప్త వార్తలు


బోనస్ అందజేస్తున్న రవి

### పాడి రైతులకు బోనస్

**రాంబిల్లి,జనవరి 3 :** పాడి రైతుల సంక్షేమమే విశాఖ డెయిరీ లక్ష్యమని వెల్చూరు పాల సంఘం-2 అధ్యక్షుడు అంగా రవి అన్నారు. బుధవారం ఆయన పాల కేంద్రంలో రైతులకు బోనస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెయిరీ అందిస్తున్న సౌకర్యాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో డెయిరీ ఎఫ్ఓ శ్రీరామ్మూర్తి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



### గ్రామాల్లో పండుగ సందడి

**పైన కనిపిస్తున్న ఫొటోలో వస్తువులు విక్రయానికి అనుకుంటే తప్పులో కాలేసినట్లే. సంక్రాంతి వస్తుందంటే చాలా గ్రామాల్లో నెల రోజుల ముందు నుంచే సందడి ప్రారంభమవుతుంది. ఇంటికి సున్నాలు, రంగులు వేయడం, గుమ్మాలకు రంగులు, ముగ్గులు పెట్టడం పరిపాటి. అదేవిధంగా ఇళ్లల్లోని స్టీలు సామగ్రి కూడా శుభ్రం చేస్తారు. బుధవారం వెదురువాడలో ఒక ఇంట్లోని సామగ్రిని ఐదుగురు మహిళలు సుమారు ఆరు గంటల పాటు శ్రమించి, శుభ్రం చేశారు. అనంతరం ఇలా బయట ఆరబెట్టారు.**

**- వెదురువాడ (అచ్యుతాపురం)**

### సమస్యలపై వినతి

**అనకాపల్లి, జనవరి 3 :** విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలువురు కార్మిక సంఘం నాయకులు బుధవారం అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్‌కు వినతి పత్రం అందజేశారు. జెన్‌కో ట్రాన్స్‌కో డిస్ట్రిబ్యూషన్ కంపెనీల్లో పనిచేస్తున్న విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులందరినీ విద్యుత్ సంస్థల్లో విలీనం చేసుకుని డిపార్టుమెంట్ నేరుగా జీతాలు చెల్లించాలని, డిమాండ్ చేశారు.


క్రీడా మైదానంలో చిన్నారులు


హాకీ కోచ్ రాంబాబు పర్యవేక్షణలో తర్ఫీదు పొందుతున్న క్రీడాకారులు

## ఆడేద్దాం.. పతకాలు సాధించేద్దాం...

**ఎలమంచిలి, జనవరి 3 :** చిన్నారుల్లో క్రీడాసక్తికి ఈ చిత్రాలు నిదర్శనం. గత కొద్ది రోజులుగా పట్టణంలోని రాజీవ్ క్రీడా మైదానం చిన్న పిల్లలతో సందడిగా మారుతుంది. వేకువజామునే చలిని సైతం లెక్కచేయకుండా వివిధ క్రీడా పోటీల్లో తర్ఫీదు పొందేందుకు వందలాది మంది పిల్లలు వస్తున్నారు. హాకీ, కబడ్డీ, తదితర క్రీడల్లో శిక్షణ పొందుతున్నారు. బుధవారం కూడా తెల్లవారుజామున క్రీడాకారులు మైదానానికి వచ్చి హాకీ కోచ్ రాంబాబు, తైక్వాండో కోచ్ రమేష్ పర్యవేక్షణలో తర్ఫీదు పొందారు.

# పండుగలా జన్మభూమి సభలు

- గ్రామాల్లో అలరిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు
- విద్యార్థులకు పలు పోటీలు
- ముగ్గులతో మహిళల సందడి

**రాంబిల్లి, జనవరి 3 :** సంక్రాంతి ప్రజలు కుటుంబాలతో ఆనందంగా జరుపుకోవాలని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. మురకాడ గ్రామంలో జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మహిళలు వేసిన ముగ్గులను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జన్మభూమి సభలతో గ్రామాలు ముందుగానే సంక్రాంతి శోభను సంతరించుకున్నారు. అనంతరం పలువురుకి చంద్రన్న కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కె. అనిత, మండల ప్రత్యేకాధికారి శంకరరావు, తహసీల్దార్ ఆదిమహేశ్వరావు, ఎంపీడీఓ నిర్మల, ఎలమంచిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ డి. రంగనాయకులు, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు వి. దిన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.


కుమ్మరాపల్లిలో ముగ్గులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రమేష్‌బాబు

### క్రమశిక్షణతో చదివితేనే ఫలితాలు

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని మండల ప్రత్యేకాధికారి శంకరరావు అన్నారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా దిమిలి ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు.


దిమిలిలో పిల్లల నృత్యం


ఎలమంచిలి పాస్టర్ల ఫెలోషిప్ కార్యవర్గం

## పాస్టర్ల ఫెలోషిప్ నూతన కార్యవర్గం

**ఎలమంచిలి/మునగపాక, జనవరి 3 :** ఎలమంచిలి మెస్సయ్యా పాస్టర్ల ఫెలోషిప్ నూతన కార్యవర్గ ఎన్నిక బుధవారం జరిగినట్టు నూతన అధ్యక్షుడు సీహెచ్ రాజు తెలిపారు.ఎస్.రాయవరం మండలం ధర్మవరంలో నూతన కార్యవర్గం ఎన్నిక జరిగిందన్నారు. అధ్యక్షుడిగా రాజు, ఉపాధ్యక్షుడిగా పి. జాన్ భాస్కర్, కార్యదర్శిగా పాల్, ఉప కార్యదర్శిగా సాల్మన్, కోశాధికారిగా జాషు వారాయ్, ముఖ్య సలహాదారులుగా ఎ. ఎజ్ర, నోవాహు రాజు, కింగ్ సాల్మన్ ఎన్నికయ్యారు. అలాగే మునగపాక పాస్టర్ల ఫెలోషిప్ నూతన అధ్యక్షుడిగా పూడి మూర్తి అబ్రహం, కృపారావు, కార్యదర్శిగా పి. కృపాపాల్, కోశాధికారిగా కె. తిరోతి, ఉపాధ్యక్షుడిగా పీటర్, సహాయ కార్యదర్శిగా అకులా ఎన్నికయ్యారు.

# ఆదర్శ ఉపాధ్యాయిని సావిత్రిభాయ్ పూలే

**కొండకర్ల (అచ్యుతాపురం రూరల్) జనవరి 2 :** మండలంలోని కొండకర్ల ప్రాథమిక పాఠశాలలో బుధవారం జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. సావిత్రిభాయ్ పూలే 187వ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సావిత్రిభాయ్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ స్త్రీలు చదువుకునే హక్కు లేని సమయంలో తన భర్త జ్యోతిరావ్ పూలే సహకారంతో చదువుకోవడమే కాకుండా ఉపాధ్యాయ వృత్తి చేపట్టి నేటి సమాజానికి మార్గదర్శిగా నిలిచారని కొనియాడారు. అనంతరం విద్యార్థిని వి. చంద్రిక సావిత్రిభాయ్ వేషధారణలో సందేశం ఇచ్చి అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రొంగలి రాంబాబు, టి.వి.సత్యనారాయణ, మారిశెట్టి వెంటక అప్పారావు, కొణతాల సోమశేఖర్, అద్దేపల్లి విజయ్ పాల్గొన్నారు.




కొండకర్ల, తిమ్మరాజుపేట పాఠశాలల్లో ఉపాధ్యాయుల నివాళి

### మర్రిబంద పాఠశాలలో...

**మర్రిబంద(ఎలమంచిలి) జనవరి 3 :** మండలంలోని మర్రిబంద గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి జరిగింది.ఈసందర్భంగా ఉపాధ్యాయుడు వినోద్‌కుమార్ సావిత్రి బాయి పూలే సేవల గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే మునగపాకలోని తిమ్మరాజుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోనూ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సావిత్రిభాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఉపాధ్యాయురాలిగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు మారమ్మ, రాజ్యలక్ష్మి, పాల్గొన్నారు.

# అనకాపల్లి
నియోజకవర్గం

అనకాపల్లి - టౌన్ - రూరల్ - అగ్రికల్చర్ - నెహ్రూచౌక్ - తుమ్మపాల - కొత్తూరు - కశింకోట

## మామిడిపాలెంలో మెగా వైద్య శిబిరం



**తుమ్మపాల, డిసెంబర్ 3 :** మామిడిపాలెంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సర్పంచ్ కె.శ్రీనివాసరావు తొలుత శిబిరాన్ని ప్రారంభించి ఆరోగ్య సూత్రాలను వివరించారు. జడ్పీహెచ్ స్కూల్ హెచ్ఎం శ్రీనివాసరావు, ఎంపీపీ స్కూల్ హెచ్ఎం విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.

## సంక్షిప్తం



### బ్రాహ్మణ సంఘాల గ్రూపులకు రుణాలు

**అనకాపల్లి టౌన్, జనవరి 3 :** బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ బ్రాహ్మణ గ్రూపులకు మంజూరు చేసిన రుణాలను బుధవారం ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ పంపిణీ చేశారు. పట్టణంలోని వేల్పులవీధిలో జరిగిన కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ భానుమూర్తి, కో-ఆర్డినేటర్ మల్లికార్జునరావుల సమక్షంలో ఏడు గ్రూపులకు ఒక్కొక్క గ్రూపునకు రూ.45వేలు చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజా సతీష్, బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.



### సమస్యలపై ఆర్టీసీ కార్మికుల ధర్నా

**అనకాపల్లి టౌన్, జనవరి 3 :** సమస్యల పరిష్కారానికి ఆర్టీసీ డిపో ఎదుట బుధవారం ఎంప్లాయీస్ యూనియన్ కార్మికులు ధర్నా నిర్వహించారు. యూనియన్ డిపో అధ్యక్షుడు బీబీఎస్ నారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో సమస్యలపై నినాదాలు చేశారు. నాయకులు డీఎన్ మూర్తి, జీఎస్ బాబు, టీవీఆర్ బాబు, కుమార్, వైపై రావు, కేకే కుమారి పాల్గొన్నారు.

### పేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు



**నెహ్రూచౌక్, జనవరి 3 :** దేముని గుమ్మంలో గల రోటరీ కంటి ఆస్పత్రిలో బుధవారం పేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహించారు. రోటరీ క్లబ్ అధ్యక్షుడు బుద్ద రమణాజీ, ఆస్పత్రి చైర్మన్ రవిరామ్ జవహర్, డాక్టర్ మంజుల క్లబ్ సభ్యుడు మళ్ల సూరిబాబు మందులు, అద్దాలు అందజేశారు.

### సినిమా గైడ్

వెంకటేశ్వర- ప్రొజెక్టు
రాజా - ఒక్క క్షణం
షిర్డీసాయి- నీ ప్రేమే నా ప్రాణం
పర్తిసాయి : ఎంసీఏ
రామచంద్ర : 2 కంట్రీస్
సత్యనారాయణ స్క్రీన్ 1 : హలో
సత్యనారాయణ 2 : మళ్ళీ రావా

# పేదరిక నిర్మూలనే ప్రభుత్వ ధ్యేయం

### జన్మభూమి సభలో ఎమ్మెల్యే 'పీలా'

**అనకాపల్లిటౌన్, జనవరి 3 :** పేదరిక నిర్మూలనే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తెలిపారు. పట్టంలోని వేల్పులవీధిలో బుధవారం జరిగిన జన్మభూమి సభలో మాట్లాడారు. పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఈ నాలుగేళ్లలో అనకాపల్లిలో రూ.113 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.

శ్రావణమాసం నాటికి సత్యనారాయణపురం మెగా లేఅవుట్‌లో నిర్మిస్తున్న గృహాలు లబ్ధిదారులకు అందజేయనున్నామని వివరించారు. మహిళలు టైలరింగ్‌లో శిక్షణ పొందితే ఉచితంగా కుట్టుమిషన్లు అందిస్తామని చెప్పారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛభారత్‌కు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. జీవీఎంసీ జోనల్ కమిషనర్ షేక్ సుభానీ అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు, ఇళ్ల స్థలాల పట్టాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అధికారులు ఉదయ్‌కుమార్, రత్నకుమారి, సత్యనారాయణ, టీడీపీ నాయకులు బుద్ద నాగజగదీశ్వరరావు, బొలిశెట్టి శ్రీనివాసరావు, మళ్ల సురేంద్ర, తాకాశి ఉమామహేశ్వరరావు, డాక్టర్ కేవీ సత్యవతి, డాక్టర్ కె.విష్ణుమూర్తి, తాకాశి సతీష్, బొద్దపు ప్రసాద్, గొర్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న కానుకలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పీలా



## సమస్యలు పరిష్కారం కాని సభలు ఎందుకు?

### అధికారులను ప్రశ్నించిన విపక్ష సభ్యులు

**కొత్తూరు, జనవరి 3 :** సమస్యలు పరిష్కారం కానప్పుడు జన్మభూమి గ్రామ సభలు ఎందుకని సీపీఐ, బీఎస్పీ నాయకులు అధికారులను ప్రశ్నించారు. సత్యనారాయణపురంలో బుధవారం నిర్వహించిన జన్మభూమి- మాఊరు గ్రామసభలో మాట్లాడారు. అధికార పార్టీ నేతలు కేవలం ప్రచారాలు, ఆడంబరాల కోసమే జన్మభూమి గ్రామ సభలను నిర్వహిస్తున్నారు తప్ప, ప్రయోజనం లేదన్నారు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## 'అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం'

**కశింకోట :** అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పీలా అన్నారు. మండలంలోని అడ్డాం, పల్లపుసోమవరం, జెట్టపురెడ్డితుని గ్రామాల్లో బుధవారం జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సంతృప్తికరంగా ఉండేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిపాలన కొనసాగిస్తున్నారని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు, రంగవల్లుల పోటీలు నిర్వహించారు. కశింకోట ఐసీడీఎస్ పరిధిలో ఏర్పాటుచేసిన స్టాల్స్ విశేషంగా ఆకట్టుకున్నాయి. గ్రామాల్లో మౌలికసదుపాయాల కల్పనకు కృషిచేసిన సోమవరం సర్పంచ్ గొంతిన నాగరత్నంను సత్కరించారు. వ్యవసాయశాఖ జేడీ శివప్రసాద్, ఎంపీపీ పంచదార్ల లక్ష్మి, ఎంపీడీవో బీవీ సత్యనారాయణ, తహసీల్దార్ కె.జ్ఞానవేణి, విశాఖ డెయిరీ డైరెక్టర్ మలసాల రమణరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కాయల మురళి, సర్పంచ్ మజ్జి సూర్యప్రకాష్, జన్మభూమి కమిటీ సభ్యులు నిమ్మదల త్రినాథరావు, గొంతిన శ్రీనివాసరావు, వేగి గోపీకృష్ణ, సిదిరెడ్డి శ్రీను పాల్గొన్నారు.



పల్లపుసోమవరంలో గర్భిణులకు సీమంతాలు

## గ్రామాల్లో సమస్యల పరిష్కారానికే జన్మభూమి

**అనకాపల్లి రూరల్/ కొత్తూరు :** గ్రామాల్లో సమస్యల పరిష్కారానికే ప్రభుత్వం జన్మభూమి- మాఊరు గ్రామ సభలను నిర్వహిస్తున్నట్టు ఎమ్మెల్యే పీలా తెలిపారు. మండలంలోని శంకరం, గొలగాం, సత్యనారాయణపురం గ్రామాల్లో బుధవారం జరిగిన గ్రామ సభల్లో మాట్లాడారు. నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు విశేషంగా కృషి చేస్తున్నట్టు చెప్పారు. గొలగాంలో ఆర్డీవో ఎంవీ సూర్యకళ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అర్జీలకు రశీదులు తీసుకోవాలని, అప్పుడే ప్రభుత్వాధికారులు జవాబుదారీగా ఉంటారన్నారు. సత్యనారాయణపురంలో జిల్లా జన్మభూమి ప్రత్యేకాధికారి శోభ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయన్నారు. తహసీల్దార్ సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలు వివరించాలన్నారు. పలువురికి ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందజేశారు. వ్యవసాయశాఖ జేడీ శివప్రసాద్, మైన్స్ ఏడీ సూర్యచంద్రరావు, ఎంపీడీవో పి.వెంకటరమణ, డీటీ శ్రీరామ్మూర్తి, ఐసీడీఎస్ పీవో కేఎల్ఆర్‌కే కుమారి, ఈవోఆర్డీ అప్పలరాజు, జెడ్పీటీసీ సభ్యురాలు పల్లెల గంగాభవానీ, వైస్ ఎంపీపీ గొర్లి అప్పలరాజు, సర్పంచులు చీకటి రాం బాబు, శ్యామల, కోరాడ నూకరత్నం, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.



గొలగాంలో మాట్లాడుతున్న ఆర్డీవో సూర్యకళ

## పాడి రైతులకు సంక్రాంతి బోనస్ పంపిణీ

**కశింకోట, జనవరి 2 :** విస్సన్నపేట పాల సంఘం పరిధిలోని రైతులకు విశాఖ డెయిరీ తరపున బుధవారం సంక్రాంతి బోనస్ పంపిణీ చేశారు. పాలసంఘం అధ్యక్షుడు చిదిరెడ్డి వెంకటరమణ రైతులకు అందించారు. సర్పంచ్ చిదిరెడ్డి శ్రీనివాసరావు, సూపర్‌వైజర్ రాంబాబు, గొల్లవిల్లి లక్ష్మి, వేతన కార్యదర్శి కె.ప్రకాశరావు పాల్గొన్నారు.

## 'వినతుల మేరకే నాగులాపల్లి షాపింగ్ కాంప్లెక్సు కరెంటు కట్'

**కశింకోట, జనవరి3 :** రోడ్లు భవనాల శాఖ అధికారులు నాగులాపల్లి పంచాయతీ తీర్మానం మేరకు విద్యుత్ కనెక్షన్లు తొలగించారని ఆర్ఈసీఎస్ ఎండీ శ్రీనివాసరాజు తెలిపారు. అనకాపల్లి- పూడిమడక రోడ్డులోని నాగులాపల్లి వద్ద గల 340, 350, 354, 2151 సర్వీస్ నంబర్లకు గత నవంబరు 10న విద్యుత్ కనెక్షన్లు తొలగించారు. ముందస్తు నోటీసులు ఇవ్వకుండా సరఫరా నిలిపివేశారంటూ కశింకోలోని సంస్థ ప్రధాన కార్యాలయంలో మంగళవారం జనసేక కార్యకర్తలు ఆందోళన చేశారు. దీనిపై ఎండీ వివరణ ఇస్తూ, షాపింగ్ కాంప్లెక్సు నిర్మించిన స్థలం ఆర్అండ్‌బీకి చెందినదని, దీంతో విద్యుత్ కనెక్షన్లు తొలగించాలని ఆ శాఖ అధికారులు నోటీసులు జారీచేశారని పేర్కొన్నారు. నాగులాపల్లి పంచాయతీ పాలకవర్గం కూడా కనెక్షన్ల తొలగింపునకు వినతి పత్రం అందించిందన్నారు.

## పేద మహిళలకు చీరలు పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న రాంజీ

**అనకాపల్లిటౌన్, జనవరి 3 :** వేల్పులవీధి సీతారామ కల్యాణ మండపంలో సంక్రాంతి సందర్భంగా శ్రీరామచంద్ర చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిరుపేద మహిళలకు బుధవారం చీరలు పంపిణీ చేశారు. ట్రస్ట చైర్మన్ శరగడం శ్రీరామచంద్రమూర్తి అధ్యక్షతన మున్సిపల్ మాజీ చైర్మన్ కడిమిశెట్టి శ్రీరాములు (రాంజీ) వీటిని అందజేశారు. వేల్పులవీధి గౌరీ సంక్షేమ సంఘం ప్రతినిధులు ముత్తా ఈశ్వరరావు, గరికి వెంకటరావు, మద్దాల కూర్మారావు, డి.రామారావు, నల్లల దేముళ్లు, పల్లా గోపాలకృష్ణ, వాకాడ శంకరరావు పాల్గొన్నారు.

## ఉత్సాహంగా జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

**అనకాపల్లిటౌన్, జనవరి 3 :** మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ జన్మదిన వేడుకల్లో భాగంగా పలకా ఎడ్యుకేషనల్ ట్రస్టు చైర్మన్ పలకా రవి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న కొణతాల కప్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ఉత్సాహ భరితంగా సాగుతున్నాయి. గత వారం రోజులుగా జరుగుతున్న ఈ పోటీల్లో ఏ రోజుకు ఆ రోజు ఉత్తమ క్రీడాకారులను ఎంపిక చేసి మ్యాన్‌ఆఫ్ ది మ్యాచ్‌గా మెడల్స్ అందిస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం జరిగిన సెమీ ఫైనల్స్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా కొత్తవలస ఎంయూ జట్టు సభ్యుడు దుర్గాకు ట్రాఫిక్ సీఐ కె.శ్రీనివాసరావు మెడల్ అందజేశారు. జిల్లా నలుమూలల నుంచి 56 జట్లు పాల్గొన్నట్టు నిర్వాహకుడు పలకా రవి తెలిపారు. తుది పోటీలు గురువారం జరగనున్నాయన్నారు. సాయంత్రం ఐదు గంటలకు విజేతలకు మాజీ మంత్రి కొణతాల సోదరుడు రఘునాథ్ బహుమతులు అందజేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉగ్గిన శ్రీను, నాగార్జున, బుజ్జి, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.





క్రీడాకారుడికి మెడల్ వేస్తున్న ట్రాఫిక్ సీఐ

### 'అభివృద్ధిని చూసి ఓర్వలేకే తప్పుడు ప్రకటనలు'

**సీలేరు,జనవరి 3:** మన్యంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేకే ప్రతిపక్ష పార్టీలు తప్పుడు ప్రకటనలు చేస్తూన్నారని టీడీపీ మండల కార్యదర్శి నక్కా తిరుమలరావు అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి వేదికగా వున్న జన్మభూమిలో ప్రతి ఒక్కరూ పాల్గొని ప్రభుత్వ పథకాలను లబ్ధిపొందాలన్నారు. రేషన్ కార్డులకు,పింఛన్లకు, ఇళ్లకు దరఖాస్తులను చేసుకోవాలని, వ్యక్తిగత మరుగుదొడ్లను ప్రతి ఒక్కరూ నిర్మించుకోవాలని ఆయన పిలుపు నిచ్చారు.

## సంక్షిప్తం...


రోగులకు చికిత్స చేస్తున్న వైద్యసిబ్బంది

### గిరిజనుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

**చౌడుపల్లి(చింతపల్లి), జనవరి 3:** గిరిజనుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని చింతపల్లి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసపాత్రుడు అన్నారు. బుధవారం జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ క్యాంప్-2 విద్యార్థులు చౌడుపల్లి గ్రామంలో ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటుచేశారు. గ్రామంలో 300 మందికి వైద్య పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు రామచంద్రమూర్తి, నరసింహామూర్తి, సర్పంచ్ అప్పలమ్మ, ఎంపీయూపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోచలి చిట్టినాయుడు, కార్యదర్శి రమణ పాల్గొన్నారు.


గిరిజనులకు ఆరోగ్యం,విద్యపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

### ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

**సీలేరు,జనవరి 3:** ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డి.శ్రీను సూచించారు. సీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం మండలంలోని దుప్పులవాడ గ్రామాన్ని దత్తత తీసుకుంది. బుధవారం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారితో పాటు ఎన్ఎస్ఎస్ వలంటీర్లు దుప్పులవాడ గ్రామస్థులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య జాగ్రత్తలను,విద్య ఆవశ్యకత కోసం గిరిజనులకు వివరించారు. రానున్న రోజుల్లో దుప్పులవాడ గ్రామం స్వచ్ఛభారత్‌కు ఆదర్శంగా తీర్చిదిద్దడానికి పూర్తి సహాయ సహకారాలను అందించాలని ప్రోగ్రాం అధికారి శ్రీను కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

### ఎల్‌టీఆర్ కేసు విచారణ వాయిదా

**పాడేరు, జనవరి 3:** హుకుంపేట మండలం కాశిరాజుపేట ప్రాంతంలో భూమికి సంబంధించిన ఎల్‌టీఆర్ (నెం:419/93) కేసును ఈనెల 5న చేపట్టాల్సిన విచారణను పరిపాలనా కారణాల వల్ల వాయిదా వేశామని ఐటీడీఏ పీవో రవిపట్టన్‌శెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మళ్లీ విచారణ ఎప్పుడు చేపట్టేది త్వరలోనే ప్రకటిస్తామని, ఈ మార్పును పిటీషనర్లు, రెస్పాండెంట్లు గమనించాలని పీవో కోరారు.

# సమస్యల పరిష్కారానికే జన్మభూమి-మా ఊరు

**ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి**

**వనుగుపల్లి(పాడేరురూరల్), జనవరి 3:** సమస్యల పరిష్కారానికే జన్మభూమి-మా ఊరు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి కోరారు. మండలంలోని వనుగుపల్లి పంచాయతీలో బుధవారం నిర్వహించిన జన్మభూమి కార్యక్రమాన్ని రాజకీయ దురుద్దేశ్యంతో అడ్డుకోవాలని ప్రయత్నించినప్పటికీ స్పష్టమైన హామీ ఇచ్చి పరిష్కరిస్తానని చెప్పినా వినిపించుకోకపోవడం ప్రజాప్రతినిధులకు తగదన్నారు. అనంతరం ప్రభుత్వం మంజూరు చేసిన కొత్త రేషన్ కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, పింఛన్లు, విద్యార్థులకు ఉపకార వేతనాలను పంపిణీ చేశారు. గర్భిణీలకు సీమంతాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు బొర్రా నాగరాజు, జడ్పీటీసీ సభ్యురాలు పోలుపర్తి నూకరత్నం, ఏఎంసీ డైరెక్టర్ రొబ్బి రాము, ఎంపీటీసీ సభ్యురాలు డుంబేరి కొండమ్మ, కొట్టగుల్లి సుబ్బారావు, చీకటి మధు, ఉపసర్పంచ్ బాలరాజు, టీడీపీ నాయకులు డి.రమణబాబు, జ్యోతికిరణ్, ఎంపీడీవో ఉబ్బేటి మధుమోహన్‌కుమార్, ఏఈవోలు, ఎం.సూర్యనారాయణనాయుడు, సీహెచ్.పార్వతి, సీడీపీవో పి.లలితకుమారి, ఎంఈవో సీహెచ్ సరస్వతిదేవి పాల్గొన్నారు. ఎంపీడీవో మధుమోహన్‌కుమార్ బృందం మధ్యాహ్నం మినుములూరు గ్రామంలో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దార్ జె.దుర్గారవీంద్రనాథ్ బృందం బుధవారం డి.గొందూరు, ఇరడాపల్లి పంచాయతీల్లో జన్మభూమి కార్యక్రమాలను నిర్వహించారు. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


జన్మభూమి కార్యక్రమానికి నడుచుకుంటూ వెళుతున్న ఎమ్మెల్యే ఈశ్వరి

### ప్రభుత్వ పథకాలపై చైతన్యవంతులు కావాలి

ప్రభుత్వ పథకాలపై ప్రజలు చైతన్యవంతులు కావాలని కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు లోకుల గాంధీ అన్నారు. బుధవారం పెదబరడ పంచాయతీలో సర్పంచ్ బోయిన సత్యనారాయణ, లంబసింగిలో సర్పంచ్ కొర్ర రఘునాథ్ అధ్యక్షతన జన్మభూమి- మా ఊరు కార్యక్రమాలను ఎంపీడీవో ఎస్కే రహ్మాన్, డీటీ రామరావులు వేర్వేరుగా నిర్వహించారు. తొలుత ప్రత్యేక అధికారి రవీంద్రనాథ్ సభను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కవడం మచ్చమ్మ, టీడీపీ సీనియర్ నాయకుడు చల్లంగి లక్ష్మణరావు, ఎంపీటీసీ సభ్యులు బేరా సత్యనారాయణ పడాల్, బౌడు రామ్మూర్తి, కిముడు లక్ష్మయ్య, ఏటీడబ్ల్యూవో చంద్రశేఖరావు, ఎంఈవో ప్రసాద్, పీఆర్, టీడబ్ల్యూ, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్అండ్‌బీ జేఈలు జ్యోతిబాబు, సాగర్, రఘు, భరత్, జీసీసీ మేనేజర్ మల్లేశ్వరరావు, హెచ్‌డబ్ల్యూవో వినాయకరావు, సీడీపీవో నీలవేణి, ఏవో నవీన్ జ్ఞానామణి, ఏపీఎం రాజశేఖర్‌రావు, ఏపీవో లక్ష్మినారాయణ పాల్గొన్నారు.పెదబరడ జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో చింతపల్లి ఐసీడీఎస్ సీడీపీవో నీలవేణి అంగన్‌వాడీలకి వంట సామాగ్రిని పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జన్మభూమి -మాఊరు కార్యక్రమాల్లో చిన్నారులు, గర్భిణులకు పోషకాహార వంటకాలను తయారుచేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.


జన్మభూమి -మా ఊరు ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


చంద్రన్న సరుకులు పంపిణీ చేస్తున్న అధికారులు

### పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**పెదవలస(గూడెంకొత్తవీధి), జనవరి 3:** ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జీకేవీధి ఎంపీపీ సాగిన బాలరాజు అన్నారు. బుధవారం లక్కవరపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక ఎంపీడీవో రవి రత్నకుమార్, దేవరాపల్లిలో తహసీల్దార్ చిరంజీవిపడాల్ అధ్యక్షతన జన్మభూమి -మాఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు పొందేందుకు అర్హత సాధించిన ఆదివాసీలకు ఈకార్యక్రమాన్ని పండగలా జరుపుకుంటున్నారన్నారు. ప్రత్యేక అధికారి రాధాకృష్ణ మాట్లాడుతూ గిరిజనులకు ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం అధికారులు రేషన్‌కార్డులు,ఉపాధి జాబ్ కార్డులు, కాఫీ కళ్లాల నిర్మాణ హక్కుపతాలు, చంద్రన్న సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. దేవరాపల్లిలో జరిగిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో బోయ వాల్మీకులను ఎస్టీల జాబితాలో చేర్చరాదని తహసీల్దార్‌కి గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి మొట్టడం రాజబాబు వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో రవి రత్నకుమార్, ఎంఈవో చెల్లయ్య, ఏటీడబ్ల్యూవో లక్ష్మి, సర్పంచ్ బొజ్జిబాబు ఎంపీటీసీ సభ్యురాలు పాల్గొన్నారు.

## మహిళా ఉపాధ్యాయులకు ప్రాధాన్యం కల్పించాలి

**పీఆర్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు యూవీ గిరి**

**చింతపల్లి/గూడెంకొత్తవీధి, జనవరి 3:** మహిళ ఉపాధ్యాయులకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరంవుందని పీఆర్‌టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు యూవీ గిరి తెలిపారు. బుధవారం జీకేవీధి, చింతపల్లి మండలాల్లో రింతాడ, చింతపల్లి(బాలికలు) గిరిజన సంక్షేమ శాఖ బాలిక ఆశ్రమ పాఠశాల్లో పీఆర్‌టీయూ నాయకులు సావిత్రబాయి పూలే జయంతిని పురస్కరించుకుని మహిళ ఉపాధ్యాయుల దినోత్సవాన్ని నిర్వాహించారు. ఈసందర్భంగా పాఠశాలల మహిళ ప్రధానోపాధ్యాయులు రాజ్యలక్ష్మి, కోరాబు రాజేశ్వరిలను సన్మానించారు.

ఈ కార్యక్రమంలో ఏటీడబ్ల్యూవో చంద్రశేఖరరావు, హెచ్‌డబ్ల్యూవో పసుపులేటి వినాయకరావు, ఎంఈవో ప్రసాద్, పీఆర్‌టీయూ అధ్యక్షుడు, నాయకులు వసుపరి సామ్యుల్, సువర్ణరాజు, కుడుముల వెంకట రమణ, గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సేవా రాజరావు పాల్గొన్నారు.


హెచ్ఎం రాజేశ్వరిని సన్మానిస్తున్న దృశ్యం

### జీకే వీధి మాజీ సర్పంచ్ నారాయణరావు మృతి

**గూడెంకొత్తవీధి, జనవరి 3:** టీడీపీ సీనియర్ నాయకుడు, జీకేవీధి మాజీ సర్పంచ్ వండలం నారాయణరావు అనారోగ్యంతో మృతి చెందారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న నారాయణరావు మంగళవారం రాత్రి మరణించారు. ఆయన మృతికి టీడీపీ మండల అధ్యక్షుడు కొర్ర బలరామ్ సానుభూతిని వ్యక్తంచేశారు.

## ఊటీని సందర్శించిన ఆదివాసీ రైతులు

**గూడెంకొత్తవీధి, జనవరి 3:** చింతపల్లి, జీకే వీధి మండలాలకు చెందిన ఆదివాసీ రైతులు విజ్ఞానయాత్రలో భాగంగా ఊటీని సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సేంద్రియ పంటలను ప్రోత్సహిస్తున్న విషయం పాఠకులకు తెలిసిందే.
ఈనేపథ్యంలో గిరిజన ప్రాంతాల్లో ఆదివాసీ రైతులతో సేంద్రియ పద్ధతిలో కూరగాయల సాగుచేయించే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం లీఫ్ కంపెనీకి అప్పగించారు. ఈమేరకు లీఫ్ కంపెనీ ప్రతినిధులు రెండు మండలాల్లో రింతాడ, కొత్తపాలెం, చౌడుపల్లి గ్రామాలకు చెందిన ఆదివాసీ రైతులు 20 మందిని ఊటీకి తీసుకునివెళ్లారు. అక్కడ రైతులు సేంద్రియ పద్ధతిలో సాగుచేస్తున్న క్యారెట్, బీట్‌రూట్, బ్రకోలీ, నూల్‌కోల్ పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా హెచ్‌వో క్రాంతి మాట్లాడుతూ లీఫ్ సంస్థ ఈటూర్‌ని ఏర్పాటు చేశారన్నారు. ఈవిజ్ఞాన యాత్ర రైతులకు ఉపయోగకరంగా వుంటోందన్నారు. ఈవిజ్ఞానయాత్రలో ఎంపీఈవోలు శోభన్ తదితరులు పాల్గొన్నారు.


ఊటీలో సేంద్రియ సాగుపై సూచనలు ఇస్తున్న శాస్త్రవేత్తలు

### నిస్సీ చిల్డ్రన్ హోమ్‌కు జియో వితరణ

**తారువ (దేవరాపల్లి), జనవరి 3:** మండలంలోని తారువ గ్రామంలో నిస్సి చిల్డ్రన్ అనాధ బాలికల వసతిగృహంకు జియో సిబ్బంది వారికి అవసరమయ్యే నిత్యవసర సరుకులతో పాటు వసతి, వివిధ రకాల భవనాలను రూ.60వేలు, రూ.45వేలు, రూ.15వేలు విలువచేసే సామగ్రిని అందజేశారు. జియో విశాఖపట్నంలో పని చేస్తున్న సిబ్బందితోపాటు డిప్యూటీ మేనేజర్ గౌరీప్రసాద్ పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి

### మండల ప్రత్యేకాధికారి శైలజ

**మాడుగుల, జనవరి 3 :** ప్రజా సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకే జన్మభూమి గ్రామసభలను నిర్వహిస్తున్నామని మండల ప్రత్యేకాధికారి కె.శైలజ అన్నారు. బుదవారం మండలంలోని సాగరం, జంపెన సత్యవరం, గాదిరాయి గ్రామాల్లో జన్మభూమి-మావూరు సభలు జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన వారంతరికీ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, రేషన్‌కార్డులు, పింఛన్‌ల కోసం ఇంత వరకూ దరఖాస్తు చేసుకోని వారుంటే పరిశీలించి వారికి వాటిని అందజేస్తామని అన్నారు. సత్యవరం, గాదిరాయి గ్రామాల్లో తహసీల్దార్ ఎల్.రామారావు మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ప్రజలు సహకరించాలని, ఎటువంటి సమస్యనైనా నేరుగా అధికారుల దృష్టికి తీసుకు రావాలని అన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలను ఆయా గ్రామాల వారు తెలియజేశారు. ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి శైలజ

### అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

**రొంగలినాయుడుపాలెం (కె.కోటపాడు), జనవరి 3 :** అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు మంజూరు చేస్తామని నియోజకవర్గ ప్రత్యేకాధికారి ఎన్.గోవిందరాజులు, మండల కో-ఆర్డినేటింగ్ అధికారి డీవీ రమణమూర్తి అన్నారు. బుధవారం మండలంలోని రొంగలినాయుడుపాలెం, గొండుపాలెం, లంకవానిపాలెం, పింద్రంగి గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి-మాఊరు గ్రామభల్లో వారు మాట్లాడుతూ గత ఏడాదిల జన్మభూమిలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు రేషన్‌కార్డులు, పింఛన్లు, పక్కాగృహాలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ప్రజలు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేందుకు ముందుకు రావాలని కోరారు. అనంతరం వైద్యం-ఆరోగ్యం-ఆనందం అంశంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఎంపీపీ సబ్బవరపు పుష్పవతి మాట్లాడుతూ జన్మభూమి ద్వారా రాజకీయాలకు అతీతంగా పథకాలు మంజూరు చేస్తామన్నారు. పింద్రంగిలో ర్యాలీ నిర్వహించారు. ప్రాధమిక పాఠశాలలో మహిళలు వేసిన రంగువల్లును పరిశీలించారు. అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను పరిశీలించారు. తహసీల్దార్ బీఏ రాణి, ఎంపీడీవో సీహెచ్..సుబ్బలక్ష్మి, వైస్ ఎంపీపీ బండారు మంగపతి, సర్పంచ్‌లు వంటాకు శ్రీను, రొంగలి సత్యవతి, అవగడ్డ సొంబాబు, సింగంపల్లి రమణమ్మ, ఎంపీటీసీ సభ్యులు కొల్లి లక్ష్మి, కొరుపోలు లక్ష్మి, తెలుగు యువత జిల్లా అధ్యక్షుడు జూరెడ్డి రాము, వెలుగు ఏపీఎం బండారు చంద్రకళ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు పీవీవీరత్నం తదితరులు, పాల్గొన్నారు.



కె.కోటపాడు : గొండుపాలెం సమావేశంలో మాట్లాడుతున్న రమణమూర్తి

### సమస్యలపై గిరిజనుల నిలదీత

**దేవరాపల్లి, జనవరి 3:** రెండోరోజు జన్మభూమి కార్యక్రమం నిలదీతలు, వాగ్వివాదాలతో మొదలయ్యింది. మండలంలోని తామరబ్బ, చింతలపూడి, రైవాడ గ్రామాల్లో బుధవారం జన్మభూమి మా ఊరు కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా తామరబ్బలో ప్రతిపక్ష పార్టీకి చెందిన కొంతమంది గిరిజనులు గ్రామాల్లో సాధికారమిత్రలను సర్పంచ్‌లకు తెలియకుండా ఎలా వేశారని అధికారులను నిలదీశారు. అలాగే గ్రామాల్లో ఇందిరమ్మ గృహాలు, చంద్రన్న బీమా పథకాల అమలులో స్థానిక నాయకులకు, ప్రజాప్రతినిధులకు తెలియకుండా ఎలా ఇస్తున్నారని అడిగారు. పింఛన్‌లు జన్మభూమిలో ఇస్తామని ప్రకటించి తీరా గ్రామసభల్లో త్వరలో పింఛన్‌లు ఇస్తామని చెప్పడం అన్యాయమన్నారు. ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు మాట్లాడుతూ సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. రైవాడలో జడ్పీటీసీ సభ్యురాలు గాలి వరలక్ష్మి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రత్యేక అధికారి జి.మహలక్ష్మి, ఎంపీడీవో డి.చంద్రశేఖర్, తహసీల్దార్ వైఎస్.నాగరాజు పాల్గొన్నారు.

## కలిసికట్టుగా పని చేయాలి

### జీసీసీ ఎండీ, జన్మభూమి ప్రత్యేకాధికారి రవిప్రకాష్

**తునివలస (చీడికాడ), జనవరి 3:** మండలంలోని తునివలసలో బుధవారం జన్మభూమి గ్రామసభ జరిగింది. జీసీసీ ఎండీ, జన్మభూమి ప్రత్యేకాధికారి ఎ.రవ్రకాష్, ఎంపీడీవో ఆర్ఎం గ్లాడ్స్, తహసీల్దార్ పి.భాగ్యవతి, ఈవోపీఆర్డీ బి.చైతన్య, ఎంపీటీసీ సభ్యురాలు ఓ.చిటమ్మ, సర్పంచ్ కశిరెడ్డి కొండమ్మ ఉప సర్పంచ్ కె.రామారావు, సమాచార ఐక్యవేదిక మండల అధ్యక్షుడు పాటూరి రమణ తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఎంపీడీవో గ్లాడ్స్ ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం జన్మభూమి ప్రత్యేకాధికారి రవిప్రకాష్ మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసికట్టుగా పని చేసినప్పుడే గ్రామాభివద్ధి సాధ్యమవు తుందని అన్నారు. సర్పంచ్ పడాల అప్పలనాయుడు మాట్లాడుతూ, సాధికారత మిత్రలను సర్పంచ్‌లకు తెలియజేయకుండా అధికారులు ఇష్టమొచ్చినట్లు నియమించారన్నారు. ఎంపీపీ కుచ్చు కళావతి, మండల ప్రత్యేక అధికారి టి.సత్యనారాయణ, ఐసీడీఎస్ పీవో అనంతలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు రాకోట వెంకట సత్యానారాయణ, టీడీపీ మండల అధ్యక్షుడు పేరపు కొండబాబు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రవిప్రకాష్

## టీడీపీతోనే అన్ని కులాలకూ న్యాయం : సర్పంచ్ చిన్నమ్మలు

**దేవరాపల్లి, జనవరి 3:** అన్ని కులాలకు న్యాయం జరిగేలా పించన్లు మంజూరు చేస్తు పేదలకు అండగా తెలుగుదేశం పార్టీ ఉందని సర్పంచ్ కిలపర్తి చిన్నమ్మలు అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామంలో వీవర్స్‌కోటాలో మంజూరైన పింఛన్‌లను ఆమె చేతులమీదుగా అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, వీల్లలాగే శెట్టిబలిజలకు త్వరలో పింఛన్‌లు మంజూరు అవుతాయని అన్నారు. గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు త్వరలో పింఛన్‌లు మంజూరు అవుతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు సోమిరెడ్డి సత్యవతి, పంచాయతీ ఈవోపీఆర్‌డీ ఎన్.ఎరకయ్య, పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


పింఛన్‌లు అందజేస్తున్న సర్పంచ్

## పాడిరైతులకు బోనస్ పంపిణీ

దేవరాపల్లి, జనవరి 3: విశాఖ డెయిరీ పాడిరైతుల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని విశాఖ డెయిరీ ట్రస్టుబోర్డు డైరెక్టర్ గొర్లె గోవింద అన్నారు. మండలంలోని ఎం.అలమండ విశాఖ డెయిరీ పాల కేంద్రంలో సంఘ సభ్యులు 260మందికి సంక్రాంతి బోనస్‌గా రూ.4లక్షల 36వేల 833లు ఆయన చేతులమీదుగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, విశాఖ డెయిరీ నుంచి రాయితీపై పాడిగేదెలు కొనుగోలుకు వడ్డీలేని రుణాలు మంజూరు చేసి పాడిరైతులకు ప్రమాదబీమా, పశువులకు బీమా విశాఖ డెయిరీ నుంచి కల్పిస్తున్నామని అన్నారు. పాడి రైతులు నాణ్యమైన పాలను సరఫరా చేసి సంఘాన్ని మరింత అభివృద్ధి చేయాలని అన్నారు. ప్రైవేట్ డెయిరీలకు పాలు పోయడం వల్ల రైతులు నష్టపోతున్నారని, రైతులకు ఎటువంటి కార్యక్రమాలు చేయరని అన్నారు. డెయిరీకి పాలుపోసి రైతులు డెయిరీ అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ టి.గోవిందరావు, వేతన కార్యదర్శి చీపురుపల్లి శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



## సంక్షిప్తం



పశువులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

### తునివలస, మంచాల గ్రామాల్లో పశువైద్య శిబిరాలు

**చీడికాడ, జనవరి 3:** మండలంలోని మంచాల, తునివలస గ్రామాల్లో బుధవారం పశువైద్య శిబిరాలు జరిగాయి. మంచాలలో 37పశువులకు, తునివలసలో 42పశువులకు తనిఖీలు చేశారు.అవసరమైన మేరకు మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో పశువైద్యాధికారులు కె.భాస్కరరావు, అల్ఫోన్సా, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### ఉపాధ్యాయినులకు వ్యాస రచన పోటీలు

**కె.కోటపాడు, జనవరి 3 :** తొలి జాతీయ ఉపాధ్యాయిని సంఘ సంస్కర్త సావిత్రి బాయ్‌ఫులే జయంతి సందర్భంగా యూటీఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయినులకు వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్నట్టు యుటిఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు దొగ్గ శ్రీనివాస్, కె.రాజేంద్రకుమార్ తెలిపారు. నవ సమాజంలో మహిళా ఉపాధ్యాయినుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలుంటాయని, ఒక పేజీకి మించకుండా రాసి ఆ వ్యాసాన్ని ఎ.కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ జిల్లా కౌన్సిలర్ జె.అమృతరావు, ప్రధాన కార్యదర్శి రాజేంద్రకుమార్‌కు ఈ నెల 5న అందజేయాలని కోరారు. ఈ అవకాశాన్ని ఉపాధ్యాయినులు వినియోగించుకోవాలని వారు కోరారు.

### నేడు నాలుగు గ్రామాల్లో జన్మభూమి-మాఊరు సభలు

**మాడుగుల, జనవరి 3:** మండలంలో నాలుగు గ్రామాల్లో గురువారం ఉదయం పది గంటల నుంచి జన్మభూమి కార్యక్రమం నిర్వహిస్తునట్లు ఎంపీడీవో ఎస్. డేవిడ్‌రాజ్ పేర్కొన్నారు. తహసీల్దార్ ఎల్.రామారావు బృందం పొంగలిపాక, కింతలి, ఎంపీడీవో బృందం వీజే పురం, వొమ్మలి గ్రామాల్లో జరిగే సభల్లో పాల్గొంటాయని ఆయన తెలిపారు.

### సినిమా గైడ్

| | |
|---|---|
| సాయిసిరీమేక్స్ | ఒక్క క్షణం |
| శ్రీసాయిలక్ష్మి | 2 కంట్రీస్ |
| సాయిలక్ష్మి(ఏసీ) | ఎంసీఏ |
| పూర్ణ | హలో |

## నేటి నుంచి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

మైచర్లపాలెం(చోడవరం రూరల్), జనవరి 3: సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా మండలంలోని మైచర్లపాలెంలో గురువారం నేటి నుంచి 16 వరకూ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ బూరె కనకనరసింహం తెలిపారు. విజేత జట్లకు వరుసగా రూ.10 వేలు, రూ.6 వేలు, రూ.3 వేలు అందజేస్తామని పేర్కొన్నారు. పోటీలలో పాల్గొనేందుకు రూ.200 నామినేషన్ ఫీజు చెల్లించాలన్నారు. 14 నుంచి 16 వరకూ గల్లీక్రికెట్ మ్యాచ్‌లు నిర్వహిస్తున్నామని, ఆసక్తి గలవారు రూ.వంద చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.



అదనపు భవనాల నిర్మాణానికి వేసిన శిలాఫలకం

## అదనపు భవనాలు నిర్మించాలి

**ఎంపీటీసీ సభ్యురాలు అన్నపూర్ణ**

విజయరామరాజుపేట (బుచ్చెయ్యపేట) జనవరి 3 : విజయరామరాజుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదనపు భవనాలను నిర్మించాలని ఎంపీటీసీ సభ్యురాలు అన్నపూర్ణ మండల కో ఆర్డినేటర్ కేశవ్ పొండాను కోరారు. ఉన్న గదులు సరిపోకపోవడంతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఐదు గదుల నిర్మాణానికి రూ.42 లక్షలు మంజూరయ్యాయని, వీటికి టెండర్లు కూడా ఖరారయ్యాయని పేర్కొన్నారు. గత ఏడాది ఆగస్టు 14న చోడవరం ఎమ్మెల్యే రాజు నిర్మాణ పనుకు శంకుస్థాపన చేశారన్నారు. ఇ జరిగి ఐదు నెలలు గడుస్తున్నా భవన నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడం శోచనీయమన్నారు. సత్వరం అదనపు భవనాల నిర్మాణ పనులు చేపట్టేలా చర్యలు చేపట్టాలని ఆమె కోరారు.

## కౌమార బాలికలకు అవగాహన

చోడవరం టౌన్, జనవరి 3: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులకు కౌమార దశలో వచ్చే మార్పులు, సమస్యలు, ఆహార నియమాలపై చోడవరం సీహెచ్‌సీ యువ కౌన్సిలర్ సిరినా బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ రావు పాల్గొన్నారు.

## విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

చోడవరం టౌన్, జనవరి 3: విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ ఈపీడీసీఎల్ ఏడీఈ పోతల చెల్లిబాబుకు చోడవరం సబ్‌డివిజన్ ఐక్యవేదిక కార్మికులు బుధవారం వినతిపత్రం అందజేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమానపనికి సమాన వేతనం చెల్లించాలని, దళారీ వ్యవస్థను రద్దుచేసి నేరుగా జీతాలు ఇవ్వాలని, కాంట్రాక్టు కార్మికుల సర్వీసు క్రమబద్ధీకరించాలని, ప్రమాదంలో మరణించిన కాంట్రాక్టు కార్మికుని కుటుంబాలకు రూ.1 లక్ష లు నష్టపరిహారంగా చెల్లించాలని డిమాండ్ చేశారు.

## పాడి రైతులకు బోనస్ పంపిణీ

ఎం.కొత్తపల్లి(చోడవరం రూరల్) జనవరి 3: మండలంలోని ఎం.కొత్తపల్లి పాల ఉత్పత్తిదారుల సంస్థలో 46మంది సభ్యులకు సంక్రాంతి కానుకగా రూ.81,522లు బోనస్‌ను బుధవారం పంపిణీ చేశారు. విశాఖ డెయిరీ ఏరియా సూపర్‌వైజర్ కనిశెట్టి ముత్యాలనాయుడు, పాల సంఘం అధ్యక్షుడు దేవర శ్రీను, సొసైటీ వేతన కార్యదర్శి నంబారు కొండారావు, బోర్డు డైరెక్టర్లు బోడి నాగేశ్వరరావు, నంబారు ఈశ్వర్రావు, తదితరులు పాల్గొన్నారు.

# బోగస్ వయసు నమోదుపై విచారణకు ఆదేశం

- మండలంలో 500 పైగా బోగస్ వృద్ధులు?
- ఈకేవైసీలో వయసు దిద్దుబాటు
- ఒక్కొక్కరి నుంచి రూ.5వేల వరకూ వసూలు చేశారని ఆరోపణ

బుచ్చెయ్యపేట : బోగస్ వృద్ధుల నిగ్గుతేల్చాలని జిల్లా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు అధికారులకు జారీచేసిన ఆదేశాలు మండలంలోని అక్రమార్కుల్లో గుబులు రేపింది. ఈ ఏడాది ఎలక్ట్రానిక్ నో యూ కస్టమర్ సెంట్రల్ సర్వర్ (ఈకేవైసీ) కొందరికి వరంగా మారింది. దీంతో మండలవ్యాప్తంగా దళారులు, స్థానిక నాయకులు బోగస్ పింఛన్ల కోసం తెరలేపారు. డిమాండ్‌ను బట్టి ఒకొక్క పింఛన్ కోసం రూ.2 వేల నుంచి రూ.5 వేల వరకు వసూలు చేశారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. మండలంలో వృద్ధాప్య, వితంతవు, వృద్ధుల పింఛన్ల కోసం 32 గ్రామ పంచాయతీల నుంచి 1563 మంది దరఖాస్తులు చేసుకున్నారు. ఇందులో 900 పైగా వృద్ధుల పింఛన్ కోసం దరఖాస్తులు రావడంతో అధికారులు కంగుతిన్నారు. మహా అయితే అన్ని రకాల పింఛన్లు వెయ్యి లోపే ఉంటాయని అధికారులు ప్రాథమిక అంచనా వేశారు.. తమ అంచనాలను తల్లకిందులు చేస్తూ ఒక్క వృద్ధుల పింఛన్ కోసమే అత్యధిక దరఖాస్తులు అందడం వారిని అయోమయానికి గురిచేసింది. వాస్తవానికి రాష్ట్ర సర్వర్‌లో వయస్సు దిద్దుబాటు జరగదు. దీంతో సెంట్రల్ సర్వర్ అయిన ఎలక్ట్రానిక్ నో యు కస్టమర్ (ఈ కేవైసీ)లో వయస్సు దిద్దుబాటుకు అవకాశం ఉండడంతో అక్రమార్కులకు వరంగా మారింది. ఈకేవైసీలో వయస్సు దిద్దుబాటు జరిగిన 72 గంటల్లో మారిన వయస్సుతో ఆధారకార్డు వచ్చేస్తోంది. మొదట రావికమతం మండలంలోని ఒక గ్రామంలో ఓ మహిళ ఈకేవైసీ ద్వారా వయస్సు మార్పిడి చేసేది. ఆమెతో పాటు చీడికాడకు చెందిన ఒక ప్రైవేటు వ్యక్తి కూడా వయసు దిద్దుబాటు చేస్తుండటంతో భారీ ఎత్తున ఈ ప్రక్రియ జరిగింది. మండలంలో పలు గ్రామాల్లో స్థానిక నాయకులు, దళారులు కుమ్మక్కై వయస్సు తక్కువగా ఉన్నా, వృద్ధాప్య పింఛన్ ఇప్పిస్తామని తెలపడంతో అనర్హులు వారు అడిగినంత డబ్బు ఇచ్చేశారు. దీంతో 55 సంవత్సరాలు నిండని వారు వయస్సును 65సంవత్సరాలు పైబడినట్లు దిద్దుబాటు చేసిన ఆధార్ కార్డులతో వృద్ధాప్య పింఛన్ల కోసం మీసేవ, ఈ సేవ కేంద్రాల ద్వారా దళారులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేశారు. బుచ్చెయ్యపేట, వడ్డాది, కొండెంపూడి, చింతపాక, గున్నెంపూడి, కందిపూడి, మంగళాపురం, మల్లాం, పెదమదీనా, పీపీ అగ్రహారం, రాజాం, పోలేపల్లి, ఆర్.శివరామపురం, విజయరామరాజుపేట, కేపీ.అగ్రహారం, ఆర్.భీమవరం, చిన్నయ్యపాలెం, చిట్టియ్యపాలెం, ఎల్‌బీపీ.అగ్రహారం, లోపూడి గ్రామాల్లో పింఛన్ల కోసం అధిక సంఖ్యలో దరఖాస్తులందాయి. ఈ గ్రామాల్లోనే వృద్ధుల పింఛన్ల కోసం కేవైసీ ద్వారా వయస్సు దిద్దుబాటు అధికంగా జరిగిందని అనుమానిస్తున్నారు. దీనిపై అధికారులు విచారణ చేపట్టనున్నారని తెలియడంతో దళారులు హడలిపోతున్నారు. పింఛన్లు మంజూరు కాకపోతే డబ్బులిచ్చిన వారి నుంచి ఎటువంటి ప్రక్రియను ఎదుర్కోవలసి ఉంటుందోనని దళారులతోపాటు స్థానిక నాయకుల్లో కొందరు హడలిపోతున్నారు.ఎంపీడీవో టి.కొండలరావును వివరణ కోరగా, దరఖాస్తుల్లో పేర్కొన్న వయస్సును పల్స్ సర్వేలో వయస్సుతో సరిచేస్తూ అ క్రమాలు వెలుగు చూస్తాయన్నారు. దర్యాప్తు పూర్తయిన తరువాత అర్హులకు పింఛన్లు మంజూరు చేస్తామన్నారు.

## పశుగ్రాస క్షేత్రాల పరిశీలన

కొమరవోలు (రోలుగుంట), జనవరి 3 : పాడి పరిశ్రమను ఆదుకోనేందుకు ప్రభుత్వం చేయూతనిస్తుందని పశుసంవర్ధక ఏడీ రాజ్‌గోపాల్ అన్నారు. బుధవారం కొమరవోలులో రైతులు వేసిన పశుగ్రాస క్షేత్రాలను పరిశీలించారు. పశుగ్రాస క్షేత్రాలతో పాటు సైలేజ్ (పాతరగడ్డి)ని రైతులకు రాయితీపై ప్రభుత్వం అందిస్తుందన్నారు. రావికమతం, రోలుగుంట పశు వైద్య కేంద్రాల పరిధిలో 100 టన్నుల వరకు గడ్డిని రైతులకు పంపిణీ చేశామని తెలిపారు. ఈ గడ్డి కిలో రూ. 6 కాగా రాయితీ పోను రూ.2లకే అందిస్తున్నామన్నారు. వేసవిలో పశుగ్రాసం కొరతను అధిగమించేందుకు పశుగ్రాస క్షేత్రాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఆయన వెంట పశువైద్యాధికారి అనిల్‌కుమార్, గోపాలమిత్ర శెట్టివెంకటరమణ ఉన్నారు.



పశుగ్రాస క్షేత్రాలను పరిశీలిస్తున్న పరిశీలిస్తున్న రాజ్‌గోపాల్

# ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం: సీహెచ్‌వో రాజేశ్వరమ్మ



మాట్లాడుతున్న సీహెచ్‌వో రాజేశ్వరమ్మ

శేమునాపల్లి (చోడవరం రూరల్), జనవరి 3: ప్రజలకు అవసరమైన ఆరోగ్య సేవలను అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు అందిస్తున్నాయని, వాటన్నిటినీ సద్వినియోగ పరచుకోవాలని గవరవరం సీహెచ్‌వో హెచ్.రాజేశ్వరి అన్నారు. మండలంలోని శేమునాపల్లిలో బుధవారం జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యం-ఆనందం అంశంపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఉచిత కాల్‌తో ఆదుకునే 108, 102, 104తో పాటు ఎన్‌టీఆర్ వైద్యసేవ, వైద్య విద్యార్థులచే స్వాస్థ్య విద్యావాహిని, ఉచిత డయాలసిస్, ఆరోగ్యరక్ష, ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ యోజన, జననీ సురక్ష యోజన, జనని శిశు సురక్ష, ప్రధానమంత్రి మాతృవందన యోజన..ఇలా ప్రజల ఆరోగ్యం కోసం అనేక పథకాలు, కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

అంకుపాలెం(చోడవరం రూరల్), జనవరి 3: మండలంలోని అంకుపాలెం గ్రామ శివారు గోవిందమ్మ కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు ఎంవీ స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ మజ్జి విజయలక్ష్మి, స్త్రీవిముక్తి సంఘటన జిల్లా కన్వీనర్ ఓటీవీఎస్.లక్ష్మీకుమారి తదితరులు సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాలికల విద్యాభివృద్ధికి సావిత్రిబాబి చేసిన కృషిని వివరించారు. మజ్జి నాగేశ్వరరావు, ఎం.సరస్వతిదేవి, ఎ.మహేశ్వరి, పి.భాగ్యలత, వై.లక్ష్మీదేవి, విద్యాకమిటీ ఛైర్మన్ రామదాసు, నాగమణి తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని ప్రేమ సమాజంలో సావిత్రిబాయి జయంతి నిర్వహించారు. ప్రేమసమాజం రాజు, చోడవరం ఫారెస్ట్ రేంజర్ రాంనరేష్ బర్లంగి, ఆర్క్ ప్రసాద్, దేముడు పాల్గొన్నారు.

## సంక్షిప్తం



సమావేశంలో మాట్లాడుతున్న హెచ్ఎం కృష్ణకుమారి

### పరీక్షల సమయంలో తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలి

చోడవరం, జనవరి 3: పదో తరగతి పరీక్షలు దగ్గరవుతున్న సమయంలో విద్యార్థుల పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పట్టణంలోని బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని డి.కృష్ణకుమారి సూచించారు. పాఠశాల ఆవరణలో విద్యార్థినుల తల్లిదండ్రులతో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ పరీక్ష సమయంలో విద్యార్థులకు కొంతమేర భయాందోళనలు ఉండటం సహజమని, వాటిని అధిగమించేందుకు పాఠశాల పరంగా శ్రద్ధ తీసుకుంటున్నామని, ఇంటి వద్ద కూడా అటువంటి శ్రద్ధ తీసుకోవాలనికోరారు.

### కుక్కల దాడిలో లేగదూడ మృతి

లక్కవరం (చోడవరం రూరల్) జనవరి 3: మండలంలోని లక్కవరం గ్రామ శివారు మారుతీనగర్ కళ్లాల వద్ద సీరంరెడ్డి దేముళ్లుకు చెందిన లేగదూడపై మంగళవారం రాత్రి కుక్కలు దాడి చేయడంతో మృతి చెందింది. ఈ దాడిలో లేగదూడ వెన్నుపైభాగంలో పెద్ద రంధ్రం చేయడంతోపాటు చెవి, ఇతర శరీర బాగాలపైన గాయపరిచాయి. సాయంత్రం పాకలో కట్టి ఇంటికి వెళ్లి తిరిగి తెల్లవారుజామున వచ్చి చూసేసరికి లేగదూడ తీవ్ర గాయాలతో మృతిచెంది ఉందని దేముళ్లు తెలిపాడు.

### రైతులకు అందుబాటులో సైలేజ్‌గడ్డి

లక్ష్మీపురం(చోడవరం రూరల్), జనవరి 3: పశువుల మేతకు అవసరమైన సైలేజ్‌గడ్డి రైతులకు అందుబాటులో ఉందని గవరవరం పశువైద్యాధికారి ప్రశాంత్‌కుమార్ బుధవారం తెలిపారు. మండలంలోని లక్ష్మీపురం, ఖండిపల్లి గ్రామానికి చెందిన ఏడుగురు రైతులు 22.5టన్నులు పాతరగడ్డి కావాలని రీడ్స్ యాప్ ద్వారా బుకింగ్ చేసి మిసేవ ద్వారా సుమారు రూ.45వేలు కట్టడంతో బుధవారం లక్ష్మీపురం గ్రామా'నికి పశ్చిమగోదావరి జిల్లా ప్రసాద్ సీడ్స్ తయారీదారులు నుండి లారీలో పాతరగడ్డి చేరిందన్నారు. ఒక్కో బేల్ 321 కిలోలు బరువు ఉండగా, మొత్తం 70బేల్స్ రావడం జరిగిందని, తయారు చేసిన నెల రోజుల వ్యవధిలో దీనిని వాడాలని, బేల్ ఓపెన్ చేసిన 12రోజుల్లోగా వాడేయాలని సూచించారు. సైలేజ్‌గడ్డి వాడకం ద్వారా పాల దిగుబడి, వెన్నశాతం పెరుగుతుందని, మరిన్ని వివరాలకు తనను సంప్రదించాలని కోరారు.

### గ్రామాల్లో హరిదాసుల సందడి



**కృష్ణాదేవిపేట, జనవరి 3 :** గ్రామాల్లో హరిదాసుల సందడి మొదలైంది. ధనుర్మాసం ప్రారంభం నుంచి నెల రోజుల పాటు వారు గ్రామాల్లో తిరుగుతారు. వారి రాకతో పల్లెలు సందడిగా మారుతున్నాయి. ఏఎల్పు రం, చోద్యం, కృష్ణాదేవిపేట, లింగంపేట, నాగాపురం గ్రామాల్లో ప్రతి రోజూ హరిదాసులు నృత్య ప్రదర్శన, గేయాలతో వీధుల్లో తిరుగతూ సందడి చేస్తున్నారు.



చెట్టుపల్లిలో గర్భిణిలకు సీమంతాలు చేస్తున్న అధికారులు



జెడ్.గంగవరం సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్



కొంగశింగిలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ వేణుగోపాల్

# సమస్యల పరిష్కారానికి వేదిక

- **జన్మభూమి-మావూరుతో పేదలకు ప్రయోజనం**
- **మున్సిపల్ చైర్‌పర్సన్ చింతకాయల అనిత**

**నర్సీపట్నం టౌన్, జనవరి 3 :** ప్రజాసమస్యల పరిష్కారానికి చక్కని వేదిక జన్మభూమి-మాఊరు కార్యక్రమం అని మున్సిపల్ చైర్‌పర్సన్ చింతకాయల అనిత అన్నారు. మున్సిపాలిటీలోని 5, 6, 7, 9 వార్డుల్లో బుధవారం జన్మభూమి సభలు జరిగాయి. 5, 9 వార్డుల్లో జరిగిన కార్యక్రమానికి చైర్‌పర్సన్ అనిత, మున్సిపల్ కమిషనర్ సురేంద్రల బృందం హాజరు కాగా, 6, 7 వార్డుల్లో జరిగిన సభకు డీఎఫ్‌వో జి. శేఖర్‌బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ సన్యాసిపాత్రుడు, డీఈ కామేశ్వరరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వచ్చేనెల జీ ప్లస్-2 ఇళ్లకు శంకుస్థాపన చేస్తామన్నారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు, లబ్ధిదారులకు రేషన్ కార్డులు, చంద్రన్నబీమా బాండ్లు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రుత్తల కృష్ణ, రావాడ నాయుడు, గానుగుల శైలజ, ఆడారి రమణమ్మ, చెరుకూరి సత్యనారాయణ, జాలుమూరి బంగారాజు, పైల గోవిందరావు, టీడీపీ జిల్లా కార్యదర్శి రుత్తల చినరమణ, నాయకులు గానుగుల రమణబాబు, మళ్ల గణేష్, రుత్తల చిన్న, లాలం మురళి, పాల్గొన్నారు.



ఏడో వార్డులో గర్భిణులకు సీమంతాలు

#### పక్కాగా సంక్షేమ పథకాలు అమలు

**నర్సీపట్నం రూరల్, జనవరి 3 :** ప్రజాసమస్యల పరిష్కారానికే జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నామని జన్మభూమి డివిజనల్ ప్రత్యేకాధికారి, డీఎఫ్‌వో డా. జి. శేఖర్‌బాబు అన్నారు. చెట్టుపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జన్మభూమిలో సమస్యల పరిష్కారానికి అందరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రతపై వివరించారు. అలాగే ఐసీడీఏస్ అధికారులు బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. అలాగే కొత్తగా మంజూరైన రేషన్‌కార్డులు, చంద్రన్న కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎం. వెంకయ్యమ్మ, మండల ప్రత్యేకాధికారిణి మహాలక్ష్మి, సీడీపీఓ ఎం.శ్రీకళ, తదితరులు పాల్గొన్నారు.

#### పార్టీలకు అతీతంగా పథకాలు

**కృష్ణాదేవిపేట, జనవరి 3 :** ప్రభుత్వ సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా అందజేస్తున్నామని గొలుగొండ జెడ్పీటీసీ సభ్యుడు చిటికెల తారక వేణుగోపాల్ అన్నారు. కొంకశింగి గ్రామంలో జరిగిన జన్మభూమి సభలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి ఆర్. శ్రీనివాసరావు, సర్పంచ్ చెల్లూరి సత్యనారాయణ, ఈఓపీఆర్‌డీ వై. త్రిమూర్తులు, ఏపీఎం రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

#### అర్హులందరికీ పింఛన్లు

**దుంగలవానిపాలెం (మాకవరపాలెం), జనవరి 3 :** జన్మభూమి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జి. తారకేశ్వరి అన్నారు. జెడ్. గంగవరం, బయ్యవరం, తాడపాల గ్రామాల్లో జరిగిన జన్మభూమి సభల్లో ఆమె మాట్లాడారు. అర్హులందరికీ పింఛన్లు పంపిణీ చేశామని చెప్పగా స్థానికులు అడ్డుతగిలారు. అసలు జన్మభూమి జెడ్. గంగవరంలో నిర్వహించవలసి ఉండగా దుంగలవానిపాలెంలో సభ ఎందుకు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. దీనికితోడు జెడ్. గంగవరంలో నాలుగేళ్లుగా అర్హులు పింఛన్ల కోసం దరఖాస్తు చేస్తున్నా.. మంజూరు చేయడం లేదన్నారు. కార్పొరేషన్ రుణాలతో పాటు పింఛన్లు, రేషన్‌కార్డులు దుంగలవానిపాలెం ప్రజలే అందిస్తున్నారని ఆరోపించారు. దీనిపై టీడీపీ జిల్లా కార్యదర్శి సూర్యనారాయణ స్పందిస్తూ.. అర్హులందరికీ పింఛన్లు ఇస్తామని చెప్పారు. జెడ్. గంగవరంలో ఏవైనా సమస్యలు ఉంటే రాత పూర్వకంగా ఇస్తే మంత్రి దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిన్నయమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు రామునాయుడు, ఎంపీడీఓ ఉదయశ్రీ, దుంగలవానిపాలెం సర్పంచ్ అప్పలనాయుడు, వైస్ ఎంపీపీ వెంకటరమణ, సర్పంచ్ నాగమణి, సత్యవతి, పాల్గొన్నారు.

### 'చంద్రన్న బీమాతో పేదలకు చేయూత'

**కృష్ణాదేవిపేట, జనవరి 3 :** చంద్రన్న బీమా పథకంతో పేదలకు ఆర్థిక భరోసా లభిస్తుందని చోద్యం సర్పంచ్ కోప్పోజు లక్ష్మి అన్నారు. బుధవారం ఆమె ఆ గ్రామానికి చెందిన నూకాలమ్మ కుటుంబ సభ్యులకు చంద్రన్న బీమా కింద రూ. 5 వేలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రభాకర్, టీడీపీ నాయకులు అప్పలనాయుడు, దేవాడ శేషు, శారద పాల్గొన్నారు.

### దద్దుగులలో వెలగని వీధిలైట్లు

**నాతవరం, జనవరి 3 :** సరుగుడు పంచాయతీ శివారు గ్రామం దద్దుగులలో రెండు నెలలుగా వీధి లైట్లు వెలగడం లేదు. దీంతో చీకటి పడిన తరువాత రాకపోకలకు స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్న పిల్లలు ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. గ్రామ చివర ఉన్న ఇళ్లలోకి పాములు వస్తుండడంతో చీకట్లో వీధుల్లోకి రావడానికి ఇబ్బందిగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీధి లైట్లు పాడైన విషయాన్ని పలుమార్లు పంచాయతీ పాలకులకు విన్నవించినా... పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా స్పందించాలని కోరుతున్నారు.

### రవాణా శాఖ కార్యాలయ స్థలం మంజూరుకు మంత్రి హామీ

**నర్సీపట్నం, జనవరి 3 :** నర్సీపట్నంలో రవాణా శాఖ కార్యాలయం నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని మంజూరు చేయడానికి మంత్రి అయ్యన్నపాత్రుడు ఆశాఖాధికారులకు హామీ ఇచ్చారు. ఈ మేరకు నర్సీపట్నం మండలంలోని జోగినాథునిపాలెం సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించాల్సిందిగా మంత్రి అధికారులను ఆదేశించారు. దీంతో రవాణా శాఖాధికారులు జోగినాథునిపాలెం ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు.



**నర్సీపట్నంలోని ధర్మసాగరం గ్రామంలో పోలీసు ఉన్నతాధికారులు బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ వైవీ రమణ, జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.**



సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్న దృశ్యం

### చెట్టుపల్లిలో సంక్రాంతి సంబరాలు

**నర్సీపట్నం రూరల్, జనవరి 3 :** మండలంలోని చెట్టుపల్లి ప్రభుత్వ పాఠశాలలో జన్మభూమి-సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ మేరకు డివిజన్ స్థాయిలో ఉన్న ఎనిమిది పాఠశాలల విద్యార్థులతో వినూత్న విద్య, సులభతరమైన విద్య, బొమ్మల కొలువు, బోధనోపకరణాల మేళా ఏర్పాటు చేశారు. సులభ పద్ధతిలో విద్యా బోధన గురించి ఏర్పాటు చేసి అక్షరాల వృక్షం అలరించింది. ఈ కార్యక్రమంలో డీఎఫ్‌వో శేఖర్‌బాబు, పాఠశాల కమిటీ చైర్మన్ అప్పలనాయుడు, యూత్ నాయకులు బి. రాజేష్, రాజు, సుభాన్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షిప్తం



రైతులకు బోనస్ అందజేస్తున్న రాజకుమారి

### పాడి రైతులకు బోనస్

**కృష్ణాదేవిపేట, జనవరి 3 :** గవిరంపేట, లింగంపేట గ్రామాల్లో 60 మంది పాడి రైతులకు విశాఖ డెయిరీ డైరెక్టర్ సీహెచ్ రాజకుమారి బుధ వారం రూ.2లక్షలు బోనస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాడి రైతుల సంక్షేమానికి విశాఖడెయిరీ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. గొలుగొండ మండలంలో రూ. 50 లక్షల వరకు రైతులకు బోనస్ అందిస్తు న్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరవాడ అప్పలనాయుడు, ఏరియా మేనేజర్ సత్యనారాయణ, సూపర్‌వైజర్ గంగేష్, వరలక్ష్మి, కార్యదర్శి సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

### ఆరోగ్య సూత్రాలపై అవగాహన

**కృష్ణాదేవిపేట, జనవరి 3 :** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రజలకు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పి స్తున్నామని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మడ్డు శ్రీని వాసరావు తెలిపారు. బుధవారం కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు కృష్ణాదేవిపేటలోని పలు వీధుల్లో తిరిగి ప్రజలకు ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. మరుగుదొడ్లు ఉన్నాయా ? లేదా అన్నది తెలుసు కోవడంతో పాటు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అంకరెడ్డి శ్రీనివాస్, నాగేశ్వరి, గోవిందు, శ్రీనివాసరావు, పూర్ణేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

### సినిమా గైడ్

శ్రీకన్య - ఎంసీఏ
కన్య - జమాంజీ-2
కన్యమినీ -ప్రాజెక్ట్‌జెడ్
సాయిశ్రీకన్య - ఒక్కక్షణం
రాజుమూవీమ్యాక్స్ -హలో
బంగార్రాజు - 2కంట్రీస్

## యూనిఫారాల పంపిణీ

**గుడివాడ(ఎస్.రాయవరం), జనవరి3 :** మండలంలోని గుడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యూనిఫారాలను గ్రామ సర్పంచ్ నల్లపురాజు వెంకట్రాజు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు బొట్టాలక్ష్మి, హెచ్ఎం వి.ఎస్.ఆర్ కల్యాణి, ఉపాధ్యాయుడు జోగినాయుడు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరాంపురం పశువైద్యశాలలో అందని సేవలు

- ఆరు నెలలుగా అవస్థలు
- జన్మభూమి సభల్లో ప్రశ్నిస్తున్న రైతులు
- నెల రోజుల్లో కొత్త వైద్యుడి నియామకం

శ్రీరాంపురం(పాయకరావుపేట), జనవరి 3 : మండలంలో శ్రీరాంపురం పశువైద్యశాలలో ఆరు నెలలుగా వైద్యసేవలు అందకపోవడంతో రైతులు, గొర్రెలు, మేకలు పెంపకందారులు అవస్థలు పడుతున్నారు. కనీసం కాంపౌండర్ కూడా అందుబాటులో ఉండక పశువులకు ప్రాథమిక వైద్య సేవలు అందడం లేదు. దీంతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చే పశువులకు సకాలంలో వైద్యసేవలు అందక మృత్యువాత పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో తాండవ నది అవతల ఉన్న 15 పంచాయతీల్లో సుమారు 3 వేల పాడి పశువులు, వేల సంఖ్యలో మేకలు, గొర్రెలు ఉన్నాయి. ఆయా ప్రాంతాల్లో వ్యాధుల బారిన పడిన పశువులను శ్రీరాంపురం పశువైద్యశాలకు తీసుకు వస్తుంటారు. అయితే ఆరు



నిత్యం తాళాలు వేసి ఉంటున్న ఆస్పత్రి

నెలలుగా వైద్యాధికారి లేక ఆసుపత్రికి తీసుకువస్తున్న పాడి పశువులకు సకాలంలో వైద్య సేవలు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఆసుపత్రిలో విధులు నిర్వర్తిస్తున్న కాంపౌండర్ సమయపాలన పాటించకపోవడంతో రోజూ వైద్యశాలకు తీసుకువస్తున్న పశువులకు కనీసం ప్రాథమికస్థాయి వైద్య సేవలు కూడా అందకుండానే పశువులను పాడిరైతులు వెనక్కి తీసుకు వెళ్లిపోతున్నారు. ఈ సందర్భంగా పలువురు పాడి రైతులు మాట్లాడుతూ ఆరు నెలలుగా సరైన వైద్యసేవలు అందడంలేదని అన్నారు. దీని ప్రభావం పాలదిగుబడిపై పడుతోందని,



శ్రీరాంపురం గ్రామసభలో అధికారిని ప్రశ్నిస్తున్న రైతు రామారావు

అత్యవసర సమయంలో పాడి పశువులకు వైద్యసాయం అందక మృత్యువాత పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

శ్రీరాంపురం పశువైద్యశాలకు వైద్యాధికారిని వెంటనే నియమించాలని ఐదో విడత జరుగుతున్న జన్మభూమి సభల్లో రైతులు ప్రశ్నిస్తున్నారు. పశువైద్యాధికారిని వెంటనే నియమించాలని వెంకటనగరంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు వంకా సత్యనారాయణ, శ్రీరాంపురంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ముప్పిన శ్రీనివాసరావుతోపాటు పలువురు రైతులు కోరారు.

దీనిపై సత్యవరం పశువైద్యాధికారి డాక్టర్ జి.గౌతమ్‌ని వివరణ కోరగా శ్రీరాంపురం పశువైద్యశాలకు నెల రోజుల్లో కొత్త డాక్టర్ రానున్నారని తెలిపారు. అంతవరకు కాంపౌండర్‌ను అందుబాటులో ఉంటారన్నారు. అత్యవసర కేసులకు అన్ని వేళల్లో హాజరవుతున్నాని చెప్పారు.

## సంక్షిప్తంగా



మాట్లాడుతున్న రామచంద్రరావు

### పరిశుభ్రతతో ఆరోగ్యం

**నక్కపల్లి, జనవరి3 :** పరిసరాలు పరిశుభ్రతతో ఆరోగ్యం లభిస్తుందని, ఆరోగ్యం ఉంటే ఆనందం ఉంటుందని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ పి.రామచంద్రరావు అన్నారు. బుధవారం స్థానిక కళాశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు 'ఆరోగ్యం-ఆనందం' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ పీవో కొండలరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో ప్రిన్సిపాల్ రామచంద్రరావు మాట్లాడుతూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత కూడా ఎంతో అవసరమన్నారు. పీవో కొండలరావు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు సామాజిక స్పృహ, సేవాదృక్పథం వుంటుందన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ కుటుంబ సభ్యులను, పల్లెల్లో ప్రజలను అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్ నానాజీ తదితరులు పాల్గొన్నారు.



ఫిర్యాదుల అప్‌లోడ్‌ను పరిశీలిస్తున్న రాష్ట్ర పరిశీలకులు రవిశంకర్

### జన్మభూమి సభల పరిశీలన

**పెదగుమ్ములూరు (ఎస్.రాయవరం), జనవరి 3 :** మండలంలోని పెదగుమ్ములూరులో జరుగుతున్న జన్మభూమి-మా ఊరు సభల నిర్వహణను రాష్ట్ర పరిశీలకుడు రవిశంకర్ అయ్యనార్ బుధవారం పరిశీలించారు. జన్మభూమి సభల్లో ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులు, వినతులను ఆన్‌లైన్‌లో ఎలా అప్‌లోడ్ చేస్తున్నారో గమనించారు. ప్రత్యేక వైద్యశిబిరాలు ఇతర అంశాల నిర్వహణపై ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏజర్ల వినోద్‌రాజుతో ఆయన మాట్లాడారు. పంచాయతీ పరిధిలో బహిరంగ మలవిసర్జన లేకుండా గ్రామ పెద్ద నవీన్‌రాజు నేతృత్వంలో ఒక నిర్ణయం తీసుకున్నామని, ఈ నెల ఒకటో తేదీ నుంచి అమలుచేస్తున్నామని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు చెప్పారు. ఆయనతోపాటు మండల ప్రత్యేకాధికారి కోటేశ్వరరావు, తహసీల్దార్ వేణుగోపాల్, సర్పంచ్‌లు కొండమ్మ, కాకర వర ప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు భూపతిరాజు మాధురీదేవి పాల్గొన్నారు.

### 11న రుణమేళా

**కోటవురట్ల, జనవరి 3 :** స్థానిక మండల పరిషత్ ఆవరణలో ఈ నెల 11న బీసీ కార్పొరేషన్ రుణ మేళా నిర్వహించనున్నట్టు ఈవోపీఆర్‌డీ ప్రభాకర్ తెలిపారు. ఆసక్తిగల వారు విద్యార్హత ధ్రువీకరణ పత్రాలతో ఉదయం పది గంటలకు హాజరు కావాలని ఆయన సూచించారు.

# 'రిన్ సమాధాన్' సద్వినియోగం చేసుకోవాలి

- ఎస్‌బీఐ మేనేజరు సౌమిత్రి

**పాయకరావుపేట, జనవరి 3 :** చిన్న బకాయిల రాజీ పరిష్కారం కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చేపట్టిన రిన్ సమాధాన్ పథకాన్ని బకాయిదారులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎస్‌బీఐ బ్రాంచి మేనేజరు సౌమిత్రి తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నెట్, మొబైల్ బ్యాంకింగ్, ఏటీఎం కార్డు వినియోగం ద్వారా డిజిటల్ బ్యాంకింగ్‌పై ఖాతాదారులను ప్రోత్సహిస్తూ అభివృద్ధి సాధిస్తున్న ఎస్‌బీఐ మొండి బకాయిల వసూళ్లకు రిన్ సమాధాన్ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ



మాట్లాడుతున్న బీఎం సౌమిత్రి

పథకంలో మొండి బకాయిదారులు బ్యాంకుకి కట్టాల్సిన అసలులో 50 నుంచి 60 శాతం వరకు ప్రత్యేక రాయితీ ఇచ్చే అవకాశముందన్నారు. తమ బ్యాంకు పరిధిలో పాయకరావుపేట పట్టణం, పెంటకోట, పాల్తేరు, నక్కపల్లి మండలం ఉద్దండపురం గ్రామాలకు చెందిన వంద మంది ఉన్నారన్నారు.

ఈ నెల 8,9,10 తేదీల్లో బ్యాంకు ఆవరణలో ఏర్పాటు చేసే ప్రత్యేక కౌంటర్‌లో మొండి బకాయిదారులు సంప్రదించి రాయితీపోను తాము కట్టాల్సిన బకాయిని నిర్ధారించుకోవాలన్నారు. ఈ నెల 31లోగా చెల్లిస్తే కొత్తగా రుణం ఇచ్చే అవకాశముందన్నారు. ఎఫ్ఆర్‌డీఐ బిల్లు వల్ల బ్యాంకుల్లో డిపాజిట్లకు ఎటువంటి ప్రమాదం లేదని తెలిపారు. ఇటీవల డిజిటల్ బ్యాంకింగ్‌లో జరుగుతున్న మోసాలను నివారించేందుకు ఖాతాదారులు తమకు అవసరమైన సమయంలో మాత్రమే లావాదేవీలు జరిగేలా యూ ఓన్లీ నీడ్ ఒన్ యాప్‌లను రూపొందించిందన్నారు. సమావేశంలో అకౌం టెంట్ రాజేంద్రనాథ్, రవితేజ పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

**పాయకరావుపేట/నక్కపల్లి, జనవరి 3 :** పాయకరావుపేట, నక్కపల్లి మండలాల్లో బుధవారం జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాయకరావుపేట రాజీవ్‌నగర్ కాలనీమండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పలువురు మహిళా టీచర్లను ఘనంగా సన్మానించారు. పెంటకోట మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి పెదపాటి మేఘరంజన్ మాట్లాడుతూ చదువుల తల్లి సావిత్రిభాయ్ పూలే ఆశయ సాధనకు ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు.

నక్కపలి మండలంలోని వేంపాడు, ఉద్దండపురం, నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఈ పాఠశాలల్లో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యా





రాజీవ్‌కాలనీలో ఉపాధ్యాయినులకు సన్మానం, వేంపాడులో మాట్లాడుతున్న టీచర్

యినులను సన్మానించారు. వేంపాడు హైస్కూల్‌లో జరిగిన సమావేశంలో హెచ్ఎం రాచకొండ శ్రీనివాసరావు తదితరులు సావిత్రిభాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆమె జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. ఈ స్కూల్‌లో పనిచేస్తున్న తెలుగు టీచర్ వరలక్ష్మిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు నాగలక్ష్మి, మహేశ్వరి, భవానీ, వరలక్ష్మి, తేజశ్రీ, రత్నకళ తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం జీవీఎస్ పద్మావతి, మహిళా టీచర్లు ఝాన్సీ, భవానీ తదితరులను ఉపాధ్యాయులు సత్కరించారు.

ఉద్దండపురం జడ్పీ హైస్కూల్‌లో హెచ్ఎం కె.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం జరిగింది.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

### పర్యావరణం-పరిశుభ్రతపై విద్యార్థుల ర్యాలీ

**ఎస్.రాయవరం, జనవరి 3 :** మండల కేంద్రమైన ఎస్.రాయవరంలో పర్యావరణం, పరిశుభ్రతపై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. జన్మభూమిలో భాగంగా ఈ ర్యాలీ చేపట్టారు. ప్రతి ఇంటా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని, ఇంటి ఆవరణను పరిశుభ్రంగా వుంచుకోవాలని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకోవాలంటూ విద్యార్థులు నినాదాలు చేశారు. బాల్య వివాహాలను పూర్తిగా నిరోధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు, గ్రామ స్వరాజ్య సమితి ప్రతినిధి ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

### సినిమా గైడ్

**గౌతమ్ :** టు కంట్రీస్
**సూర్యమహల్:** ఒక్క క్షణం
**సాయిమహల్:** హలో
**లక్ష్మీ ఏసీ థియేటర్ :** ఎంసీఏ

# ఎలమంచిలి నియోజకవర్గం

## చంద్రన్న బీమాతో ఆర్థిక భరోసా

**ఎలమంచిలి, జనవరి 3 :** చంద్రన్న బీమా పథకం పేదలకు ఆర్థికంగా భరోసా ఇస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి అన్నారు. బుధవారం ఆమె కట్టుపాలెం వార్డుకి చెందిన పి. శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు బీమా కింద నగదు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీనివాసరావు, గౌరు, పాల్గొన్నారు.



చెక్కు ఇస్తున్న రమాకుమారి



అచ్యుతాపురం మండలంలోని జంగులూరు సభలో గర్భిణికులకు కానుకలు ఇస్తున్న ఎమ్మెల్యే రమేష్‌బాబు



రాంబిల్లిలోని కుమ్మరాపల్లిలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమేష్‌బాబు



ఎలమంచిలి మండలం పులపర్తి సభలో రేషన్‌కార్డులు అందజేస్తున్న ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు

# సెజ్ కర్మాగారాల్లో స్థానికులకు ఉపాధి

- వచ్చే నెల నుంచి ప్రవేశాలు
- సెజ్ పునరావాస కాలనీలో క్రీడా మైదానానికి రూ. 2 కోట్లు
- దిబ్బపాలెంలో కల్యాణ మండపం, బస్టాప్, ఆసుపత్రి, పోస్టాఫీస్
- జన్మభూమి సభలో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ రమాకుమారి

**అచ్యుతాపురం, జనవరి 3 :** సెజ్ కర్మాగారాల్లో వచ్చేనెల నుంచి స్థానికులకు ఉపాధి కల్పిస్తామని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. బుధవారం జంగులూరు, దిబ్బపాలెం గ్రామాల్లో జరిగిన జన్మభూమి సభల్లో ఆయన మాట్లాడారు. ఇళ్ల స్థలాలు లేని వారికి స్థలాలతో పాట గృహ నిర్మాణానికి రూ. 1.5 లక్షలు మంజూరు చేయనున్నట్టు తెలిపారు. జంగులూరు ప్రజలు కర్మాగారాలకు వెళ్లడానికి వీలుగా రోడ్డు ఏర్పాటు చేస్తామని, అలాగే కర్మాగారాల్లో కనీస వేతనం ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈనెల 16వ తేదీ తరువాత దళిత గోవిందం పేరుతో దళితవాడల్లో సమావేశాలు ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సెజ్ పునరావాస కాలనీలో మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తున్నామని, క్రీడా మైదానం ఏర్పాటుకు రూ.2 కోట్లు మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. అలాగే దిబ్బపాలెంలో ప్రభుత్వ ఆసుపత్రి, బస్టాప్, పోస్టాఫీస్, కల్యాణ మండపం నిర్మిస్తామని తెలిపారు. జన్మభూమి సభలు ఏ పంచాయతీలో జరిగితే వారే హాజరుకావాలని, ఇతర పంచాయతీల నుంచి ఎవరూ రాకూడదన్నారు. అనంతరం గర్భిణిలకు సీమంతాలు, విద్యార్థులకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. దిబ్బపాలెంలో ఇటీవల చనిపోయిన పుణ్యవంతుల సన్యాసిరావు కుటుంబానికి రూ. 2 లక్షలు చెక్కు అందజేశారు. అచ్యుతాపురంలో కూడా జన్మభూమి సభ జరిగింది. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ చేకూరి శ్రీనివాసరాజు, జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ రాజాన రమేష్‌కుమార్, మండల ప్రత్యేకాధికారి మిల్టన్, ఎంపీడీఓ బలరాముడు, తహసీల్దార్ రవికుమార్, సెజ్ పునరావాస కాలనీ అభివృద్ధి కమిటీ చైర్మన్ బైలపూడి శ్రీరామదాసు, జంగులూరు, దిబ్బపాలం,అచ్యుతాపురం సర్పంచులు లాలం నాగేశ్వరరావు, లక్ష్మీభవాని, ద్వారపురెడ్డి బాపు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా సంక్షేమమే లక్ష్యం

**రాంబిల్లి, జనవరి 3 :** ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా టీడీపీ పాతన సాగుతుందని ఎమ్మెల్యే రమేష్‌బాబు అన్నారు. రజాల, మురకాడ, దిమిలి గ్రామాల్లో జరిగిన జన్మభూమి సభల్లో ఆయన మాట్లాడారు. అభివృద్ధి పనులను చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీ నాయకులకు ప్రజలే సరైన గుణపాఠం చెప్పాలన్నారు. అనంతరం పలువురికి రేషన్ కార్డులు, పింఛన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కె. అనిత, మండల ప్రత్యేకాధికారి శంకరరావు, తహసీల్దార్ ఆదిమహేశ్వరావు, ఎంపీడీఓ నిర్మల, ఈఓపీఆర్‌డీ పద్మజ, ఎలమంచిలి ఏఎంసీ చైర్మన్ రంగనాయకులు, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు వి. దిన్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

### 'జన్మభూమి'తో అన్ని వర్గాలకు మేలు

**మునగపాక, జనవరి 3 :** అన్ని వర్గాల ప్రజలకు జన్మభూమి సభలతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. రాజుపేట, పాటిపల్లి, నారాయుడుపాలెం గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంగన్‌వాడీల ద్వారా మహిళలకు, బాలలకు అందుతున్న సేవలు, పౌష్టికాహారం గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బాలలు వేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, ఎంపీడీఓ శాంతలక్ష్మి, తహసీల్దార్ రాంబాబు, మాజీ ఎంపీపీ ఆడారి మంజు, సర్పంచులు చందనాటి సింహాచలం, శ్రీను, దోబాసి రమణబాబు, పిట్టా మంగారెడ్డి, ముక్కా అప్పలరెడ్డి, సబ్బి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి వేదిక : ఎమ్మెల్సీ

**ఎలమంచిలి, జనవరి 3 :** సమస్యల పరిష్కారానికి జన్మభూమి కార్యక్రమం చక్కని వేదిక అని ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు అన్నారు. మండలంలోని పెదపల్లి, మున్సిపాలిటీలోని తెరువుపల్లి, కట్టుపాలెం, సోమలింగపాలెం వార్డుల్లో జరిగిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. పార్టీలకు అతీతంగా అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత టీడీపీకే దక్కుతుందన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా చేసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాలన సాగిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ముఖ్య సలహాదారుడు కొలుకులూరి విజయ్‌బాబు, వైస్ ఎంపీపీ గొన్నాబత్తుల నాగేశ్వరరావు (శేషు), ఎంపీ డీఓ సందీప్, వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు, సర్పంచ్ ఈటి సత్యప్రభ. మోహనరావు, తదితరులు పాల్గొన్నారు. అలాగే మున్సిపాలిటీలోని తెరువుపల్లి, సోమలింగ పాలెం, కట్టుపాలెం గ్రామాల్లోనూ సభలు జరిగాయి. కమిషనర్ వేగి సత్యనారాయణ, టీపీఓ గౌరు. డీఈఈ సురేష్ పర్యవేక్షణలో మూడు బృందాలుగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి, కౌన్సిలర్లు గోపి, పందూరి శ్రీనివాసరావు, పిల్లా గంగాధర్, తదిరులు పాల్గొన్నారు.

### సంక్షిప్త వార్తలు



స్టడీ మెటీరియల్‌తో విద్యార్థులు

## టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్

**హరిపాలెం (అచ్యుతాపురం రూరల్), జనవరి 3 :** హరిపాలెం ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు బుధవారం స్టడీ మెటీరియల్ పంపిణీ చేసారు.గ్రామపెద్దల ప్రోత్సాహంతో వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వై. జగదీశ్వరరావు, విద్యా కమిటీ చైర్మన్ పి. గోవిందరాజు, ఎంసీటీసీ సభ్యురాలు భర్త పెంటకోట భారతీనాయుడు, ఆవనీటి సంఘం అధ్యక్షుడు సోమునాయుడు, మారిశెట్టి అప్పలనాయుడు, తదితదితరులు పాల్గొన్నారు.

## ఇష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు



మాట్లాడుతున్న మహర్షి సాగర్

**రాంబిల్లి, జనవరి 3 :** పదో తరగతి విద్యార్థులు క్రమశిక్షణతో ఇష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని మానసిక వికాసనిపుణుడు మహర్షి సాగర్ అన్నారు. బుధవారం ఆయన రాంబిల్లిలోని కస్తూర్బా విద్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తరగతిలో ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు శ్రద్ధగా వినడం వల్ల మంచి ఫలితాలు సాధించవచ్చునన్నారు. ముఖ్యంగా ఒత్తిడికి గురి కాకుండా ప్రణాళికాబద్ధంగా చదవాలని తెలిపారు.

# పాడి పశువుల కొనుగోలుకు రుణాలు



ఎల్లారమ్మ అమ్మవారిని దర్శించుకుంటున్న ఐకాన్ కృషి ఆస్పత్రి సీఈఓ ఆనంద్

**అచ్యుతాపురం రూరల్, జనవరి 3:** మేలుజాతి పాడి పశువుల వల్ల రైతులు అధిక లాభాలు పొందవచ్చునని విశాఖ డెయిరీ ఐకాన్ కృషి ఆస్పత్రి సీఈఓ ఆడారి ఆనంద్ అన్నారు.బుధవారం ఆయన హరిపాలెం, కొండకర్ల గ్రామాల్లో పర్యటించారు. ముందుగా కొండకర్లలో ఉన్న యల్లారమ్మను సందర్శించి పూజలు నిర్వహించారు. డెయిరీ నిధులతో ఆలయానికి బోరు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం హరిపాలెంలో 246 మందికి 7 లక్షలు, కొండకర్లలో 263 మందికి రూ.10. 83 లక్షలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కాండ్రేగుల సూర్యనారాయణ, ఏడిద నూకాలమ్మ, ఎంపీటీసీ సభ్యుడు సుధాలత జయకుమార్, ఎంపీటీసీ మాజీ సభ్యుడు కాండ్రేగుల జోగినాయుడు, విశాఖ డెయిరీ డైరెక్టర్ గౌరీ భీమ్‌శంకర్, ధూళి నూక అప్పారావు, కోట్ని శివ, జేఓ నాగేశ్వరరావు, పాల్గొన్నారు.